# ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్ కార్యకలాపాలు

ANDHRA PRADESH
LEGISLATIVE COUNCIL DEBATES

అధికార నివేదిక

## OFFICIAL REPORT

**శుక్రవారము, సెప్టెంబర్ 05, 2008**

**ఐదవ సమావేశము, సంపుటము V నంబరు 8**

**సర్వధారి నామ సంవత్సర భాద్రపద శు. 6.**

**FRIDAY, THE 5TH SEPTEMBER, 2008**

**FIFTH SESSION, VOLUME V, NO.8**

**14 BHADRA, 1930 SE**

* * * * *

శాసన పరిషత్తు సచివాలయము
పబ్లిక్ గార్డెన్స్,
హైదరాబాద్ – 500 004.

**LEGISLATURE SECRETARIAT,**
**PUBLIC GARDENS,**
**HYDERABAD - 500 004.**

# ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| ఛైర్మన్ | : | డా. ఎ. చక్రపాణి |
| డెప్యూటీ ఛైర్మన్ | : | శ్రీ మహ్మద్ జానీ |
| ఉపాధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ వాసిరెడ్డి. వరద రామారావు |
| | | శ్రీ వి. కమలాకర రావు |
| | | డా. రాయపాటి శ్రీనివాస్ |
| | | డా. మసాల పద్మజ |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| ప్రత్యేక కార్యదర్శి | : | శ్రీ కె. గోపాల కృష్ణయ్య |
| అదనపు కార్యదర్శి | : | శ్రీ ఎస్. రాజ సదారామ్ |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ ఎన్ అంజయ్య |
| | | శ్రీ డి. శివరావు |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ ఎం. పాండురంగాచార్య |
| | | శ్రీ ఎం.వి.వి. సత్యానందం |
| | | శ్రీ పి. సీతారాములు |
| | | శ్రీ కె.ఎ. నరసింహరాజు |
| | | శ్రీ డి. నర్శింహులు |
| | | శ్రీ పి. సత్యనారాయణ |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ కె. సుభాష్ చంద్రబోస్ |
| | | శ్రీ డి. సత్యనారాయణ |
| | | శ్రీ ఎ. రాంరెడ్డి |
| | | శ్రీ టి. రాంచందర్ |
| | | శ్రీమతి వి. గిరిజాసుందరి |
| | | శ్రీ ఎస్. జయరాం |
| | | శ్రీ కె. సత్యనారాయణరావు |
| | | శ్రీ కె. జగన్నాథరావు |
| | | శ్రీ మహ్మద్ జహీరుద్దీన్ |
| | | శ్రీమతి ఎ. సాయి లక్ష్మి |
| | | శ్రీమతి ఎస్.ఎ. జ్యోతి |
| | | శ్రీ జి. వెంకట కృష్ణ |
| | | శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు |
| | | శ్రీ జి.ఎల్. నరసింహారావు |
| మార్షల్ | : | శ్రీ ఆర్. సీతారామారావు |
| చీఫ్ రిపోర్టర్ | : | ఎల్. తిరుమలరావు |

* * * * *

# ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు కార్యకలాపములు

## అధికార నివేదిక

## శుక్రవారము, సెప్టెంబర్ 05, 2008

### విషయ సూచిక


1. సభా కార్యక్రమము :

   వాయిదా తీర్మానముల అనుమతి గురించి.

2. ప్రకటనలు :

   గౌరవ సభ్యులకోసం ఆరోగ్యశ్రీపై అవగాహనా సదస్సు గురించి.

3. సభా కార్యక్రమము (కొనసాగింపు)
4. నక్షత్రపు గుర్తు గల ప్రశ్నలు – వాగ్రూప సమాధానాలు :
5. స్వల్ప వ్యవధి ప్రశ్నలు.
6. 311వ నియమం క్రింద సభ దృష్టికి తీసుకురాబడిన అంశములు.
   1. గ్రంధాలయాల ఆధునికీకరణ గురించి.
   2. టీ.వీ. ఛానల్స్‌లో వచ్చే క్రైమ్ స్టోరీస్‌పై నిషేధం గురించి.

7. ప్రకటనలు :
   1. 4-09-2008 నాడు శాసనసభచే ఆమోదించబడిన ప్రభుత్వ బిల్లుల గురించి.
   2. శాసన పరిషత్తుచే మరియు శాసనసభచే మరియు శాసన సభచే ఆమోదించబడిన ప్రభుత్వ బిల్లుల గురించి.
8. అర్జీల సమర్పణ :
   1. కులాంతర వివాహం చేసుకున్నవారి సంతానానికి రాజకీయ రిజర్వేషన్లు వర్తించడం గురించి.
   2. ఏ.పి. ట్రాన్స్‌కో సి.ఎమ్.డి. (అజయ్ కలాం) పై చర్య గురించి.

9. 70వ నియమం క్రింద సభ దృష్టికి తీసుకురాబడిన అంశములు.
   1. బోధనా ఆసుపత్రులలో ఎమ్.సి.ఐ. నిబంధనల ఉల్లంఘన గురించి.
   2. విద్యా వాలంటీర్లు డి.ఎస్.సి. 1998 మరియు అప్రెంటీస్ ఉపాధ్యాయుల గురించి.
10. సభా సమక్షంలో ఉంచిన పత్రములు.
11. అనుబంధము.


* * * * *

ఉ. 10.00

ఆంధ్ర ప్రదేశ్ శాసన పరిషత్తు

**శుక్రవారం, తేది. 05, సెప్టెంబర్, 2008.**

**(సభ ఉ. 10.00 గం. లకు ప్రారంభమైనది. మిస్టర్ ఛైర్మన్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు).**

**సభా కార్యక్రమము**

**వాయిదా తీర్మానముల అనుమతి గురించి**

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు: అధ్యక్షా, ఈ రోజు అడ్జార్న్‌మెంట్ మోషన్ ఇచ్చాం.

శ్రీ చేరుపల్లి సీతారాములు: సార్, నిన్న జరిగిన ఉపాధ్యాయులపై లాఠీ చార్జికి నిరసనగా మేము కూడా వాయిదా తీర్మానంపై నోటీసు ఇచ్చాం.

(అంతరాయం)

శ్రీ విటపు బాలసుబ్రమణ్యం: సార్, రాష్ట్రంలోని పదివేల మంది ఉపాధ్యాయులపై లాఠి చార్జి చేశారు. నిన్ననే గురుపూజోత్సవం జరిగింది.

మిస్టర్ ఛైర్మన్: శ్రీ విటపు బాలసుబ్రమణ్యం గారు, శ్రీ దాచూరి రామిరెడ్డి గారు, నన్ను మాట్లాడ నివ్వరా, ఈరోజు కూడా మీరే మాట్లాడతారా? ఈ రోజు గురుపూజోత్సవం. "గురుదేవోబ్రహ్మ". మీరందరూ ఉపాధ్యాయులు. మీరు అందరికి ఆదర్శప్రాయంగా, విద్యార్థులకు, యువతకు ఉండాలి. వారిని తీర్చిదిద్దే బాధ్యత మీపై వున్నది. దేశ భవిష్యత్తు మీ యొక్క ప్రవర్తనపైన, మీ యొక్క శ్రమ పైన ఆధారపడి వుంటుంది. (సభలో నవ్వులు)

శ్రీ పువ్వాడ నాగేశ్వర రావు: అధ్యక్షా, ఈ రోజు గురుపూజోత్సవం కాబట్టి, అడ్వాన్సుగా వారిపై లాఠీ చార్జి జరిగింది.

శ్రీ యం.వి.యస్. శర్మ: అధ్యక్షా, ప్రభుత్వం నిన్ననే గురుపూజోత్సవం జరిపింది.

మిస్టర్ ఛైర్మన్: శ్రీ యం.వి.యస్. శర్మ గారు, మీ తోటి ఉపాధ్యాయ మండలి సభ్యులందరూ ఎప్పుడు మంత్రి గారితో వుంటారు. మంత్రి గారు కూడా మీతోటే వుంటారు. మిమ్ములను విడచి వారు వెళ్లరు. మీరు వారిని వీడి వెళ్లరు. నాకు తెలుసు. ఇప్పుడు కూడా కలిసే వున్నారు. అది చాలా సంతోషం.ఆ సాంగత్యం, సాహిత్యం నిరంతరం కొనసాగాలని కోరుతున్నాను.

శ్రీ విటపు బాలసుబ్రమణ్యం : సార్, ఉపాధ్యాయ సమస్యలపై చర్చించుటకు పిలిచి, ఆ చర్చలను రద్దు చేసినందువల్ల ఆ విధంగా జరిగింది. చర్చలు జరిగి ఉంటే దాని ఫలితంతో నిమిత్తం లేకుండా మేమందరం కూడా గురుపూజోత్సవంలో పాల్గొని వుండే వాళ్లం. చర్చలకు పిలిచి, చివరి క్షణంలో రద్దు చేయడం వల్లనే ఆ విధంగా మాపై లాఠి చార్జి చేశారు.

మిస్టర్ ఛైర్మన్: శాసన మండలి తరపున, మిగితా సభ్యుల తరపున ఉపాధ్యాయ సభ్యులందరికి, మరియు రాష్ట్రంలో వున్న ఉపాధ్యాయులందరికి, గురుపూజోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను.

ప్రకటన

గౌరవ సభ్యులకోసం ఆరోగ్యశ్రీపై అవగాహనా సదస్సు గురించి

MR. CHAIRMAN: I am to announce to the House that there is awareness Work Shop on 'Arogya Sri' from 3.00 P.M. to 4.00 P.M. today, the 5th September, 2008 in Committee Hall No. 1, Andhra Pradesh Legislative Assembly. All the Members of the House are requested to attend the said Work Shop without fail.

సభా కార్యక్రమము (కొనసాగింపు)

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు: సార్, ఇప్పుడు హైదరాబాద్ నగరంలోని ఆదర్శ నగర్‌లోని న్యు ఎం.ఎల్.ఏ. క్వార్టర్స్ ప్రక్కన వున్నటువంటి రిడ్జ్ హోటల్, చాలా ప్రిస్టేజియస్ హోటల్. మేము చదువుకునే రోజుల్లో నుండి చూశాం. అప్పుడప్పుడు కూడా మేము దాన్ని చూడడానికి వెళ్లేవాళ్లం. ఇప్పుడు దాన్ని అమ్మకానికి పెడుతున్నారనేటటువంటి ఒక భయోత్పాతం కల్గించే వార్తను ప్రచారం చేస్తున్నారు. కారు చౌకగా కొద్ది కోట్లకే, కొన్ని వందల కోట్ల రూపాయల విలువ చేసే రిడ్జ్ హోటల్‌ను అమ్ముతున్నారనే ప్రయత్నం చేస్తున్నారనే ప్రచారం జరుగుతుంది. దయచేసి ఈ ప్రభుత్వం, పదే, పదే అన్ని ప్రభుత్వ ఆస్థులను అమ్మేస్తున్నారనే విమర్శలు వున్న బ్యాక్ గ్రౌండ్‌లో, ఇటువంటివి రాకుండా చూసుకోవాలని మేము భావిస్తున్నాం. దానిపై సభ చర్చ చేపడితే బాగుంటుందని మీ ద్వారా సభకు విజ్ఞప్తి చేస్తున్నాను.

MR. CHAIRMAN: I have disallowed the Adjournment Motions given by Sri Puvvada Nageswara Rao garu on Ritz Hotel site and another one given by Sri Dadi Veerabhadra Rao garu on regularization of services of employees working and the last one given by Sri Cherupally Seetharamulu garu on enhancement of wages and other problems of the Grama Sevakas. Tomorrow being the last working day for the Council, I don't know as to how the Government can cope up with the bulk agenda of the House.

శ్రీ దాచూరి రామిరెడ్డి: సార్, మేము కూడా వాయిదా తీర్మానం ఇచ్చాం. ఉదయం 8.00 గంటలలోపే పంపించాం. కానీ సెక్యూరిటీ సమస్య వల్ల అది సరైన టైమ్‌కు మీకు అందలేదు. విషయమేమిటంటే, కాంట్రాక్టు బేసిస్‌లో పనిచేస్తున్నటువంటి ఎనిమిది లక్షల మంది ఎంప్లాయిస్‌కు సంబంధించిన సమస్య పై చర్చ జరగాలి.

శ్రీ దాడి వీరభద్రరావు: సార్, అదే విషయంపై మేము వాయిదా తీర్మానం ఇచ్చాం. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం తాలుకు అనేక ప్రభుత్వ శాఖల్లో కాంట్రాక్టు బేసిస్‌లో గాని, third party ద్వారా గాని, ఇంకా ఇతరాత్ర పనిచేస్తున్నటువంటి తాత్కాలిక ఉద్యోగులు, రోజు వారి జీతం క్రింద పనిచేస్తున్నటువంటి కొన్ని లక్షల మంది ఉద్యోగులు వున్నారు. వారికి ఉద్యోగ భద్రత ఎక్కడా కనబడడం లేదు. పది, పదహేను సంవత్సరాల తరబడి కూడా పనిచేస్తున్నటువంటి వారి పరిస్థితిలో ఎటువంటి మార్పు లేదు. కాబట్టి, వారందరికి ఉద్యోగ భద్రత కల్పించేటటువంటి విధానంలో ఏదో ఒక చర్య తీసుకోవాలని చెప్పి ప్రభుత్వాన్ని డిమండ్ చేస్తూ, దానిపై చర్చించాలని మేము కోరాం.

శ్రీ చేరుపల్లి సీతారాములు: అధ్యక్షా, గ్రామ సేవకుల సమస్యలు చాలా తీవ్రంగా వున్నాయి. ప్రభుత్వ దృష్టికి చాలా సందర్భాల్లో తీసుకువచ్చినా కూడా ప్రతిస్పందించడం లేదు. అందులో వున్నటువంటి వాళ్లంతా యస్.సి., యస్.టి., బి.సి., మైనారిటీలు. వాళ్లంతా పేద, సామాజిక తరగతులకు సంబంధించినటువంటి వారు. వారికి ఉద్యోగావకాశాలు సరిగా లేవు. వారికి ఉద్యోగ భద్రత లేదు. అనేక రకాలుగా ఇబ్బందులు పడుతున్నారు. వారి సమస్యలు చాలా సీరియస్‌గా వున్నాయి. వాటిని సభలో పరిష్కారం చేయడం కొరకు, ప్రభుత్వ దృష్టికి తీసుకురావడం కొరకు, ఆ అంశాన్ని చర్చకు తీసుకురావాలనే ఉద్దేశంతో తమరి ద్వారా కోరుతున్నాను.

శ్రీ యం.వి.యస్. శర్మ: అధ్యక్షా, రాష్ట్ర వ్యాప్తంగా ఎనిమిది లక్షల మంది దినసరి వేతనంపై, రూ. 500/-ల నుండి పనిచేస్తున్నటువంటి వారు, 35 సంవత్సరాల సర్వీసు చేసినా గాని, వాళ్లకు కనీసం పెన్షన్ సౌకర్యం లేదు. రిటైర్‌మెంట్ తరువాత వారి పరిస్థితి ఏమిటనే ఆందోళనలో వారున్నారు. ప్రభుత్వ వైఖరి ఏమిటో తెలుసుకుందామనే మేము మీ ద్వారా వాయిదా తీర్మానం ఇవ్వడం జరిగింది. కనీసం సమావేశాల చివరి రోజుల్లో కూడా మీరు అనుమతించకపోతే, ఎనిమిది లక్షల మంది తాత్కాలిక ఉద్యోగుల సమస్యలు అపరిష్కృతంగా వుండిపోతాయి. అందరు కూడా ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల్లో పనిచేస్తున్న వారే. తమరు దానిపై నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ దాచూరి రామిరెడ్డి: అధ్యక్షా, మేము కూడా ఆ సమస్యపైనే. శ్రీ దాడి వీరభద్రరావు గారు మాట్లాడిన సమస్యపైనే మేము కూడా కోరడం జరిగింది.

**నక్షత్ర గుర్తు గల ప్రశ్నలు – వాగ్రూప సమాధానాలు**

MR. CHAIRMAN: Now, I will take-up the Question Hour. First Question No. 71 by Sri Puvvada Nageswara Rao garu.

ప్రశ్న నెంబరు. 71 (1761) జీ.వో. నెం. 610 అమలు – సర్వశ్రీ పువ్వాడ నాగేశ్వరరావు, జల్లి విల్సన్, పోచింరెడ్డి సుబ్బా రెడ్డి.

గౌరవనీయులైన ముఖ్యమంత్రి గారు దయచేసి ఈక్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) 610 జి.ఓ. అమలు గడువు తేదీని అనేక సార్లు పొడిగించిన విషయం వాస్తవమేనా?

ఆ) స్థానికేతరులుగా గుర్తించిన ఉద్యోగుల సంఖ్య ఎంత? బదిలీ అయిన ఉద్యోగుల సంఖ్య ఎంత? స్టే ఉత్తరువులపై ఎంత మంది ఉద్యోగులు కొనసాగుతున్నారు?

ఇ) జి.ఓ.ను పూర్తిగా ఎప్పటిలోగా అమలు పరచడమవుతుంది?

<u>గౌరవ ముఖ్యమంత్రి గారి తరుఫున, హోం శాఖ మంత్రి సమాధానం (శ్రీ కె. జానా రెడ్డి).</u>

అ) సమయాన్ని పొడిగిస్తూ ఎటువంటి ఉత్తరువులను జారీ చేయకపోయినప్పటికి, వివిధ కారణాల వల్ల అమలు మందకొడిగా సాగుతూ జాప్యం ఏర్పడింది.

ఆ) స్థానికేతరులుగా ఇప్పటి వరకు 17,958 మంది వ్యక్తులను గుర్తించడమయింది. ఇప్పటి వరకు 9322 మంది ఉద్యోగులకు రీపాట్రియేషన్ ఉత్తరువులను జారీ చేయడమయింది. వీరిలో 2479 మంది ఉద్యోగులు కోర్టును ఆశ్రయించి, స్టే ఉత్తరువులపై కొనసాగుతున్నారు.

ఇ) రాష్ట్రపతి ఉత్తరువు అమలు ఒక నిరంతర ప్రక్రియ. రాష్ట్రపతి ఉత్తరువులోని నిబంధనలను ఉల్లంఘించి నియమించబడిన వ్యక్తులను రికార్డుల భౌతిక తనిఖీతో గుర్తించడం ఒక మహత్తర పని. ఇందుకు కొంత సమయం పడుతుంది. ఈ విషయంలో కొన్ని కేసులలో రికార్డులు లభ్యంగా లేకపోవడం ఒక ప్రధాన సమస్య. ఈ మొత్తం ప్రక్రియ త్వరలో పూర్తి కాగలదని ఆశించడమయింది.

* * *

ఉ. 10.10

శ్రీ పువ్వాడ నాగేశ్వర రావు : అధ్యక్షా, ఈ 610 జీవో చరిత్ర మీకు చెప్పి విసిగించను. పెద్ద మనుషుల ఒప్పందం అమలు చేయకపోవడం వల్ల, ఆంధ్ర ఎర్స్ట్‌వైల్ నిజాం స్టేట్‌ని కలుపుతూ తీసుకున్న నిర్ణయం, 1956 నుంచి 1969 తర్వాత ఆ నిర్ణయాలను అమలు చేయకపోవడం, కారణాలు ఏమైనా అపనమ్మకాలు వచ్చి ఇక్కడ పెద్ద ఉద్యమాలు రావడం, అవతలి భాగంలో 1972 ప్రాంతంలో ఉద్యమాలు రావడం, చివరికి ప్రెసిడెన్షియల్ ఆర్డర్ ద్వారా సిక్స్ పాయింట్ ఫార్ములా రావడం జరిగింది. దానిని అమలు చేయడంలో సవతి తల్లి ప్రేమ చూపించడం వల్ల ఈ ప్రాంతంలో వారికి నూటికి 40 ఉద్యోగాల వరకు వుండాలనేది, ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన వారికి ఉద్యోగ అవకాశాలు ఇచ్చారని, అన్యాయం జరిగిందని, అభివృద్ధిలో అన్యాయం జరిగిందని, వెనుకబాటుతనం వుందని, ఒక అపోహ, నిజానికి అపోహ కాదు, It is a fact . అందరూ అంగీకరించిన వాస్తవం . దానిని సరిచేయడానికి తీసుకున్న చర్యలు సరిగ్గా అమలు చేయక పోవడం వల్ల ఎన్.టి. రామారావు గారి హయాంలో 1985లో 610 జీవో ఇచ్చారు. ఈ జీవోకు పెద్ద హిస్టరీ వచ్చేసింది. మంత్రి గారు కూడా ఆ నాడు ఒక బాధ్యతాయుతమైన స్థానంలో వున్నారు. 1985 నుంచి జీవో అయితే ఇచ్చారు కాని, అధికారంలో వున్నవారు మాత్రం అమలు చేయలేదు. తర్వాత కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. వారూ అమలు చేయలేదు. గిర్‌గ్లాని నివేదిక వచ్చింది. ఆయన గ్లేరింగ్‌గా 6 డిపార్ట్‌మెంట్స్ నుంచి తనకు సహకారం అందించబడలేదని, సహాయం అందించడంలో విఫలం అయ్యారని అన్నారు. అయినా సరే, అన్ని శాఖలలో డిస్పారిటీస్ కొంత వున్నాయి. ఈ ప్రాంతానికి రావలసిన ఉద్యోగాలు రాలేదు. దీనిని సరి చేయడానికి, సూపర్‌న్యూమరరీ పోస్టులు క్రియేట్ చేయాలని, కొన్ని సలహాలతో గిర్‌గ్లాని గారు నివేదిక ఇచ్చారు. ఇప్పుడు ఇది 2008. మరో ఏడు నెలలలో ఇప్పటి ప్రభుత్వం తిరిగి అధికారంలోకి వస్తే చెప్పలేము కాని, లేకపోతే వారికి సమయం దగ్గరకు వస్తోంది. అయినప్పటికీ అమలు చేయడంలో వైఫల్యం జరుగుతోంది. ఇదేదో ఒక రోజులో జరిగేది కాదని సమాధానం చెబుతున్నారు. It is a continuous affair. You want to still continue this for some more years in the near future. ఇంతకు ముందు ఏదేనా 610 మీద ఒక సలహా కమిటీ వేస్తే, ఈ నెలలో కాకపోతే వచ్చే నెల అని చెప్పేవారు. ఈ సంవత్సరం కాకపోతే, వచ్చే సంవత్సరం అనేవారు. ఇప్పుడు అలా అనడానికి అవకాశం లేదు. న్యాయాన్ని సమ దృష్టితో టైం లో అందించడం అనేది సబబు. మీ అందరికీ తెలుసు. ఆ విధంగా న్యాయం అందించడంలో విఫలం అయ్యాము. అందుకని ప్రత్యేకమైన స్థితిలో ఈ రాష్ట్రం వుంది. ప్రతి రోజూ అన్ని పార్టీల వారికీ, అందరికీ ఇది చర్చనీయాంశం అవుతోంది. దయచేసి నేను హోం మంత్రి గారిని మీ ద్వారా కోరేది , మీకు ఈ ప్రాంతంలో చాలా అనుభవాలున్నాయి. దానివల్ల వచ్చేటువంటి లోటుపాట్లు తెలుస్తున్నాయి. మీ వైపు నుంచి ఏమైనా పోస్టులు ఎక్కువ వున్నాయని అన్నారనుకోండి , అవి ఎన్ని వున్నాయండీ? 17,958 పోస్టులు వుంటే , అసలు మీరు అయిడింటిఫై చేసింది, 9 వేల 300 మందిని. అందులో

నోటీసులు ఇచ్చింది తక్కువ మందికి . ఇంకా ఎంతమందికి రావాలండీ? ఎప్పుడు మీరు దీనికి పరిష్కార మార్గం చూపెడతారు? పరిష్కార మార్గం చూపెట్టకపోతే రాష్ట్రం అంతా అల్లకల్లోలం కావడానికి మీరు కూడా తోడయినట్లు భావించాల్సి వస్తుంది. కాబట్టి, నేను అడిగేది, ఈ హౌస్‌కు తమరు హామీ ఇవ్వమని. మీరు అధికారంలో వుంటారాండీ? ఈ 5 ఏళ్లలోపు పూర్తి చేస్తారాండీ? అదన్నా చెప్పండి.

శ్రీ ముండ్ల వెంకట శివా రెడ్డి : అధ్యక్షా, రాయలసీమలో ఈ 610 జీవో అమలు మూలంగా, ఉపాధ్యాయుల ఉద్యోగ పరంగా, కడప జిల్లాలో 268 మందిని, చిత్తూరు జిల్లాలో 312 మందిని, కర్నూలు జిల్లాలో 300 మందిని, అనంతపురం జిల్లాలో 248 మందిని పంపించడం జరిగింది. తెలంగాణాలో రీఅపాయింట్ చేసినప్పుడు సూపర్‌న్యూమరరీ పోస్టులను క్రియేట్ చేసి ఇక్కడ యివ్వడం జరిగింది. రాయలసీమలో మటుకు అక్కడున్న ఖాళీలలోనే ఫిలప్ చేయడం జరిగింది. కాబట్టి, రాబోయే కాలంలో డిఎస్‌సిలో వారికి అంటే టీచర్సుకు ఉద్యోగాలు చాలా తక్కువ అయిపోయాయి. కాబట్టి, ఖచ్చితంగా అక్కడ సూపర్‌న్యూమరరీ పోస్టులను క్రియేట్ చేసి, ఈ 610 జీవో వచ్చినందుకు అక్కడి వారికి న్యాయం చేయవలసిందిగా, దానిపై సమాధానం చెప్పవలసిందిగా తమ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీ బి. మోహన్ రెడ్డి : అధ్యక్షా, ఈ 610 జీవో వాస్తవమా? దీని జన్మకు కారణం లీడర్ స్వామినాథన్, రమణయ్య గార్లు. వారు అప్పుడు ఎన్.టి. రామారావు గారి దగ్గరకు పోయి తెలుగు గంగ స్థానికులకు అవకాశం దొరకడం లేదని రిప్రెజెంటేషన్ ఇచ్చారండీ. తిరిగి, తిరిగి అనేక రకాలుగా స్వరూపాలు మారుతూ ఈ 610 జీవో వచ్చింది. 1985 నుంచి ఇప్పటి వరకూ సుమారు 23 సంవత్సరాలు అయింది. ఏ ముఖ్యమంత్రీ కూడా దీనిని పట్టించుకున్న నాథుడు లేడు. కేవలం రాజశేఖర రెడ్డి గారి ప్రభుత్వమే దీనిని అమలు పరుస్తున్నది. కష్టపడుతున్నది. ఇందులో అసత్యం ఏమీ లేదు.

అయితే, భార్యాభర్తల విషయంలో స్థానికేతరులు ఆ జిల్లాలకు పోము, ఇక్కడే వుంటామని అనే వాళ్లు కొందరు, వాళ్ల ప్లేస్‌లో మేం పోతాము అని స్వచ్ఛందంగా అనే వారు కొందరు వున్నారు. దానిని గనుక అమలు చేస్తే చాలా వరకూ ఈ సమస్య పరిష్కారం కావడానికి అవకాశం వుంది. వెళ్లిపోమన్న వారిని వెళ్లిపొమ్మంటున్నారు, వారంతట వారు స్వచ్ఛందంగా వెళ్లిపోతామంటే విడుదల చేస్తే బాగుంటుందని నా భావన. ముఖ్యమంత్రి గారి దృష్టికి రికమెండ్ చేస్తే నాకేమీ అభ్యంతరం లేదు. వారు అవతలి వారు ఒప్పుకోవడం లేదు అంటున్నారు. వెళ్లిపోతామన్న వారిని పంపించే విధంగా చర్యలు తీసుకుంటే బాగుంటుందని, సమస్యలు పరిష్కారం కావడానికి అవకాశం వుందని తెలియజేస్తున్నాను. రెండవది, బదిలీలు అయిన తర్వాత జీతాలు ఇవ్వడం లేదు. మూడు నెలలు, నాలుగు నెలలు జీతాలు రాకపోతే టీచర్సు పరేషాన్ అయిపోతారు. జీతాలిస్తామన్నారు. కొన్ని రోజులు గడచినా ఇంకా ఒక అతనికి అక్కడ పోస్టింగ్ ఇవ్వలేదు. ఏ జిల్లా అన్నది తెలియడం లేదు. హైదరాబాదు జిల్లానా? రంగా రెడ్డి జిల్లానా అన్నది తెలియకుండా, చివరకు తిప్పి తిప్పి చివరకు ఏదో డెప్యుటేషన్ మీద సర్దుబాటు చేశారు. మేం పోయి వెళ్లి అక్కడ ఏదో ఒక చోట ఉద్యోగం వేయండని చెప్పి టీచర్సును పంపించాము. అలాంటి వారికి 4 నెలల నుంచి జీతాలు రావడం లేదు. వాటిని ఇప్పించే విధంగా ఏర్పాటు చేయవలసిందిగా మీ ద్వారా హోం మినిస్టరు గారిని కోరుతున్నాను. స్థానికేతరులు వెళ్లిపోవాలి . అక్కడ ఉన్న వారికి ఉద్యోగం దొరకాలి అంటే ఒకటే మార్గం ఇక ఇది ఎన్ని ఏళ్లు చేసినా కూడా కొంత మిగిలే ఉంటుంది కాబట్టి, స్వచ్ఛందంగా పోతాము, వారి బదులుగా అన్న వారిని విడుదల చేసేందుకు నిర్ణయం తీసుకోవాల్సిందిగా నేను మీ ద్వారా హోం మినిస్టర్ గారిని కోరుతున్నాను.

శ్రీ దాచూరి రామిరెడ్డి : బలవంతంగా పంపించే బదులు స్వచ్ఛందంగా వెళ్తామన్న వారినందరినీ పంపిస్తే ఇంకా చాలా ఖాళీలు మిగులుతాయి. తెలంగాణాలో రిక్రూట్ చేసుకోవడానికి అవకాశం ఉంటుంది . ఎవరైతే పోతామంటున్నారో వారందరినీ త్వరగా రిలీవ్ చేయాలని కోరుతున్నాను .

శ్రీ పోచింరెడ్డి సుబ్బారెడ్డి: ఈ 610 జి.ఓ అంటే అలైవ్ అనేది ఫైల్ మీదనే వ్రాస్తారు అంటే అది ఎప్పటికి బ్రతికి ఉన్నట్లు అని ఆఫీసర్లు వ్రాస్తారు. అలా కాకుండా కటాఫ్ డేట్ పెట్టి చేయడం భావ్యంగా ఉంటుందని నా అభిప్రాయం . అవివాహితులు, వికలాంగులు, వితంతువులు వీళ్లకు సంబంధించి ఎక్కడైతే వాళ్ల ఉన్నారో వారు నాన్-లోకల్ అయినా సరే ఎక్కడైతే వాళ్లకు రక్షణ ఉంటుందో అక్కడ వాళ్లను కొనసాగించే ఉద్దేశ్యం ప్రభుత్వానికి ఏమైనా ఉందా? మొన్న రంగారెడ్డి జిల్లాలో 38 మంది టీచర్లకు పోస్టింగులు లేక వాళ్లకు డెప్యుటేషన్ ఇవ్వడం జరిగింది . వాళ్లకు జీతాలు ఆరు నెలలు అయినా ఇంత వరకు రాలేదు . దాని మీద మీ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను, వాళ్లకు జీతాలు ఎప్పుడు చెల్లిస్తారు? 610 జిఓ లో స్పష్టంగా చెప్పబడింది. సూపర్ న్యూమరరీ పోస్టులు క్రియేట్ చేస్తామని . మరి ఇంత వరకు ఆ పోస్టులు క్రియేట్ చేయకుండా తెలంగాణా ప్రాంతానికి న్యాయం ఎలా చేస్తారు? ఇది యాక్చ్యువల్‌గా 610 జి.ఓ నాన్-లోకల్‌గా ఉన్నవారు ఆయా సొంత జిల్లాలకు వెళ్లాలన్న ఉద్దేశ్యంతో జిఓ చేయబడింది . ఆ జిఓ ప్రకారం వాళ్లకు న్యాయం చేయాలంటే ఆ పోస్టులు ఫిలప్ చేయాలి . ఆ పోస్టులు ఫిలప్ చేయడానికి చర్యలు ఏమైనా తీసుకుంటున్నారా? మరి స్వచ్ఛంద బదిలీలకు సంబంధించి ఇప్పుడే మోహన్‌రెడ్డి గారు సలహా చెప్పారు భార్యా భర్తలుగా ఉన్నవారు స్వచ్ఛందంగా మేము అక్కడికి పోతాం అన్నప్పుడు వారిని పంపించాలి. నాన్-లోకలే వాళ్లు. ఈ విషయాన్ని సభా సంఘం దృష్టికి కూడా తీసుకురావడం జరిగింది. నాన్-లోకల్‌గా ఉన్నవాళ్లు ఈ యొక్క జిఓ పరిధిలోకి రారు, 20%లో వీరు లేరు, వీళ్లను తీసుకోవడానికి వీలు లేదు అంటున్నారు, దయచేసి స్వచ్ఛంద పరిశోధనతో ఈ 610 జిఓను ఇచ్చి ఆ రిప్రజెంటేషన్‌ను కూడా ఇచ్చాం సార్ . దాన్ని మినిస్టర్ గారు మీ ద్వారా గమనించాలని కోరుతున్నాను.

ఉ. 10.20

శ్రీ బి. మోహన్ రెడ్డి : అధ్యక్షా, జి.ఓ. 610 పై శాసనసభలో ఒక సభా సంఘం ఉంది. దాంట్లో శాసన పరిషత్ సభ్యులను కూడా నియమిస్తే న్యాయం జరగడానికి అవకాశం ఉంటుంది. ఉద్యోగ, ఉపాధ్యాయుల సంఘ రిప్రజంటే షన్స్ వచ్చినా వాటిని పరిష్కరించడానకి అవకాశం ఉంటుందని మీ ద్వారా తెలియజేస్తున్నాను.

శ్రీ పాటూరి సుధాకరరెడ్డి : అధ్యక్షా, రాష్ట్ర ప్రభుత్వానికి జీ.ఓ.నెం.610ని చిత్త శుద్ధితో అమలు చేయాలన్న సంకల్పాన్ని గ్రహించాము. 5 మరియు 6వ జోన్స్‌లో ఎవరైతే అక్రమంగా, లోకల్ పోస్టుల్లో, నాన్ లోకల్ అభ్యర్థులు ఎవరైతే అప్పాయింటై ఉన్నారో వారిని వారి వారి ప్రాంతాలకు రీపాట్రియేట్ చేయాలి. ప్రెసిడెన్షియల్ ఆర్డర్‌ని అమలు చేయాలన్న సంకల్పంతో, తెలంగాణా జిల్లాల్లోనే పేచీ పెట్టే పరిస్థితి తెస్తున్నారు. 5 మరియు 6వ జోన్స్‌లో జి.ఓ. నెం. 610కి వ్యతిరేకంగా ఆంధ్రా ప్రాంతం వారు ఎవరైతే అప్పాయింట్ అయ్యారో వారిని రీ పాట్రియేట్ చేయాలి. తెలంగాణా ప్రాంతం వారిని రీపాట్రియేట్ చేస్తే ఇబ్బందులు వస్తున్నాయి. హైదరాబాద్ జిల్లాలో ఉపాధ్యాయులు పోస్టులు అవసరం లేదు. రెండు వేల పోస్టులు ఇప్పుడు ఇక్కడ సర్‌ప్లస్‌గా ఉన్నట్లు పరిగణించబడుతోంది. ఇతర జిల్లాల నుండి హైదరాబాద్‌కి రావడం వల్ల, రంగారెడ్డి జిల్లాలో వారికి పోస్టింగ్ ఇవ్వడం వల్ల ఆరు మాసాల నుండి వారికి జీతాలు ఇవ్వలేని పరిస్థితి నేడు వచ్చింది. వారికి జీతాలు ఇచ్చే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకొంటుందా?

శ్రీ జి. శ్రీనివాసులు నాయుడు: అధ్యక్షా, ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. 610 జి.ఓ. క్రింద ఉత్తరాంధ్రా జిల్లాలకు చాలా మంది ఉపాధ్యాయులు రావడం జరిగింది. ఉత్తరాంధ్రా జిల్లాలకు రావాలని విల్లింగ్‌నెస్ ఇచ్చిన ఉపాధ్యాయులు చాలా మంది తెలంగాణా జిల్లాల్లోనే ఉండిపోయారు. దయచేసి విల్లింగ్ ఇచ్చిన మేరకు వారందర్నీ వెంటనే పంపించాలని కోరుతున్నాను. వారి సర్వీస్ రూల్స్, వారి సీనియారిటి, వారికి రావాల్సిన టి.టి.ఐ. ప్రభుత్వం ఇస్తానని చెప్పి జి.ఓ.లో ప్రస్తావించడం జరిగింది. ఆ అలవెన్స్‌లు కూడా అందేట్లు చేయాలని కోరుతున్నాను.

శ్రీ కె. జానారెడ్డి : అధ్యక్షా, ఈ ప్రక్రియను నిరంతరం కొనసాగించాలన్నది ప్రభుత్వ ఉద్దేశ్యం కాదు. పువ్వాడ నాగేశ్వరరావు గారు ప్రభుత్వ ఉద్దేశ్యం అదై ఉంటే సరైంది కాదని చెప్పారు. 1975 నుండి సరిచేయాల్సిన విషయంలో అప్పటి రిక్రూట్‌మెంట్ రికార్డ్స్‌లేక వారి సర్వీస్‌ని, సీనియారిటిని కౌంట్ చేయడానికి ఇబ్బందికరమైన పరిస్థితులు ఉన్న దృష్ట్యా వాటిని వెతకడానికి ఆలస్యమౌతోంది. ప్రెసిడెన్షియల్ ఆర్డర్, జోనల్ పద్ధతిని ఉల్లంఘించి రిక్రూట్‌మెంట్ చేసినందువల్ల ఈ ప్రక్రియ వచ్చింది. వివిధ శాఖల నుండి రికార్డ్స్ రావడం ఆలస్యమౌతోంది. అయినా, ఈ ప్రక్రియను పూర్తి చేస్తాము. వివిధ డిపార్ట్‌మెంట్స్‌లో 17958 మందిని గుర్తించాము. కొన్ని డిపార్ట్‌మెంట్స్‌లో ఇంకా రికార్డ్స్ కోసం అన్వేషణ కొనసాగుతోంది. ఐడెంటిఫై చేస్తాము. ఐడెంటిఫై చేసిన వాటిని ఏమి చేశారని మీరు అడుగుతున్నారు. ప్రభుత్వం చిత్తశుద్ధితో ఈ ప్రక్రియను పూర్తి చేయాలని అనుకొంటోంది. ఈ విషయం గౌరవ సభ్యులందరికి తెలుసు. వివిధ సంఘాల్లో పని చేసిన అనుభవాలు సభ్యులకు ఉన్నాయి. న్యాయ పరంగా, అడ్మినిస్ట్రేటివ్ పరంగా ఎన్ని చిక్కులు ఉన్నాయో మనందరికి తెలుసు. టీచర్లకు సంబంధించిన సర్వీసుల ఏకీకరణ ఫైల్ ఎంత ఆలస్యమౌతోందో మీకు తెలుసు. ఈ జి.ఓ. అమలుపై కొంత మంది కోర్టుకి వెళ్లడం జరుగుతోంది. వివిధ శాఖల్లో అడ్మినిస్ట్రేటివ్ డిలేస్ జరుగుతున్నాయి. సూపర్‌న్యూమరి పోస్టులు క్రియేట్ చేసుకొంటే ఈ పరిస్థితి పోతుంది కదా అని మీరు చెప్పారు. ఇది సరైన సూచనే. కానీ, ఇంతకు ముందు రాయలసీమకి చెందిన ఒక సభ్యుడు మాట్లాడుతూ, అక్కడ ఖాళీలు లేకపోతే వాటిని సూపర్ న్యూమరీ పోస్ట్‌లతో ఫిలప్ చేయాలని, ఖాళీలు ఉంటే ఎట్లా అని అడిగారు. ఖాళీగా ఉన్న పోస్టుల్లో వీరిని తెస్తే నిరుద్యోగులు అవకాశాలు కోల్పోతారని అన్నారు. ఇది అన్ని జిల్లాలకు వర్తిస్తుంది. ఏదో తప్పుడు పద్ధతిలో నల్గొండ జిల్లాకి చెందిన వారు హైదరాబాద్‌లో పొరపాటున రెండు, మూడు వందల మంది అప్పొయింట్ అయ్యారు. వారు కూడా నల్గొండ వెళితే అక్కడ పరిస్థితి కూడా అదే ఉంటుంది. అందుకని, కేవలం ఆంధ్ర, రాయలసీమ, తెలంగాణా అన్న అంశమే లేదు. ఇది మొత్తం ప్రెసిడెన్షియల్ ఆర్డర్. ఒప్పందం ప్రకారం ఐదు, ఆరు జోన్స్‌లోనే చేయాలని అనుకొన్నారని ఈ విధంగా ఎందుకు చేస్తున్నారని సుధాకర్‌రెడ్డి గారు అన్నారు. ఐదు, ఆరు జోన్స్‌లోనే ప్రెసిడెన్షియల్ ఆర్డర్ విరుద్ధంగా జరిగిందా, లేక మిగతా చోట్ల కూడా జరిగిందా అని మధ్య మధ్యలో రెయిజ్ అయింది. అందుకని అంతటా న్యాయం చేయాలనుకొన్నప్పుడు ఇదంతా వచ్చింది. ఏదేమైనప్పటికి, మీరు సూచించే రెండు, మూడు విషయాలు, 610 జి.ఓ. ప్రకారం రిక్రూట్‌మెంట్ తప్పుగా జరిగిన దాన్ని సరిచేయాల్సిన అవసరం ఉంది. ప్రత్యేకంగా తెలంగాణా ప్రాంతంలో ఆందోళన కరమైన పరిస్థితి సరి చేయాల్సిన పని ఉంది. వచ్చిన వడిదుడుకులను త్వరగా అధిగమించాల్సిన అవసరం ఉందని ప్రభుత్వం భావిస్తున్నది. మీరు చెప్పిన సూచనలను కూడా ప్రభుత్వం స్వీకరిస్తుంది. ఇందుకు అవసరమైతే చట్టాల్లో మార్పు చేయడం కానీ చేస్తుంది. 610 జీ.ఓ. క్రింద బదిలీ అయిన ఉద్యోగుల కొత్త స్థానాల్లో చేరినప్పుడు వారికి జీతాలు రావడం లేదని చెప్పారు. జీతాలు ఇచ్చే విధంగా తగు ఏర్పాట్లు చేస్తాము. సర్వీసు ప్రొటెక్షన్ విషయంలో ఇప్పుడు ఉన్నది అమలు చేయాలా, లేక సూపర్ న్యూమరీ పోస్టులోనే ఉంచాలా అన్న అంశాలతోనే సమస్య ఉంది. సూపర్ న్యూమరి విషయలో, ఇర్రెస్పెక్టీవ్ ఆఫ్ సూపర్‌న్యూమరి చేయాలా లేక ఖాళీలు బర్తీ చేయాలా, స్వచ్ఛందంగా బదిలీ చేయమని కోరేవారు, ఇతర

ప్రాంతాలకు వెళ్లాలని పెట్టుకొన్నప్పుడు, వీరికి చాలా సర్వీస్ సీనియారిటి ఉంటే, ఆ ప్రాంతాల్లో పనిచేస్తున్న ఉద్యోగులు తమ సీనియారిటి కోల్పోవాల్సి వస్తోందని, వారి ప్రమోషన్ అవకాశాలు దెబ్బతింటాయని ఆందోళన చెందుతున్నారు. ఈ పరిస్థితిని అధిగమించాలంటే, 610 జీ.ఓ. ప్రకారం తప్పుగా అప్పాయింట్ అయ్యావు కాబట్టి నీవు మాత్రమే పోవాలంటేనే ఆయనకు వర్తిస్తుంది. లేకపోతే లేదు. అందుకని అది అమలు చేయాలి. ఏదేమైనప్పటికి, ఈ సభ అంతా ఈ జి.ఓ.ని అమలు చేయాలని కోరుతున్న దృష్ట్యా, మీరంతా అఖిలపక్షం తరఫున, అనుభవం ఉన్నటువంటి ఉద్యోగ సంఘాల తరఫున మరో మారు మీ సూచనలను ప్రభుత్వానికి తెలియజేయండి . ప్రత్యేకంగా ముఖ్యమంత్రి గార్కి, అదే విధంగా 610 జీ.ఓ. అమలుపై ఉన్న శాసనసభా సంఘానికి మీ సూచనలు తెలియజేయండి. మీరు చెప్పే సూచనల ద్వారా జి.ఓ. అమలు తొందరగా అయ్యే అవకాశం ఉంటే వాటిపై చర్యలు తీసుకుంటుందని తెలియజే స్తున్నాను.

ఉ.10.30

శ్రీ దాచూరి రామి రెడ్డి : అధ్యక్షా, సీనియర్సు ఎవరూ పోతామనడం లేదు. 6, 7 సంవత్సరాలు చేసిన వారు పోతామంటున్నారు. మీరు 610 ద్వారా పోవడం అని పంపించడం కాదు, వారు స్వచ్ఛందంగా పోతామని అంటున్నారు. ఎలా పంపించినా సీనియారిటీ అన్నది వుంటుంది. కాబట్టి మీరు స్వచ్ఛందంగా పంపితే మీకు చాలా ఈజీగా వుంటుంది. సమస్య ఈజీగా పరిష్కారం అవుతుంది. ఆ ఈజీ అయిన మార్గం వదలి పెట్టి మీరు కష్టమైన మార్గం ఎందుకు ఎన్నుకుంటున్నారు?

శ్రీ పాటూరి సుధాకర్ రెడ్డి : అధ్యక్షా, సభా సంఘంలో కేవలం ఎమ్మెల్యేలు మాత్రమే వున్నారు. ఎమ్మెల్సీలను చేర్చినట్లైతే సమర్థవంతంగా సభా సంఘం పని చేస్తుందని మా భావన. దానికి మంత్రి గారు సమాధానం ఇవ్వాల్సిందిగా కోరుతున్నాము.

శ్రీ పువ్వాడ నాగేశ్వర రావు : అధ్యక్షా, are you satisfied with the answer? మీరు తృప్తి పడితే నేను కూర్చుంటాను సార్.

MR. CHAIRMAN : It is not me, but the House should get satisfied with the answer.

శ్రీ పువ్వాడ నాగేశ్వర రావు : అధ్యక్షా, మేమంతా తృప్తి పడితే మీరు తృప్తి పడతారు సార్. మోసం చేయ డమే మా హక్కు అంటే ఎలా? మీది సక్సెసివ్ ప్రభుత్వాలు. మేం అన్నది మీ ఒక్కళ్లనే కాదు కదా? కంటిన్యూస్ ప్రాసెస్‌లో సక్సెసివ్ ప్రభుత్వాలు మోసం చేశాయి. మీరు మేం ఇలాగే చేస్తాం అనడం అన్యాయం . ఈ ప్రాంతం వారికి మీరు మోసపోవడమే హక్కు అన్న ధోరణితో వున్నట్లు ప్రభుత్వం కనిపిస్తోంది. మేం మీకు ఏమీ ఆపాదించ లేదు. ఈ సక్సెసిస్ ప్రభుత్వాలు విఫలమయినాయి. ఇప్పుడు వాటిని సరి చేయడానికి ఏం ప్రయత్నాలు స్ట్రెంగ్త్‌న్ చేస్తారు? బయట ఎలాంటి పరిస్థితులున్నాయో మీకు తెలుసు కదా? దీనికి ఏదో టైం లిమిట్ పెట్టుకుని చేస్తాం అనండి. నేను ఏమీ అడగండం లేదు ఇంకో సభాసంఘం కావాలని. Every party is talking about it. Every party is speaking about it. Sir, It became a continuous affair. Why can't you come up with facts. కనీసం పర్పస్ నెరవేరాలి కదండీ? In fact, I am not asking for House Committee. It is not my request. నేను మీ ద్వారా కోరేది, నాలుగు నెలలో, ఆరు నెలలో ఏదో మీకు వ్యవధి వుంది. ఈ లోపు పూర్తి చేస్తామని చెప్పండి. లేకపోతే చేయలేమని చెప్పండి. ఈ అన్యాయాన్ని సరిచేయాలని నేను కోరుతున్నాను.

శ్రీ కె. జానా రెడ్డి : అధ్యక్షా, వారు రెయిజ్ చేసిన విషయం నా సమాధానంలో చెప్పాను. ఇక్కడ వున్న టువంటి సీనియర్, 10 లేక 20 సంవత్సరాల సీనియర్, అతను అక్కడ వున్న వారి కంటే చాలా సీనియర్ , అతను అక్కడకు పోతే అక్కడ వున్న వారికన్నా చాలా సీనియర్ అవుతాడు. ఒక ఇనిస్పెక్టర్ ఇక్కడ నుంచి అక్కడకు పోతే అక్కడ ఒక డిఎస్‌పి అవుతాడు. అక్కడ వున్న వారు 10 సంవత్సరాలు జరిగినా డిఎస్‌పి కాలేడు. కాబట్టి వాళ్లు, ఇక్కడి వాళ్లు అక్కడకు రావడం మూలంగా వారికి సీనియారిటీ పోతోందని ఆందోళనగా వున్నారు. దానిని సరిచేయాలంటే , ఈ జీవోకు స్పెషల్ ఎగ్జమ్షన్ అన్నా కావాలి, లేదా 610 జీవోలో తప్పుగా అపాయింట్ అయ్యావు కాబట్టి, నీ ఉద్యోగాన్ని పరిరక్షించడమే ఇది అని పంపించడం ఇంకొక విషయం . అందువల్ల ఏది ఏమైనా గౌరవ సభ్యులు నాగేశ్వర రావు గారు సూచించిన విధంగా , ప్రభుత్వం దీనిని పూర్తి చేయడానికే గత సంవత్సరం నుంచి ఎక్సర్‌సైజ్ చేసి, ఐడింటిఫై చేసింది. 2002 సంవత్సరం నుంచి ఇక తప్పు జరగే ప్రసక్తి లేకుండా అవసరమైన అమెండ్‌మెంట్సు చేయడం జరిగింది. ఏమైనా సరే 2002 సంవత్సరానికి ముందు జరిగిన తప్పులను సరిచేయ డంలో సుమారు 19 వేల మందిని గుర్తించడం జరిగింది. వీరిని పంపించడంలో ఆల్‌రెడీ 5 వేల మందిని అక్క డకు పోయి జాయినయ్యారు. 2 వేల 400 మంది ఇంకా కోర్టులో వున్నారు. ఇంకా 9 వేల మందిని పంపడంలో అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతోంది. మీరు కోరినట్లుగా సాధ్యమైనంత త్వరగా ఈ ప్రక్రియను పూర్తి చేసి , ఈ ఆందోళనకి పూర్తిగా అడ్డు కట్ట వేయాలన్నదే ప్రభుత్వ ఉద్దేశ్యం .

ఈ విషయంలో ప్రతి నెలా రివ్యూ చేస్తున్నాం . కొంతమందిని పంపిస్తున్నాం . సాధ్యమైనంత త్వరగా ఈ సంవత్సరం చివరి వరకూ పంపించాలన్నదే మా ఉద్దేశ్యం . కాని అడ్మినిస్ట్రేషన్‌లో వున్న చిక్కుల మూలంగా కొంత ఆగిపోయే ప్రమాదాన్ని గమనించిన మేము, మిమ్మల్నందరినీ కోరేది, మీరు కోరినట్లుగా పూర్తి చేయడానికి , మీ అందరినీ ఒక రిప్రెజెంటేషన్ తీసుకోవాలని కోరుకుంటున్నాం . అందులో ఏ మార్పులు చేర్పులు చేయాలో తెలుపవ లసిందిగా కోరుతున్నాం. మీ సలహాలను కోరుతున్నాం. వాటన్నింటినీ తీసుకుని, ఇంకా ఎంత త్వరగా పూర్తి చేయగలుగుతామో ఆ విధంగా చేస్తామని, కృషి చేస్తామని తమకు మనవి చేస్తున్నాను. అఖిల పక్షంగా ఈ విష యంలో అందరం సమావేశం అయితే, లీగల్ విషయాలూ అవీ అన్నీ పరిశీలించవచ్చునని తెలియజేస్తున్నాను. ఉద్యోగ వర్గాల వారిని మేం కన్విన్స్ చేస్తామని, మిమ్మల్ని సూచనలు ఇవ్వమని కోరుతున్నాము. మీటింగులో మీరు కూర్చుంటే, మీరు సూచనలు ఇస్తే, పరస్పరం ఆమోద యోగ్యంగా మనం సవరణలు తయారు చేద్దామని మా భావన. లా ని, సంఘాలను, ఉద్యోగులను అందరినీ తృప్తి పరచి, దానిని పూర్తి చేయడానికి, అందుకు ఒప్పించడా నికి ప్రయత్నం చేద్దాం .

తర్వాత, ఇందులో ఎమ్మెల్సీలు కూడా ఇందులో వుండాలని తమరు చెప్పిన మాటను, ఆలోచనను నేను ముఖ్యమంత్రి గారికి నివేదిస్తాను.

శ్రీ చేరుపల్లి సీతారాములు : అధ్యక్షా, ఈ అంశాలన్నీ ......

MR. CHAIRMAN : The House Committee on GO No. 610 had been constituted much before the establishment of this House.

శ్రీ కె. జానా రెడ్డి : ఆల్‌రెడీ ఒక హౌస్ కమిటీ వుంది. దాని ముందు నివేదించండి. ఒక సబ్ కమిటీ వుంది మేమంతా మిమ్మల్ని కన్విన్స్ చేస్తున్నాం . మీతో చర్చిస్తాము. ఆఖరిగా అధ్యక్షా, మీ అనుమతితో, నేను ముందే ఈ విషయాన్ని తెలియజేయాలనుకున్నప్పటికీ కొంతమంది సభ్యులు బయటకు పోవడం మూలంగా , దానిని పోస్టు పోను చేసుకుని, ఆఖరుకు అందరూ వచ్చేవరకూ ఈ ప్రశ్న పూర్తి అవుతుందని వెయిట్ చేశాను. ఈ ఉపా

ధ్యాయ దినోత్సవ సందర్భంగా ఉపాధ్యాయ సోదరులకు, బయట వున్నటువంటి సోదర, సోదరీమణులందరికీ నా శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. నిన్న జరిగినటువంటి విషయం పై నేను బాధను, విచారాన్ని కూడా వ్యక్తం చేస్తున్నాను. దీనికి పరస్పరంగా అవగాహన చేసుకోవాలి. మీరు మేము ఏ విధంగా స్పందించాలో అవగాహన చేసు కుని, ఆ స్పందించిన తీరుకు , అక్కడ వున్న పరిస్థితిని ఇద్దరం ఒకరికొకరు అవగాహన చేసుకున్నాం . దానికి విచా రాన్ని కూడా తెలియజేస్తూ, మరొక సారి మీ అందరికీ నా ధన్య వాదాలు తెలియజేస్తున్నానను.

Q. NO. 72 (1864):

**MR. CHAIRMAN : Question No. 72 had been withdrawn.**

**ALLOCATION OF WATER TO PABR**

Q. NO. 73 (1741)

**By Sarvasri**

**Palle Rahunatha Reddy,**
**Bommidi Narayana Rao.**

Will the Minister for Major Irrigation and Medium Irrigation be pleased to state:

a) Whether it is a fact that the Government has issued orders allocating 10 TMCs of water to Penna Ahobhilam Balancing Reservoir Dam ; and

b) If so, the quantum of water allocated during the previous year and the extent of additional land brought under cultivation?

**MINISTER FOR MAJOR AND MEDIUM IRRIGATION (SRI PONNALA LAXMAIAH) :**

a) Yes Sir.

b) Only 3.368 TMC ft. of water has been released during the previous year by the Tungabhadra Board authorities.

Water was released to the tanks enroute PABR right Canal to cater to the drinking water needs.

శ్రీ పల్లె రఘునాథ రెడ్డి : అధ్యక్షా, తేది. 14-1-2006 సంవత్సరంలో ఈ రాష్ట్ర ప్రభుత్వం పెన్నా- అహో బిలం బ్యాలెన్సింగ్ రిజర్వాయరుకు 10 టిఎమ్‌సిల నీటిని కేటాయిస్తూ జీవో జారీ చేశారు. కాని అధ్యక్షా, జీవో జారీ చేసిన సంవత్సరం నుండి 2005-06 సంవత్సరంలో 6.148 టిమ్‌సి మాత్రమే ఇచ్చారు. 2006-07 వ సంవత్స రంలో 5.99 టిఎమ్‌సిలు మాత్రమే ఇచ్చారు. గత సంవత్సరం మంత్రి గారు చెప్పినట్లు 3.368 టిఎమ్‌సిల నీటిని మాత్రమే ఇచ్చారు. అంటే, ఈ ప్రభుత్వం 10 టిఎమ్‌సీలకు జీవో ఇచ్చినప్పటికీ ఎప్పుడూ కూడా తమ హామీలను నిలబెట్టుకోక పోగా , దానిని కాగితాలకు మాత్రమవే పరిమితం చేశారు. కార్యాచరణ రూపం దాల్చలేదు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరచి, ప్రజల సమస్యల గమనించి 10 టిఎమ్‌సిల నీటిని ఇచ్చే ఏర్పాటు చేస్తుందా లేదా? నేను వేరే

ప్రశ్న అడగలేదు. ప్రభుత్వాన్ని విమర్శించడం లేదు. 10 టిఎమ్‌సిల నీటిని కేటాయిస్తామన్నారు, వాటిలో శ్రీరాం రెడ్డి సాగర్ నీటి ప్రాజెక్టుకు ఎంత నీటిని కేటాయించబోతున్నారు? అనంతపూర్ త్రాగు నీటికి ఎంత కేటాయించారు? అదే విధంగా రైట్ కెనాల్‌లో 32 లేక 36 చెరువులు వున్నాయి. వాటికి ఎంత నీటిని కేటాయించబోతున్నారు?

ప్రతి సంవత్సరం బోర్డుకు లెటర్ రాయాలి. డైవర్షన్ తెచ్చుకోవాలి. ఈ 10 టిఎమ్‌సికి. పర్మినెంట్ ఎలకేషన్ తెచ్చుకునేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలేమిటి? అంతేగాకుండా, అనంతపురం జిల్లాకు 32.5 టిఎమ్‌సి నీటిని ముందుగానే కేటాయించారు. అదనంగా ప్రభుత్వం 5 టిఎమ్‌సి కేటాయించింది. మొత్తం 42.5 టిఎమ్‌సి తుంగభద్ర బోర్డు నుంచి రావాలి. ఆ కెనాల్ పరిస్థితి చాలా, దారుణంగా దుర్భరంగా వుంది. 50 సంవత్సరాల క్రితం ఒరిజినల్ డిజైన్ చేశారు. ఎక్కడ చూసినా బ్రీచ్‌లున్నాయి. శిథిలావస్థలో వున్నాయి. 2,600 డిశ్చార్జింగ్ కెపాసిటీ వుంటే, ఇప్పటికి 1800 డిశ్చార్జింగ్ కెపాసిటీకి తగ్గిపోయాయి.

10.40

ఈ ప్యాకేజ్‌లో రూ.450 కోట్లు ఇచ్చామని ప్రభుత్వం మాటలు చెబుతున్నది. ఎప్పుడు ఈ ప్యాకేజీలు అమలు చేస్తారు? ఎప్పటిలోగా ఈ పనులను పూర్తి చేస్తారు? వీటన్నింటికీ సమాధానం చెప్పవలసినదిగా తమరి ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: అధ్యక్షా, గౌరవ సభ్యులు మాట్లాడుతూ, ప్రభుత్వం 10 టిఎంసీల నీటిని 04-01-2006న కేటాయించినట్లు, అది కేటాయించిన తరవాత నీటిసరఫరా ఏమాత్రం 10 టిఎంసీల మేరకు రావడంలేదన్నట్లుగా ప్రస్తావనకు తీసుకువచ్చారు, ఇది వాస్తవం. గతంలో 2004లో మొదటిసారిగా అనంతపురం జిల్లా నీటి అవసరాలను గుర్తించి, 5 టిఎంసీల నీటిని ప్రభుత్వం కేటాయించింది. ఈ 5 టిఎంసీల నీటిని తుంగభద్ర బోర్డు వారికి నివేదించి, నీటిని కేటాయించమని వారిని కోరగా, అవసరమైన మేరకు అప్పుడప్పుడు మాత్రమే, దఫాలుగా మాత్రమే 5 టిఎంసీల నీటిని విడుదల చేస్తామని వారు ఒప్పుకున్నారు. దానిని కాంపెన్‌సేట్ చేయడానికి, ఈ 5 టిఎంసీలు ఇస్తామన్నారు. కాని ఆ 5 టిఎంసీల నీరు కూడా ఎప్పుడు రాలేదు. ఈ 10 టిఎంసీలు అలకేషన్ చేసిన తరువాత కూడా రియలైజేషన్ ఎప్పుడు కూడా కాలేదు. ఇది 10 టిఎంసీలు కేటాయించినప్పటికీ కూడా, తుంగభద్రలో పుడికవల్ల దాని ఫ్లోరాటా ఎంటైటిల్‌మెంట్ కేవలం 7.264 టిఎంసీలు. ఈ సంవత్సరం వాటర్ ఉన్నదానిని బట్టి, ప్రతి సంవత్సరం కూడా నిర్ణయించబడుతుంది. ఈ 7.264 టిఎంసీలకు గాను, ఇప్పుడు 3.368 టిఎంసీల నీరు మాత్రమే వచ్చింది. ఈ కాలువ కెపాసిటీ కూడా పూర్తి స్థాయిలో నీటిని విడుదల చేసుకునే పరిస్థితులు లేవు కాబట్టి, ఇది మామూలు పీరియడ్‌లో ముఖ్యంగా 32.5 టిఎంసీలు ఏదైతే హెచ్ఎల్‌సిలో అలకేషన్ చేయబడిందో, దాని ఫ్లోరిటా ప్రకారం ఏదైతే నీరు విడుదల జరుగుతున్నదో, ఆ నీరు విడుదల ఆగస్టు నుంచి డిసెంబర్ వరకు అయిన తరువాత, ఈ నీటిని విడుదల చేసే అవకాశం ఉంది. అందుకే ఈ ప్రభుత్వం కర్నాటక ప్రభుత్వంతో అనేక పర్యాయాలు చర్చించినప్పటికీ కూడా, ఈ ఆధునికీకరణ కార్యక్రమం తుంగభద్ర నుంచి రాష్ట్ర బోర్డర్ వరకూ చేయాలని కోరినా అది లెక్కబెట్టలేకపోవడం వల్ల, మన ప్రాంతంలోనైనా కొంత నీటిని ఆదాచేసుకుందామనే ఉద్దేశంతో మన రాష్ట్రంలో దాదాపు ఆరు ప్యాకేజీలతోటి రూ.464 కోట్లతోటి, ఈ ఆధునికీకరణ కార్యక్రమం ఇప్పుడున్న 2,200 కెపాసిటీని 4,200 కెపాసిటీకి పెంచే విధంగా చర్యలు తీసుకుంటున్నాం. అదేవిధంగా, ఈ నీటి చౌర్యాన్ని అరికట్టడానికి కూడా పదేపదే ...(మైక్ కట్ అయ్యింది)

శ్రీ పల్లె రఘునాథ రెడ్డి: అది ఎప్పటిలోగా ప్రారంభిస్తారు? ఎప్పుడు కంప్లీట్ చేస్తారు?

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: ఇవి టెండర్ ప్రోసెస్ పూర్తై పోయింది, ఒప్పందాలు ఏర్పరచుకున్నారు. పనులు త్వరలోనే మొదలవుతాయి. అదేవిధంగా, హిందూపురం, మడకసిర, వీటన్నింటి త్రాగునీటి అవసరాల కోసం ఒక్క టిఎంసీ నీటిని కేటాయించడం జరిగింది. అదేవిధంగా....(మైక్ కట్ అయ్యింది)

శ్రీ పల్లె రఘునాథ రెడ్డి: చెరువులు, ట్యాంక్స్ గురించి చెప్పండి.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: అధ్యక్షా, ఒక పాయింట్ ఏమిటంటే, మోడ్రనైజేషన్ పనులు మొదలవుతున్నాయి, 51 మాసాలలో పూర్తి చేయాలని నిర్ణయం తీసుకున్నాం.

శ్రీ పల్లె రఘునాథ రెడ్డి: చెరువులు, ట్యాంక్స్ గురించి చెప్పండి.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: ఇప్పుడు ఎట్లాగు హెచ్ఎల్‌సి నుంచి పిఏబిఆర్‌కి ఇస్తూ, పిఏబిఆర్ రైట్ కెనాల్ నుంచి చెరువులను కూడా నింపుతూ ఉండే సమస్య గౌరవ సభ్యులకు తెలుసనుకుంటాను. Right now I don't have any information. If you come to my office, I can give you other details.

శ్రీ పల్లె రఘునాథ రెడ్డి: పర్మనెంట్ అలకేషన్ కోసం లెటర్ పెట్టాము సార్.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: ఆల్‌రెడీ ఇప్పుడు 10 టిఎంసీల నీరు ఇచ్చాము. ఈ 10 టిఎంసీలు పర్మినెంట్ అలకేషనేనని గౌరవ సభ్యులకు మనవిచేస్తున్నాను. గౌరవ సభ్యులకు మరో సమాచారం కూడా తమరి ద్వారా అందజేస్తాను. అనంతపురం జిల్లాలోని వర్షాభావ పరిస్థితులు, అత్యవసరంగా ఉన్న నీటి అవసరాలను ఈ ప్రభుత్వం గుర్తించి, 50 టిఎంసీల నీటిని వాడుకునే విధంగా తుంగభద్ర నుంచి ఒక పథకాన్ని సర్వే ఇన్‌వెస్టిగేషన్ కోసం ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. అది ప్రస్తుతం ఇన్‌గెస్టిగేషన్‌లో ఉంది. ఇది ఇప్పటికిప్పుడే దాని మీద ఇదమిద్దంగా చెప్పలేము. అయినా అనంతపురం జిల్లా క్షామపీడిత ప్రాంతం, తక్కువ వర్ష ప్రాంతం గనుక ఈ నీటి అవసరాన్ని గుర్తించి, అన్ని రకాలుగా ప్రభుత్వం ఆలోచన చేసే, ఈ సర్వే చేపించాం.

అది కాకుండా, గౌరవ సభ్యులు చాలా అనుభవజ్ఞులు, వారు అధికారంలో ఉన్నప్పుడు మాతోబాటు అసెంబ్లీలో ఉన్నారు. కాని, ఇక్కడ ప్రశ్నలకు సమాధానం చెబుతాము గాని, కళ్లు తెరిచి పనిచేయమంటున్నారు. నేనైతే చూడగలుగుతున్నాను, వారు కూడా నన్ను చూస్తున్నారు. అందుకోసమే దయచేసి ఈ ఆరోపణలకు, రాజకీయాలకు తావులేకుండా, మాట్లాడితే బాగుంటుంది. అందులోనూ, ఉపాధ్యాయ దినోత్సవం రోజు, క్రమ శిక్షణ మర్యాదా.. సభాసాంప్రదాయాలు ఉంటాయి కాబట్టి, అది పాటిస్తే మంచిదని విజ్ఞప్తి చేస్తూ, ముగిస్తున్నాను.

శ్రీ పల్లె రఘునాథ రెడ్డి: 10 టిఎంసీల నీరు ఇస్తారో లేదో మంత్రిగారు చెప్పలేదు.

మిస్టర్ ఛైర్మన్: మంత్రిగారు చాలా ఇన్‌ఫర్‌మేషన్ ఇచ్చారు. Please take your seat.

## కరీంనగర్ జిల్లాలో అక్రమంగా ఇసుక త్రవ్వకం

ప్రశ్న నెం.(74) 1503
శ్రీ బి.కమలాకర రావు

గౌరవ నీయులైన గనులు, భూగర్భ, చేనేత, జౌళి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ) కరీంనగర్ జిల్లాలలో కాంట్రాక్టర్లు అక్రమ ఇసుక త్రవ్వకం పనులను చేపట్టిన కారణంగా ప్రభుత్వ ఖజానాకు భారీ నష్టం వస్తున్న విషయం వాస్తవమేనా?
ఆ) అక్రమ ఇసుక త్రవ్వకానికి బాధ్యులైనట్టి ఇద్దరు 'డిపిఒ' లపై చర్య తీసుకోవలసిందిగా నిఘా శాఖ సిఫార్సు చేసిన విషయం కూడా వాస్తవమేనా?
ఇ) అయితే, ఆ విషయంపై ప్రభుత్వం చేపట్టిన చర్య ఏమిటి?

గనులు, భూగర్భ, చేనేత, జౌళి శాఖ మంత్రి (శ్రీమతి పి.సబిత)

అ) లేదండీ.
ఆ,ఇ) ఈ విషయంలో ప్రభుత్వం దర్యాప్తు జరిపింది. పంచాయతీ రాజ్ అధికారులు ఎలాంటి తప్పిదానికి పాల్పడనందున, 27.9.2006 తేదీగల పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మెమో నెం.14280/నిఘా.3/ఎ/2005-2లో అప్పటి జిల్లా పంచాయతీరాజ్ అధికారులైన శ్రీ పి.రవీందర్, శ్రీ జి.సంజీవ్ లపై తదుపరి చర్యను ప్రభుత్వం విరమించుకున్నది. శ్రీ జి.సంజీవ్ డి.పి.ఒ., పైగల మరో కేసు విషయంలో పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలో డిసిప్లినరీ ప్రొసీడింగులు తీసుకోవడం జరుగుతున్నది.

శ్రీ బి.కమలాకర్ రావు: అధ్యక్షా, ఆ ఆఫీసరు మీద కూడా తొందరగా చర్యలు తీసుకోవాలి. తదుపరి విషయం, ఇది ఇసుక అక్రమత్రవ్వకానికి సంబంధించిన ప్రశ్న, దాంట్లో ఇది ఉదాహరణ మాత్రమే అక్రమాలు జరుగుతున్నాయన్నది అందరికీ తెలిసిన విషయమే. దానిని అరికట్టడం కోసం ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటుంది? 2) చిన్న కాలువలకు, వాగులకు, సంబంధించి ఇసుక త్రవ్వకాలు ప్రమాదకరమైన విషయంగా ఉంది. ఈరోజుల్లో క్రషింగ్ మిషన్స్ ఎవైల్యబుల్‌గా దొరుకుతున్నాయి. ప్రత్యేకించి, చైనా నుండి చాలా ఇంపోర్ట్ అవుతున్నాయి. విశాఖపట్నంలో నిర్మాణాలు బాగా జరుగుతున్న రోజుల్లో, హైదరాబాద్‌లో కూడా కొన్ని మిషన్స్ వచ్చాయి. కాని, వాటి ఇంపోర్ట్ ట్యాక్సేషన్ ఎక్కువ ఉన్నది కాబట్టి, పెద్ద కంపెనీలు మాత్రమే వాడుకుంటున్నాయి, చిన్న కంపెనీలు వాడుకోవడంలేదు. చిన్న కంపెనీలు ఇంకా అక్రమంగా ఇసుక త్రవ్వకాలు జరిపి తీసుకుపోతున్నాయి. దీనిపరంగా, ప్రభుత్వం తరపున ట్యాక్స్ కన్‌సెషన్ ఇచ్చేసి, మిషన్ ఇంపోర్ట్ చేసుకుంటే, శాండ్ మైనింగ్ కాకుండా, రాక్సను శాండ్‌గా క్రషింగ్ చేసే అవకాశం ఉంటుందని తమరి ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ గండ్ర వెంకట రమణా రెడ్డి: అధ్యక్షా, ఎన్నో వందల వేల సంవత్సరాల నుంచి ఏర్పడిన ఇసుక ఇది. ఈ ఇసుకను నదీ పరివాహక ప్రాంతాల నుండి తీస్తే తప్పులేదుగాని, చిన్నచిన్న వాగులు వంకల నుండి తీయడం వల్ల భూగర్భ జలాలు పూర్తిగా అడుగంటిపోయి, దానివల్ల, వ్యవసాయం చేసుకునే రైతాంగానికి, పూర్తిగా వ్యవసాయం

చేసుకోలేని పరిస్థితి ఏర్పడుతుంది. ఉదాహరణకు: మేము చిన్నగా ఉన్నప్పటి నుండి ఆలేరు వాగు మీద నీరు ఎల్లప్పుడూ ప్రవహిస్తూ వుండేది. కాని హైదరాబాద్‌కి అతి దగ్గరగా ఉండడం వల్ల, ఆలేరువాగులోని ఇసుకమొత్తాన్ని తీసేశారు. ఇప్పుడు అది పూర్తిగా, ఆ ప్రాంతమంతా కూడా ఎడారిగా మారిపోయింది. అదే పరిస్థితి ఇప్పుడు మా వరంగల్ జిల్లాలో ఉన్న చవివాగుపైన, ఆకేరు వాగు పైన, మోరింట వాగుపైన ఉన్న ఇసుక విషయంలో జరుగుతున్నది. కొంతమంది వ్యక్తులు అక్కడ ఉన్న ఇసుకను అక్రమంగా తీసుకుపోవడం వల్ల కాల్వపల్లి అనే గ్రామంలో ఉండే రైతులంతా ధర్నా చేసి, అక్కడి ఇసుకను తీసుకుపోకూడదు, తద్వారా మా బోర్లు ఎండిపోతాయని వారు ధర్నా చేస్తున్నప్పటికీ, అక్కడ ఉన్న ప్రభుత్వ యంత్రాంగం, దాని గురించి సరిగ్గా పట్టించుకోవడం లేదు. కాబట్టి, ఈ ఇసుకపైన తరలింపు పైన కఠినమైన నియంత్రణ తీసుకురావలసిన అవసరం ఉన్నది. ఎందుకంటే, కేవలం నామమాత్రపు పెనాల్టీలు వేయకుండా, దొరికిన లారీలను గాని, అక్కడుండే మిషన్‌లను కూడా వాడుతున్నారు కాబట్టి, దీనిపైన కఠిన మైన చర్యలు తీసుకోవలసినదిగా తమరి ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

మిస్టర్ ఛైర్మన్: ఇది కరీంనగర్ జిల్లాకి సంబంధించిన విషయం కదా?

**SRI GANDRA VENKATA RAMANA REDDY:** Not only related to Karimnagar, **ఇది వరంగల్ గాని, మొత్తం అందరికీ సంబంధించిన విషయం.**

**MR. CHAIRMAN:** But relevant question is concerned only to Karimnagar district, I am not allowing other questions.

ఉ. 10.50

శ్రీ బి. మోహన్‌రెడ్డి: అధ్యక్షా, నేను మీ ద్వారా మంత్రి గారిని అడిగేది ఏమిటంటే ఇసుక అనేక లాభాలు చేస్తుంది . ముఖ్యంగా భూగర్భ జలాలను రక్షిస్తోంది . అయితే ఈరోజు భవనాల నిర్మాణానికి కాని లేక మరే ఇతర నిర్మాణాలకు కాని ఇసుక అనివార్యం . కొన్ని వందల లారీల ఇసుకను వాగులు వంకల నుంచి తీసుకొస్తున్నారు . దీని గురించి నిజంగా ప్రభుత్వానికి లాభాలు వచ్చేటట్లుగా పర్మిట్ తీసుకు వస్తున్నారా లేకపోతే అక్రమంగా తీసుకు వస్తున్నారా అన్నది చెక్ చేయడానికి భూగర్భ శాఖ విజిలెన్స్ శాఖ అనేది ప్రత్యేకంగా ఏర్పాటు చేశారా అన్నది మీ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను .

శ్రీ వై.వి. బాబు రాజేంద్ర ప్రసాద్: అధ్యక్షా, ఇసుక గతంలో మా లోకల్ బాడీస్‌కు అప్పజెప్పారు . ఆ తర్వాత మళ్లీ మైనింగ్ డిపార్టుమెంటు వాళ్లు తీసుకున్నారు . ఇందులో చాలా అక్రమాలు అవినీతి జరుగుతోంది అధ్యక్షా . దీనిపైన మా లోకల్ బాడీస్ ఎమ్మెల్సీస్‌కు కూడా ఇంట్రస్ట్ ఉంది . ఎందుకంటే గ్రామ పంచాయతీలకు 25%, మండల పరిషత్‌కు 50%, జిల్లా పరిషత్‌కు 25% దీనిపైన వచ్చినటువంటి ఆదాయం ఉంది కాబట్టి మా లోకల్ బాడీస్ ఎమ్మెల్సీలను కూడా పిలిచి దీనిపైన సలహాలు, సూచనలు ఏమైనా మంత్రిగారు తీసుకునే ఆలోచన ఉంటే చెప్పవలసిందిగా కోరుతున్నాను .

శ్రీ పాటూరి సుధాకర్ రెడ్డిః అధ్యక్షా, కరీంనగర్ జిల్లా బస్మాపురం మండలం పోరెడ్డి గ్రామంలో రెండు గ్రామాలలో అక్రమంగా ఇసుక తవ్వకం జరిగింది . దాని ద్వారా ప్రభుత్వానికి ఎంత నష్టం వచ్చిందో చెప్పగలరా? లేకపోతే ప్రభుత్వానికి తెలిసి అక్రమంగా తవ్వకం జరిగిందా? దాని మీద స్పష్టంగా వివరణ ఇవ్వాల్సిందిగా కోరుతున్నాను .

శ్రీమతి పి. సబిత ః అధ్యక్షా, 2007 కన్నా ముందు ఇసుకకు సంబంధించి పంచాయతీరాజ్ డిపార్టుమెంటు చూసేది . 2007 సంవత్సరం నుంచి దీన్ని మైనింగ్ డిపార్టుమెంటుకు అప్పచెప్పడం జరిగింది . మైన్స్ డిపార్టుమెంటుకు అప్పచెప్పిన తర్వాత ఒక పాలసీ డిక్లేర్ చేయడం జరిగింది . ఆ పాలసీ ప్రకారం రూల్స్ అండ్ రెగ్యులేషన్స్ పెడుతూ డిస్ట్రిక్ట్ కమిటీని అక్కడ అపాయింట్ చేస్తూ అక్కడనే ఆప్షన్ పెట్టుకొని ఎక్కడెక్కడ రీచెస్ అవసరమో అక్కడ ఆప్షన్ పెట్టుకొని భూగర్భ జలాలు తగ్గకుండా వాల్టా చట్టాన్ని అనుసరించి ఇరిగేషన్ డిపార్టుమెంటు వారి అనుమతి తీసుకొని రీచెస్‌ను గుర్తించి టెండరు పిలవాలనేది జిల్లా కమిటీ వారితో చెప్పడం జరిగింది . దాని ప్రకారంగా వాళ్లు రీచెస్ ఐడెంటిఫై చేయడం తర్వాత టెండరు పిలవడం ప్రాసెస్ జిల్లాలోనే జరుగుతోంది అధ్యక్షా. ఇసుక వేలం వేసిన తర్వాత రెండు సంవత్సరాల కాలపరిమితి ఉండాలనే నియమ నిబంధనలను కూడా పెట్టడం జరిగింది. మొదటి సంవత్సరంతో పాటు రెండవ సంవత్సరానికి 20% ఎక్సెస్‌తో ఇవ్వాలని నిర్ణయించాం . అంతే కాకుండా ఇతర రాష్ట్రాలకు దీన్ని రవాణా చేయడానికి అనుమతించకూడదు అని ఒక రూల్ పెట్టడం జరిగింది . బలహీన వర్గాలకు ఏవైతే ఇందిరమ్మ గృహాల కార్యక్రమం చేపడుతున్నామో ఆ యొక్క గృహాలకు మాత్రం ఉచితంగా ఇసుక ఇవ్వాలని నిర్ణయించడం జరిగింది . బోట్స్‌మెన్ సంఘాల వారికి కూడా ఈ బిట్‌పైన 10% రాయితీతో ఇన్‌స్టాల్‌మెంట్సుపైన ఇవ్వాలని కూడా నిర్ణయించడం జరిగింది . ఇసుకను ఎడ్ల బండిపైన తీసుకెళ్తే వాళ్లకు ఎలాంటి సీనరేజ్ కాని అలాంటిది లేకుండా ఇవ్వాలని కూడా చెప్పడం జరిగింది . దీంట్లో ప్రొక్లెయిన్‌లు ఉపయోగించడం అనుమతించలేదు. అలాంటిది ఎక్కడైనా జరిగితే ఇమ్మీడియట్‌గా సీజ్ చేయడం కూడా జరుగుతుందని మీద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. ఇసుకకు సంబంధించి గతంలోకన్నా మైనింగ్ డిపార్టుమెంటు తీసుకున్న తర్వాత చాలా వరకు అక్రమంగా రవాణా చేయడం అరికట్టగలిగాం. ఇసుక అక్రమ తవ్వకం అరికట్టడానికి విజిలెన్స్ విభాగాన్ని స్ట్రెంతెన్ చేయడం జరిగింది. కొత్తగా 356 మంది సిబ్బందిని నియమించి కంట్రోల్ చేయడానికి చర్యలు తీసుకుంటున్నాం. ఆ విధంగా ఎక్కడైనా ఇల్లీగల్‌గా ఇసుకకు సంబంధించి మైనింగ్ జరుగుతుంటే ఇప్పటికే దాదాపుగా 800 కేసులు బుక్ చేసి దాదాపు కోటి రూపాయల వరకు పెనాల్టీ విధించి వసూలు చేయడం కూడా జరిగింది . అంతే కాకుండా ఇది పంచాయతీరాజ్ డిపార్టుమెంటులో ఉన్నప్పుడు మరియు ఈ డిపార్టుమెంటుకు వచ్చిన తర్వాత రెండింటికీ తేడాను ఒకసారి గమనించమని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను . మొదట్లో పంచాయతీరాజ్ డిపార్టుమెంటులో ఉన్నప్పుడు సంవత్సరానికి పదకొండు కోట్ల రూపాయల ఆదాయం వస్తే , మైనింగ్ డిపార్టుమెంటుకు వచ్చిన తర్వాత అరవై ఎనిమిది కోట్ల రూపాయల వరకు ఆదాయం పెంచడం జరిగింది . ముందు ఏ విధంగా అయితే లోకల్ బాడీస్‌కు ఇచ్చే వాళ్లమో ఇప్పుడు కూడా అదే విధంగా ఇస్తున్నాం దాంట్లో ఎలాంటి సందేహం అవసరం లేదు . జిల్లా పరిషత్‌కు 25%, మండల్ పరిషత్‌కు 50%, గ్రామ పంచాయతీకి 25% అనేది అదే విధంగా ఇస్తున్నాం . మేం కలెక్ట్ చేసిన అమౌంటులో 95% ఇప్పటికే జిల్లా పరిషత్‌లకు బదాలాయించడం అనేది చేయడం జరిగింది . జిల్లాలో ఎక్కడైనా ఇల్లీగల్‌గా జరుగుతోంది, ఇమ్మీడియట్‌గా దాన్ని ఆపెయ్యాలని అనుకుంటే డిస్ట్రిక్ట్ లెవల్ కమిటీకి అధికారాలు ఉన్నాయి. సాధ్యమైనంత వరకు ఇల్లీగల్ మైనింగ్ జరుగకుండా కంట్రోల్ చేస్తూ ఆదాయాన్ని పెంచడానికి అదే విధంగా వాల్టా చట్టాన్ని పరిగణనలోనికి తీసుకోవడం జరుగుతోందని మీద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను .

గౌరవ సభ్యులు కృత్రిమ ఇసుక గురించి అడిగారు . సాధ్యమైనంత వరకు దీన్ని ఎంకరేజ్ చేయడానికే ప్రయత్నం చేస్తున్నాం అధ్యక్షా . ఎవరు ముందుకు వచ్చినా కూడా ఈ మైనింగ్ లీజ్ కు అప్లై చేస్తున్న గ్రూప్‌కు ఈ విధమైన కృత్రిమ ఇసుకను తయారు చేయడానికి ఫస్ట్ ప్రయారిటీగా ఎవరైనా ముందుకు వస్తే వాళ్లకే మొదటి అవకాశంగా లీజ్ మంజూరు చేసి దీన్ని ఎంకరేజ్ కూడా చేయడం జరుగుతుందని మీద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను .

## విశాఖపట్నం జిల్లాలో బాక్సైట్ త్రవ్వకం

ప్రశ్న నెం . 75(1687)

సర్వశ్రీ దాడి వీంభద్రరావు, నిమ్మకాయల చినరాజప్ప, బొమ్మిడి నారాయణరావు,

గౌరవనీయులైన గనులు, భూగర్భ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) విశాఖపట్నం జిల్లాలో గిరిజన సంక్షేమానికి విఘాతం కలిగించే బాక్సైట్ గనుల త్రవ్వకాన్ని చేపడుతున్న విషయం వాస్తవమేనా?

ఆ) సదరు మైనింగ్ కార్యకలాపాల వల్ల నీరు శారద నదికి చేరకుండా అనకాపల్లి, మాడుగుల, చోడవరం, పరవాడ, యలమంచిలి, నియోజక వర్గాలలోని సుమారు ఒక లక్ష ఎకరాల భూములపై పతికూల ప్రభావాలు ఏర్పడుతున్న విషయం కూడా వాస్తవమేనా?

ఇ) అయితే, ఈ విషయంలో తీసుకుంటున్న చర్యలేమిటి?

## గనులు, భూగర్భ శాఖ మంత్రి (శ్రీమతి పి. సబిత )

అ ) లేదండీ

ఆ ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు

ఇ ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు

శ్రీ దాడి వీరభద్రరావ్పు : అధ్యక్షా, గిరిజన తాలూకు అభిరుచులకు, వారి సంక్షేమానికి వ్యతిరేకంగా గిరిజన ప్రాంతాలలో ఉన్నటువంటి పంచాయతీల తాలూకు అనుమతులు లేకపోయినప్పటికీ, వాళ్లు వ్యతిరేకిస్తున్నప్పటికీ కూడా ప్రజాభిప్రాయ సేకరణలో వాళ్లంతా వ్యతిరేకించినా కేవలం APMDC ని అడ్డంగా పెట్టుకుని ప్రైవేట్ వ్యక్తులకు మొత్తం ఖజానాను కూడా దారాదత్తం చేసేటటువంటి సందర్భంగా అక్కడ పర్యావరణ రక్షణకు ప్రభుత్వం ఏ విధమైన చర్యలు తీసుకుంటుంది .

రెండవది దీనివల్ల అక్కడ బాక్సైట్ తవ్వకం వల్ల సుమారుగా గిరిజన ప్రాంతాలలో ప్రవహించే పదిహేను వాగులు గోస్తనీ నది, శారద నది కూడా అక్కడే పుడుతుంది, ఎక్కడైతే శారద నది పుడుతుందో అక్కడ కూడా బాక్సైట్ తవ్వకం చేయడం వల్ల శారదా నది తాలూకు ఉనికి కోల్పోయే పరిస్థితి ఉంది . ఇది సుమారు లక్ష ఎకరాల ఆయకట్టు . అనకాపల్లి, యలమంచిలి, చోళవరం, మాడుగుల, పరవాడ నియోజక వర్గాలకు సంబంధించిన లక్ష ఎకరాల సాగునీటికి మొత్తం నష్టం కలిగే పరిస్థితి ఉంది. దానిమీద మీరు ఏమైనా ఎగ్జామిన్ చేయిస్తారా? దాన్ని

పరిరక్షించడానికి ఏ విధమైన చర్యలు తీసుకుంటారు, అక్కడ తవ్వకాలు జరగకుండా దాన్ని ప్రొటెక్ట్ చేయడానికి కావలసిన చర్యలు ఏం తీసుకుంటారు. తర్వాత తాటిపూడి రిజర్వాయర్‌లో గతంలో నిర్వాసితులైనటువంటి వారి తాలూకు భూములను ఎస్కార్ట్‌లో తీసుకుంటున్నారు. ఇప్పుడు ఎస్కార్ట్‌లో అల్యూమినియం రిఫైనరీ పెట్టడం కోసం ప్రభుత్వ భూములను అక్వైర్ చేయకుండా అక్కడ ఉన్నటువంటి గిరిజన భూములను, మిగిలినటువంటి వారి తాలూకు భూములను అలాగే తాటిపూడి రిజర్వాయర్‌లో గతంలో నిర్వాసితులైనటువంటి వారి యొక్క భూములను మాత్రమే తీసుకోవాల్సిన అవసరం ఏముంది? వాటిని మినహాయించి ప్రభుత్వ భూములో అవి నిర్మించుకోవచ్చు అని చెప్పి అక్కడ రైతులందరు ఆందోళన చేస్తున్నారు . దాని మీద మీరు ఏమైనా చర్యలు తీసుకుంటారా? అదే విధంగా శుద్ధి కర్మాగారం మాకవరంపాలెంలో అల్యూమినియం శుద్ధి కర్మాగారం పెట్టారు . అక్కడ ఉన్నటువంటి రైతుల దగ్గర బలవంతంగా తీసుకోవడం జరిగింది . ఆ రైతులు ఎవరి దగ్గరైతే భూములు తీసుకున్నారో ఆ యొక్క రైతులకు కేంద్ర ప్రభుత్వం తాలూకు నిబంధనల ప్రకారంగా ప్యాకేజీని మీరు ఏమైనా ఇవ్వబోతున్నారా, ఆయొక్క వివరాలను తెలియబరుస్తారా ?

శ్రీ బి.చెంగల్‌రాయుడుః అధ్యక్షా, 2000 సంవత్సరంలో తెలుగు దేశం ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఆనాటి మంత్రివర్యులు మణికుమారిగారు, సభ్యులు కలిసి అక్కడ ఉన్నటువంటి ప్రాంతానికి వెళ్లి వచ్చి వాళ్ల డౌట్‌ను వెలిబుచ్చారు .

ఉ. 11.00

శ్రీ దాడి వీరభద్రరావు : సార్, ఆ చర్చకు వెళ్లాలంటే... సుప్రీంకోర్టు ఆదేశాలున్నప్పటికీ రాజ్యాంగ విరుద్ధంగా ఈ ప్రభుత్వం ఇచ్చిందే తప్ప, ఆనాడు మేము ఇచ్చిందేం కాదు. ఆ చర్చలోకి వెళదామంటే, డిస్కషన్ ఓపెన్ చేయండి, హాఫ్ ఎన్ అవర్ డిస్కషన్ పెట్టండి.

శ్రీ బి. చెంగల్రాయుడు : అధ్యక్షా, మేము ఆ కమిటీ జోలికి పోవడం లేదు. వాళ్లు అధికారంలో వుండగా ఇచ్చినటువంటి విషయాన్ని మీ దృష్టికి తీసుకువస్తున్నాను, మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. ఇప్పుడు 600 మీటర్ల నుంచి 800 అడుగుల ఎత్తులో ఈ బాక్సైట్ ఖనిజం దొరుకుతుంది. 15 నుంచి 45 అడుగుల ఎత్తులో ఆ బాక్సైట్ ఖనిజాన్ని తీసి, మిగిలినటువంటి ప్రాంతాన్ని అటవీ ప్రాంతంగా డెవలప్ చేసేందుకు ఒరిస్సాలో తీసుకున్నటువంటి ప్రమాణాలను ముందు వీళ్లంతా విజిట్ చేసారు. దామన్‌జోడ్ ఒరిస్సా ఏరియాలో చేసారు. ఎక్కడైతే, అల్యూమినియం బెల్ట్ వుందో, బాక్సైట్ ఏరియా వుందో అక్కడ చెట్లు పెరగవు, చెట్లు పెరిగేందుకు అవకాశాలు లేవు. కానీ, ఆ బాక్సైట్ పొరను తీసివేసినటువంటి ప్రాంతాల్లో చెట్లను పెంచితే విపరీతంగా చెట్లు పెరిగాయి.....

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, మంత్రిగారి సమాధానముండదా? అదేనా మంత్రి గారిచ్చే సమాధానం?

శ్రీ బి. చెంగల్రాయుడు : అధ్యక్షా, నేను ఆ ప్రాంతానికి వెళ్లాను, అక్కడ ఒక ఎన్జీవో అసోసియేషన్... ఇక్కడ మన మీద కొన్ని కుట్రలు జరుగుతున్నాయి. అల్యూమినియం ఇండస్ట్రీ గనుక మన భారతదేశంలో వస్తే, మనకు ఎక్కువ సంపదలు పెంపొందే అవకాశం వుందని, మనల్ని దెబ్బ తీసేందుకు ఇతర దేశాలు, కొన్ని ఎన్జీవో అసోసియేషన్‌లను పావులుగా వాడుకుని ఎక్కువ డబ్బులు ఖర్చు పెట్టి మనల్ని దెబ్బతీస్తున్నారు అధ్యక్షా.....

(ప్రతిపక్ష పార్టీల గౌరవ సభ్యుల నుంచి సభకు అంతరాయం )

దీన్ని దృష్టిలో పెట్టుకుని నేను కొన్ని సలహాలు ఇవ్వదలుచుకున్నాను.....వాళ్లు ప్రాక్టికల్‌గా అటాక్ చేయాలనే వున్నారిక్కడ...

(ప్రతిపక్ష పార్టీల గౌరవ సభ్యుల నుంచి సభకు అంతరాయం )

MR. CHAIRMAN : Come to your supplementary.

(ప్రతిపక్ష పార్టీల గౌరవ సభ్యులు తమ స్థానాల వద్ద నిలబడి అభ్యంతరం వ్యక్తం చేయడంతో సభకు అంతరాయం)

శ్రీ బి. చెంగల్రాయుడు : సార్, వాళ్లు అక్కడ మాట్లాడుతుంటే, నేను నా సప్లిమెంటరీ ఏం చెబుతాను? Kindly try to control them.

MR. CHAIRMAN : Please sit down.

శ్రీ బి. చెంగల్రాయుడు : ఇక్కడ బాక్సైట్ ఇండస్ట్రీ వస్తే, 20 వేల మందికి పర్టిక్యులర్‌గా ఎంప్లాయిమెంట్ దొరుకుతుంది. వాళ్లని ఆల్‌రెడీ.....

MR. CHAIRMAN : What is your supplementary?

శ్రీ బి. చెంగల్రాయుడు : అధ్యక్షా, వాళ్లేం చెప్పనియ్యడం లేదు. వాళ్ల పాటికి వాళ్లు మాట్లాడుకుంటుంటే... నన్నేం మాట్లాడనిచ్చారు? సభకు తప్పుడు సమాచారమందించి, భారతదేశ పురోగమనానికి అడ్డుపడుతూ, వాళ్లు అధికారంలో వుండగా పర్మిషన్ ఇచ్చి, అటవీ సంపదను కొల్లగొట్టే విధంగా వాళ్లు ప్రయత్నాలు చేసారు, అటవీ సంపదను పెంచేందుకు కూడా అడ్డుపడుతున్నారు...... గవర్నమెంట్ ఆఫ్ ఇండియా.....

(ఈ దశలో తెలుగుదేశం పార్టీకి చెందిన గౌరవ సభ్యులు శ్రీమతి మసాల పద్మజ, శ్రీ సిద్దా రాఘవరావు మరియు శ్రీ యలమంచిలి వెంకట బాబూ రాజేంద్రప్రసాద్ గార్లు ఛైర్మన్ పోడియం వద్దకు వచ్చి, సభకు అంత రాయం కలిగించసాగారు. టి.డి.పి. ఫ్లోర్ లీడర్, శ్రీ దాడి వీరభద్రరావు గారు తమస్థానం వద్ద నిలబడి అభ్యంతరం వ్యక్తం చేయసాగారు.)

MR. CHAIRMAN : All the members, please go to your seats.

(' మంత్రి గారు సమాధానం చెప్పాలి 'అంటూ గౌరవ సభ్యులు శ్రీ ఎలమంచిలి వెంకట బాబూ రాజేంద్ర ప్రసాద్ గారు పోడియం వద్ద నిలబడి పట్టుబట్టడంతో సభకు అంతరాయం )

శ్రీ బి. చెంగల్రాయుడు : సార్, దెయ్యాలు వేదాలు వల్లిస్తున్నట్లుగా వుంది సార్. వాళ్లు పోడియం దగ్గరకు వచ్చి, నన్ను కూర్చోమని చెబుతున్నారు. Let them sit first. I request the Chair to direct them to sit in their seats.

(INTERRUPTIONS FROM THE HON'BLE MEMBER SRI Y. V. BABU RAJENDRA PRASAD)

MR. CHAIRMAN : No more discussions. నువ్వు పోవయ్యా ముందు.

శ్రీ బి. చెంగల్రాయుడు : అధ్యక్షా, నిజాలు చెబితే వాళ్లు ఉలిక్కిపడుతున్నారు. నిజాలు చెబితే వాళ్లకి నిద్దర రాదు, నిజాలు చెబితే వాళ్లు సూసైడ్ చేసుకుంటారు. The record is in my hand..

MR. CHAIRMAN : All the members please go to your seats. This is not the way.

శ్రీ దాడి వీరభద్ర రావు : సార్, మంత్రి గారు సమాధానం చెప్పాలి కదా.

శ్రీ పువ్వాడ నాగేశ్వర రావు : సార్, మైకు ఇవ్వండి సార్.

మిస్టర్ స్పీకర్ : నాగేశ్వర రావు గారూ.... మినిస్టరు మాట్లాడిన తరువాత మీకు అవకాశం ఇస్తాను.

(గౌరవ సభ్యులు శ్రీ పువ్వాడ నాగేశ్వర రావు గారికి మైకు ఇవ్వబడింది)

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు : సార్, నా సబ్‌మిషన్ ఏమంటే, హౌస్ ఆర్డర్లీగా జరగడం కోసం కొన్ని సలహాలు ఇస్తాము. అప్పుడప్పుడు మీ దృష్టిని... వారు ఇక్కడ నుంచి అక్కడికి రావడానికి కారణమదే.. నేను చూసాను కాబట్టే చెబుతున్నాను. వారు మీ దృష్టిని ఆకర్షించడానికి as a Leader of the opposition, వాళ్ల పార్టీ వాళ్లని వెనక్కు పిలవడానికి తానేదో చెప్పదలుచుకుని లేచినప్పుడు, ఎట్లాగైతే, Leader of the House కు అవకాశం ఇస్తారో, ఆయన లేనప్పుడు, అపోజిషన్ లీడర్ వున్నప్పుడు, మీరు ఒకసారి ఇటువైపు చూస్తే (ప్రతిపక్ష సభ్యులవైపు) అటువంటి పరిస్థితి రాకుండా చూద్దామని చెబుతున్నాను. కాబట్టి, వారి ఆప్పీలేంటో చూడండి, తరువాత మినిస్టర్ గారు చెప్పవచ్చు.

(ఈ దశలో తెలుగుదేశం పార్టీ ఫ్లోర్‌లీడర్ శ్రీ దాడి వీరభద్ర రావు గారు మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలని గౌరవ ఛైర్మన్‌ను అభ్యర్థించసాగారు )

మిస్టర్ ఛైర్మన్ : వీరభద్రరావు గారూ... మినిస్టర్ గారి రిప్లై తరువాత మీకు అవకాశం ఇస్తాను. అంతకుముందు కూడా రెండు,మూడు సప్లిమెంటరీలు వచ్చాయి, కమలాకర్‌రావు నుంచి వచ్చాయి, ఆ తరువాత మీకు అవకాశం ఇస్తాను.

శ్రీ దాడి వీరభద్రరావు : సార్, మైన్స్ మీద మాట్లాడనిది నేను ఒక్కడినే, నాకు అవకాశం ఇవ్వండి.

MR. CHAIRMAN : After the Minister's reply, I will give you the opportunity.

శ్రీ దాడి వీరభద్రరావు : సార్, దయచేసి వినండి సార్, ఒక్క సభ్యుడి చేతే మాట్లాడించారు.

మిస్టర్ ఛైర్మన్ : మీరు ఇచ్చిన సప్లిమెంటరీ ఇంకా రాలేదు, మళ్లా ఇంకొక సప్లిమెంటరీనా? దానికి అవకాశం ఇచ్చిన తరువాత, నేను అలౌవ్ చేస్తాను.

శ్రీ దాడి వీరభద్రరావుః అధ్యక్షా, బిజినెస్ రూల్స్‌లో జరుగుతున్న లోపాలను మీ దృష్టికి తీసుకురావాలనుకుంటున్నాను. ఎందుచేత నంటే, రాజకీయాల జోలికి నేను పోవడం లేదు. Merits of the case, రైతుల విషయం గురించి నేను ప్రస్తావించాను. కానీ, మంత్రి గారు సమాధానం చెబితే అయిపోతుంది. నేను ఎవరినీ ఇన్‌స్టిగేట్ చేయలేదు, ప్రొవోక్ చేయలేదు. కానీ, ఒక సభ్యుడు మధ్యలో లేచి, మంత్రి గారిని సమాధానం చెప్పనివ్వకుండా, ఆయన సమాధానం చెప్పే పరిస్థితిలో వుంటే, నేను క్లారిఫికేషన్ ఇస్తానండీ, నేను సమాధానం చెబుతాను అనే పరిస్థితిలో వుంటే, తమరు అలౌవ్ చేసారు. వారు మాట్లాడుతూ, ఏవేవో సంబంధం లేని మాటలు మాట్లాడుతూ, ఆరు మీటర్ల నుంచి ఎనిమిది మీటర్లు తీసుకుంటే సరిపోతుందని, ఈ విధంగా ప్రభుత్వం చెప్పవలసిన సమాధానం సభ్యులు చెబితే, అది సబబేనంటారా? మేము మంత్రుల దగ్గర నుంచి సమాధానాలు రావాలనే ఉద్దేశంతో ప్రశ్నలు వేస్తామే తప్ప, సభ్యుల దగ్గర నుంచి సమాధానాన్ని కోరి కాదు. ఆ విధమైన దుష్ట సాంప్రదాయాన్ని ప్రవేశపెడితే, మరి మేము ఎలా సహిస్తాం సార్?

MR. CHAIMAN : I got your point. Please sit down. Minister garu...

(ఈ సందర్భంలో గౌరవ సభ్యులు శ్రీ బి. చెంగల్రాయుడు గారు మాట్లాడేందుకు అవకాశం కల్పించాలని గౌరవ ఛైర్మన్‌ను అభ్యర్థించసాగారు )

MR. CHAIRMAN : I am not allowing you. Please take your seat. I am not allowing anybody. Everybody knows the rules, but everybody wants to break them and ultimately come to the Chair. Hon'ble Minister for Mines..

శ్రీమతి పి. సబిత : అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్‌లో అపారమైన బాక్సైట్ ఖనిజ నిల్వలున్నాయి. మనదేశంలో ఒరిస్సా తరువాత, మన రాష్ట్రం రెండవ స్థానంలో వుంది. దేశం మొత్తం మీద దాదాపు 18 శాతం వున్నప్పటికీ, కేవలం 3 శాతం మాత్రమే మనం లోహం ఉత్పత్తి చేస్తున్నాం. మన రాష్ట్రానికి వచ్చేసరికి ప్రత్యేకంగా ఇది గిరిజన ప్రాంతాల్లో వుండటం జరిగింది. ఈ బాక్సైట్ తవ్వకాల వల్ల స్థానిక గిరిజనులకు ఉపయోగాలు కలుగుతాయే తప్ప, నష్టాలు మాత్రం వాటిల్లవు. విశాఖపట్నంలో అనేక ఉద్యమాలు చేపట్టి, ఉక్కు పరిశ్రమను నెలకొల్పడం జరిగిందనే విషయం మనందరికీ తెలుసు. అటువంటిది, అంతకంటే సుమారు అయిదు రెట్లు పెట్టుబడి గల పరిశ్రమలు ఈ ప్రాంతంలో వస్తుంటే, వాటిపైన అపోహలుపెట్టుకోవడం సరికాదు.

ఉ. 11.10

మైనింగ్ వచ్చిన తరువాత వాళ్ళకు ఉద్యోగావకాశాలు కల్పించాలని ఇప్పటికే ఏపిఎమ్‌డిసి అక్కడ వున్న గిరిజనులకు ట్రెనింగ్ ఇవ్వడం జరుగుతోంది. ఈ బాక్సైట్ మైనింగ్ వల్ల శారదా నదికి, ఇంకా కొన్ని నదులు కలుషితమౌతయనే అపోహ ఒకటి వున్నది. ఇది వాస్తవం కాదు. శారదా నదికి కాని, ఏ ఇతర నదులకు కాని ఎలాంటి ఆటంకాలు వుండవు. గౌరవ సభ్యులు సభ దృష్టికి తీసుకువచ్చినట్లు లక్ష ఎకరాల సేద్యానికి ఎటువంటి ఆటంకాలు కలగవు. బాక్సైట్ గనులు భూమికి 800 అడుగులు ఎత్తున కొండల మీద గుట్టపైన వున్నాయి. ఈ ప్రాంతాల్లో కేవలం 40 నుండి 45 అడుగుల వరకు మాత్రమే త్రవ్వకాలు జరుగుతాయి. అంతవరకు మాత్రమే మినరల్ వుంటుంది. 800 అడుగుల ఎత్తుకు పైనున్న కొండపైన 40 నుండి 45 అడుగుల వరకు మాత్రమే త్రవ్వకాలు జరుగుతాయి. కాబట్టి దిగువున వున్న వారికి నీరు కలుషితం అవ్వడం జరగదు. ప్రత్యేకమైన గార్లాండ్ విధానంలో మైనింగ్ చేయబడుతోంది. నీరు కొండ దిగువ భాగానికి రాకుండా ఈ గార్లాండ్ మైనింగ్ విధానం

నిరోధించబడుతుంది. నీరు అక్కడే ఇంకిపోతుంది. దాదాపు 800 అడుగుల ఎత్తున అక్కడే ఫిల్టర్ చేయబడి నీరు భూమి పొరల్లోకి లోతుకు వెళ్ళుతుంది కాబట్టి అక్కడ నీరు కలుషితమై నదుల్లో కలిసే అవకాశం లేదని మీ ద్వారా సభకు తెలియచేస్తున్నాను. ఇదే కాకుండా మైనింగ్ లీజ్ పొందడానికి చాలా క్లిష్టమైన పర్యావరణ అనుమతులు కూడా పొందవలసి వుంటుంది. ఇవన్నీ సంతృప్తి చెందితేనే పర్యావరణానికి ఎటువంటి ముప్పు కలగదని నిర్ధారించుకున్న తరువాతనే అనుమతులు ఇవ్వడం జరుగుతొంది. దీనికి సంబంధించి పర్యావరణానికి సంబంధించి ఖనిజాభివృద్ధి సంస్థ EAE, EMP, CIT మున్నగు నివేదికలు తయారు చేయుటకు కేంద్రప్రభుత్వ సంస్థలైన ICFRE వారిని నియమించుకొని పూర్తి పారదర్శకతతో కూడిన నివేదికలు తయారు చేయించి కేంద్ర ప్రభుత్వ అత్యున్నత స్థాయి కమిటీ వారికి నివేదికలు సమర్పించడమైనది. ఇందులో భాగంగా హైడ్రో జియాలజికల్ స్టడీస్ అనగా మైనింగ్ వలన నీటికి సంబంధించిన కలుషితాలపైన కూడా ఆంధ్రా యూనివర్శిటీ వారి చేత అధ్యయనం చేయించి కేంద్ర ప్రభుత్వానికి నివేదికలు సమర్పించడం జరిగింది. ఇవ్వన్నీ ఎగ్జామిన్ చేసిన తరువాతనే, ఈ మధ్యనే జలాలకు సంబంధించి నాలుగు మైనింగ్ లీజ్‌లను సుమారు 1162 హెక్టార్ల విస్తీర్ణానికి పర్యావరణ అనుమతులు ఇచ్చారు. చట్ట ప్రకారం అనేక సాంకేతిక నివేదికలు కూడా ముఖ్యమైన ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రజలకు అందుబాటులో వుంచడం జరిగింది. అందువలన అన్ని నిబంధనలను తూ.చా తప్పకుండా పాటించిన తరువాత మాత్రమే బాక్సైట్ మైనింగ్ జరుగుతుందని మీ ద్వారా గౌ. సభ్యులకు తెలియచేస్తున్నాను. ఇదే కాకుండా, పరిశ్రమ నెలకొల్పే ఏరియాలో ఎక్కడైతే లాండ్ ఎక్విజిషన్ చేస్తున్నామో అక్కడ ప్రభుత్వ భూమితోపాటు, ముఖ్యంగా ఎస్. కోట మండలం గురించి గౌరవ సభ్యులు ప్రస్తావించడం జరిగింది. అక్కడ వున్న రైతులను ఒప్పించి రెండు వందల ఎకరాలను ప్రైవేట్ భూమిని మాత్రమే తీసుకోవడం జరిగింది. వాళ్ళకు compensation ఇవ్వడంతోపాటు ఆర్.ఆర్ ప్యాకేజి క్రింద భూమి కోల్పోయిన ప్రతి కుటుంబంలోని ఒక వ్యక్తికి ఉద్యోగం ఇచ్చే దానికి కూడా ఒప్పందాలు కుదుర్చుకున్నారు. తరువాత భూమి హక్కులు పొందిన రోజు నుండి ఉద్యోగం ఇచ్చేవరకు ఈ మధ్య కాలంలో ప్రతి కుటుంబానికి ప్రతి నెలకు కనీస వేతనం ఇచ్చే ఒప్పందం కుదుర్చుకున్నారు. అంటే ల్యాండ్ తీసుకున్న నాటి నుండి ఉద్యోగం ఇచ్చేవరకు ప్రతి నెల వేతనాలు ఇచ్చేటట్లు ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈ భూముల్లో ఇళ్ళు కాని, పశు క్షేత్రాలు కాని వున్నచో వాళ్ళకు కొత్తగా ఇళ్ళు కట్టించి ఇవ్వడంతోపాటు పశుక్షేత్రాలకు పరిహారం ఇస్తున్నారు. ఒకవేళ ఇళ్లు అవసరం లేని వారికి రూ.1.50 లక్షలు చొప్పున డబ్బులు కూడా ఇవ్వడం జరుగుతొంది. ఉద్యోగం కూడా అక్కరలేదనే వారికి అదనంగా రూ.3 లక్షలు ఇవ్వడం జరుగుతొంది. ఇది కాకుండా, కంపెనీ తరపున అసైన్డ్ భూములను పోగొట్టుకున్న వారికి ఎకరానికి రూ.2 లక్షల 5 వందల మేరకు విలువ చేసే షేర్లు మరియు ఎకరానికి రూ. 2 లక్షల నగదు కూడా అదనంగా ఇవ్వడం జరుగుతోంది. ఈ విధంగా అక్కడ వున్న రైతులను సంప్రదించి వాళ్ళకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని రకాలుగా సహాయం చేస్తూ, మరొక సంస్థ ఎక్వైర్ చేసుకున్న భూమిలో కూడా సాధ్యమైనంత వరకు ఏపిఐఐసి ఎక్వైర్ చేసి ఇవ్వడం జరుగుతొంది. ఏపిఐఐసి వారు సుమారు 2200 ఎకరాల భూమిని కొన్ని ఏరియాల్లో ఎక్వైర్ చేసి ఇవ్వడం జరిగింది. భూములు కోల్పోయిన రైతులకు ఎకరానికి రూ. 4 లక్షలు చొప్పున ఇచ్చి వారికి గేదెలను ఇవ్వడం కాని, భూములను ఇవ్వడం కాని చేస్తూ అక్కడ వున్న రైతులకు ఇబ్బందులు కలుగకుండా చేయడం జరుగుతుందని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను. రాష్ట్రంలోభారీ ఎత్తున వున్న బాక్సైట్‌ను వినియోగించుకోవలసిన అవసరమున్నది. ప్రపంచ దేశాలతో పోలిస్తే మన దేశం అల్యూమినియం ఉత్పత్తిలో 3 శాతం మాత్రమే ఉత్పత్తి చేస్తోంది. మన దేశంలో బాక్సైట్ నిల్వలు ప్రపంచ దేశాలతో పోలిస్తే 18 శాతం నిల్వలున్నాయి. అల్యూమినియం ఉత్పత్తిలో మన దేశం కూడా ఉత్పత్తిని గణనీయంగా పెంచుకోవాల్సిన అవసరం వున్నది. మన రాష్ట్రానికి ఈ బాక్సైట్ వల్ల దాదాపు 27 వేల కోట్ల రూపాయల పెట్టుబడులు, దాదాపు 20 వేల మందికి ఉద్యోగవకాశాలు రానున్నాయి కాబట్టి దీని మీద ఎటువంటి అపోహలకు అవకాశం

లేకుండా అందరి సహకారం కోరుతూ, రాష్ట్రాభివృద్ధికి అక్కడ వున్న గిరిజనాభివృద్ధికి కూడా సహకరించవలసిందిగా మీ అందరికి మనవి చేస్తున్నాను.

MR. CHAIRMAN: Next Question 76 Mr. Chengal Raidu. వీరభద్రరావు గారూ, మినిస్టర్ గారు చాలా డీటైల్డ్‌గా చెప్పారు. Sarma garu please take your seat. I have given maximum time. There are many more Members to speak.

శ్రీ ఎం.వి.ఎస్. శర్మ: నా ప్రశ్న ఎలా రాలేదు. సప్లమెంటరీ ఇవ్వకపోతే ఎలా?

MR. CHAIRMAN: I am not allowing you. For that matter your name is not there. ఈ రోజు చాలా ప్రశ్నలున్నాయి.

శ్రీ దాడి వీరభద్రరావు: ప్రొటెస్ట్ చేస్తాం సార్. అవకాశం ఇవ్వండి.

(తెలుగు దేశం పార్టీ సభ్యులు ప్రొటెస్ట్ చేయడానికి అవకాశం ఇవ్వమని వెల్ దగ్గరకు వెళ్ళి అంతరాయం కలుగుచేశారు)

మిస్టర్ ఛైర్మన్: Veerabhadra Rao Garu, the measures taken by the Government were given by the Minister in detail. మీరు వెళ్ళి కూర్చొండి. ప్రొటెస్ట్ ఏమి చేస్తారు. అక్కడికి వెళ్లి చెప్పుకుంటారు కదా.

శ్రీ దాడి వీరభద్రరావు: సార్, మంత్రి గారి టైం ఎక్కువ తీసుకోదల్చుకోలేదు. మళ్ళీ ప్రశ్నల జోలికి వెళ్ళడం లేదు. మంత్రిగారు పొల్యూషన్ గురించి అనుకొంటున్నారు. పొల్యూషన్ గురించి కాదు నేను అడిగింది. శారదా నది అనేది అక్కడ పుడుతోంది. పుట్టేటటువంటి ప్రాంతంలో ఖనిజాలను కాని, బాక్సైట్‌ను కాని త్రవ్వే పరిస్థితి వస్తే మొత్తం దాని తాలూకు పుట్టుక అనేదే పోతుంది. అప్పుడు శారదా నది అనేది వుండే పరిస్థితి కనపడదు. దీనిని ఎగ్జామిన్ చేయవలసిందిగా కోరాను. ఈ విషయాన్ని మీ డిపార్ట్‌మెంట్ వాళ్లు కూడా మీ దృష్టికి తీసుకువచ్చి వుండరు. మంత్రిగారు దీనిని సరిగ్గా అర్థం చేసుకోలేదని మరోసారి మంత్రిగారికి తెలియచేస్తున్నాను. అలాగే గిరిజనుల తాలూకు భూములను మినహాయించడం కాకుండా వాళ్ళకు సంబంధించిన భూములను తప్పనిసరిగా సేకరిస్తామని ప్రభుత్వం చెప్పుతోంది. గిరిజనుల తాలూకు భూములను సేకరించడానికి మినహాయింపు ఇవ్వడానికి ప్రభుత్వం ముందుకు రానందుకు నిరసనగా, అదే విధంగా తాడిపూడి రిజర్వాయర్ వల్ల నిర్వాసితులైన భాదితులకు సంబంధించిన భూములకు నష్టపరిహారం ఇవ్వడంలో తీసుకున్న చర్యలకు వ్యతిరేకంగాను, తరువాత గిరిజనుల ఇంట్రెస్ట్‌కు వ్యతిరేకంగా బాక్సైట్ నిర్మాణాన్ని చేపట్టి అక్కడ వున్నటువంటి గిరిజనుల హక్కులను హరించివేసి ప్రైవేట్ వ్యక్తులను ప్రోత్సహిస్తున్న ప్రభుత్వ తీరుకు నిరసనగా తెలుగుదేశం పార్టీ తరపున వాకౌట్ చేస్తున్నాం.

(తెలుగుదేశం పార్టీ సభ్యులు బయటకు వెళ్ళిపోయారు)

మిస్టర్ ఛైర్మన్: నెక్స్ట్ క్వశ్చన్, శ్రీ చంగల్ రాయుడు..

**పోలీసు శాఖలో అవినీతి నిర్మూలన**

ప్రశ్న నెం. 76 (1417)

శ్రీ చంగల్ రాయుడు,

గౌరవనీయులైన హోం శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) హుమాయున్‌నగర్ పోలీసు స్టేషన్ సబ్-ఇన్‌స్పెక్టర్ లంచం తీసుకుంటుండగా ఎసిబి అధికార్లు దాడి చేసి పట్టుకున్న విషయం వాస్తవమేనా?

ఆ) అయితే, ఈ విషయంలో తీసుకున్న చర్య ఏమిటి? పోలీసు శాఖలో సదరు కార్యకలాపాలను అరికట్టడానికి తీసుకుంటున్న ప్రతిపాదిత చర్య ఏమిటి?

**హోం శాఖామాత్యులు (శ్రీ కె. జానా రెడ్డి):**

అ) అవునండి.

ఆ) 29-4-2008 తేదీన సబ్-ఇన్‌స్పెక్టర్‌ను అరెస్టు చేసి రిమాండుకు పంపడమయింది. 30-4-2008 తేదీ గల డి.ఓ.నెం. 1525/ఎల్ అండ్ ఓ/బి2/229/08 ద్వారా హైదరాబాదు పోలీసు కమీషనరు ఆయనను సస్పెండ్ చేశారు. ఈ కేసు విచారణలో వుంది.

మిస్టర్ ఛైర్మన్: సింగిల్ సప్లిమెంటరీ.

శ్రీ చంగల్ రాయుడు: అధ్యక్షా, ఈ ఒక్క స్టేషన్‌లో ఎసిబి దాడి చేసి పట్టుకున్నారన్నది కాదు. విజయనగరంలో ఒక డిఎస్‌పి బ్రీఫ్ కేసు తీసుకుపోతుండగా దొరికినాడు. కడపలో 23 మంది ఎస్‌ఐలు, సీఐలు రెడ్‌హాండెడ్ దొరికితే వాళ్ళు అరెస్ట్ అయినారు. మదనపల్లెలో కోడి పందాల కేసులో అక్కడున్న పోలీసులు అరెస్ట్ అయినారు. ఇదంతా ఒక రెమిడీ. పోలీస్ వ్యవస్థలోనే కొంత మార్పు తీసుకురావాలి. రిక్రూట్‌మెంట్‌లోనే సివిల్‌ను స్టాప్ చేసి బెటాలియన్ పోలీసులను తరువాత ఏపిఎస్పీ పోలీసులను రిక్రూట్‌చేసుకుని 30:30:40 నిష్పత్తిలో సివిల్లోకి కనుక తీసుకురాగలిగితే వారు అడవుల్లో ఎప్పుడూ కష్టపడుతుంటారు కాబట్టి కొంత కాలం ఇక్కడకు వచ్చి సర్వ్ చేయడానికి అవకాశం వుంటుంది కాబట్టి దీని గురించి ఆలోచించాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ఉ. 11.20

MR. CHAIRMAN: Next Question No.77 (1603) by Shri Dachuri Rami Reddy garu.

**మద్యం షాపుల వేలం**

**ప్రశ్న నెంబరు. 77 (1603).** సర్వశ్రీ దాచూరి రామిరెడ్డి, విటపు బాలసుబ్రమణ్యం, ఎం.వి.ఎస్. శర్మ, డా. కె. నాగేశ్వర్.

గౌరవనీయులైన ఆబ్కారీ, మద్య నిషేధం శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారాన్ని తెలియజేస్తారా?

అ) మద్యం దుకాణాల కోసం వేలం పాటలు 2008, జూన్ నెలలో పూర్తయిన విషయం వాస్తవమేనా?

ఆ) వేలంపాట మొత్తాలు గత సంవత్సరాలతో పోల్చగా చాలా ఎక్కువగా వున్న విషయం వాస్తవమేనా?

ఇ) అయితే, ఆ వివరాలు ఏమిటి?

<u>ఆబ్కారీ, మద్య నిషేధం శాఖ మంత్రి గారి తరఫున వాణిజ్య పన్నుల శాఖ మంత్రి గారి సమాధానం (శ్రీ కొణతాల రామకృష్ణ).</u>

అ) అవునండి. (9) ఎ4 దుకాణాలు మినహా.

ఆ) అవునండి.

ఇ) (6596) ఎ4 దుకాణాలు ప్రకటించడమయింది. అందులో 2008,జూన్ చివరి నాటికి (6587) ఎ4 దుకాణాలను వేలం వేయడమయింది. (9) ఎ4 దుకాణాలు మిగిలివున్నాయి.

2006-08 సంవత్సరానికి కౌలు మొత్తం రూ. 1647.70 కోట్లు.

2008-10 సంవత్సరానికి వేలం ద్వారా కౌలు మొత్తం రూ. 3182.04 కోట్లుగా ఖరారు చేయడమయింది.

* * *

శ్రీ దాచూరి రామిరెడ్డి: అధ్యక్షా, ప్రభుత్వం ఒకవైపున మద్యపాన నిషేదాన్ని దశల వారిగా అమలు చేస్తామని, త్రాగుడు తగ్గిస్తామని ఒకవైపు చెబుతూ, ఆరోగ్యశ్రీ పథకం కొరకు ఎక్కువ మొత్తాన్ని ఖర్చుపెడుతూ, ప్రజల ఆరోగ్యాన్ని చెడగొట్టేటటువంటి పద్ధతుల్లో ఆదాయాన్ని పెంచేటట్లు, రెండు సంవత్సరాల్లో రూ. 1647.00 కోట్ల నుండి రూ. 3122.00 కోట్లకు పెరిగిదంటే, దీన్ని తగ్గించే మార్గాలను అన్వేషించకుండా, ప్రభుత్వం ఆదాయాన్ని పెంచే మార్గాలపై దృష్టి పెట్టిందంటే, మద్య పాన నిషేదానికి బదులుగా మద్య పానాన్ని ప్రజల్లో ప్రొత్సహించేటట్టుగా వుంది. ఈ మద్య పానాన్ని ప్రొత్సహించే విధంగా గాకుండా, తగ్గించే విధంగా ఏమైనా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందా, వివరించవలసిందిగా మీ ద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ విటపు బాలసుబ్రమణ్యం: అధ్యక్షా, మద్య పాన నిషేద శాఖకు బదులుగా మద్యపాన ప్రోత్సాహ శాఖగా ఈ శాఖకు పేరు మార్చినట్లైతే బాగుంటుందని అనుకుంటున్నాను. ఈమధ్య, మన రాష్ట్రంలో జరిగినటువంటి చర్చా గోష్ఠుల్లో, బాల కార్మికులకు సంబందించి తల్లిదండ్రులిద్దరి వద్ద కాకుండా, ఒంటరిగా వున్నటువంటి పిల్లలు ఎక్కువగా వున్న రాష్ట్రంగా మన ఆంధ్ర ప్రదేశ్ గుర్తింపుకు వచ్చింది. ఈ నేపథ్యంలో తల్లిదండ్రులిద్దరు పిల్లలతో లేకపోవడానికి గల కారణాలను అన్వేషిస్తే, 82% వాళ్లింట్లో భర్త త్రాగుడుకు బానిసై, భార్యను వదలివేసి దూరంగా పోవడమే కారణమని తేలింది. అట్లాగే బాల కార్మిక పాఠశాలలకు ఎక్కడకు వెళ్లినా, ఎందుకు బాలకార్మికులైనారంటే, ప్రధానమైన సమస్యగా 71% మద్య పానంపై వచ్చింది. రోడ్డు ప్రమాదాల్లోని పరిస్థితి కూడా అంతే. గృహ హింసకు సంబంధించిన అంశానైతే చెప్పనక్కర్లేదు. ఈ మద్యాన్ని గురించి మాట్లాడి, మద్యం త్రాగొద్దని ఒక పుస్తకం వ్రాసినందుకుగానూ, ఆ పుస్తకం నిషేధింపుకు గురైనటువంటి వ్యక్తిని నేను. 1991-92 సంవత్సరంలో మొత్తం భారత దేశంలో ఒకసారి బ్రిటీష్‌వాళ్లు 'మాలపల్లి' అనే పుస్తకాన్ని నిషేదించారు. ఎమర్జెన్సీలో 'మరిచిక' అనే పుస్తకాన్ని నిషేదించారు. ఆ తరువాత 1992వ సంవత్సరంలో 'తెలుగు వెలుగు' అనే పుస్తకాన్ని నిషేదించారు. ఇంత బాధకరమైనటువంటి పరిస్థితి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వుంటే, మద్య పాన నిషేద శాఖ, so called మద్య పాన నిషేద శాఖ, మద్యానికి, ఈ సామాజిక సమస్యలకు మధ్య వున్న సంబంధాన్ని గమనంలో పెట్టుకుని, దీనిని నియంత్రించే

పద్ధతిలో ఏమన్నా వ్యవహారిస్తారా? ఇంత రెండింతలు కావడానికి గల ప్రధానమైన కారణం, రాబోయే ఎన్నికలను దృష్టిలో పెట్టుకునేనేమో అనిపిస్తుంది. వచ్చేది ఎన్నికల కాలం కాబట్టి ఎంతైనా వేలంపాట పాడొచ్చు. వేలం పాట పాడినట్లైతే గిట్టుబాటవుతుందేనేటటువంటిదాన్ని ప్రభుత్వం ప్రోత్సహించి, ఈ సంవత్సరం ఇంకా వున్నదాన్ని రెండింతలు, మూడింతలు చేసినటువంటి పరిస్థితి వస్తే, ఈ శాఖకు అర్థమేముందని మీ ద్వారా నేను ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తున్నాను. మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరేదేమిటంటే, ఈ మద్య పాన నిషేధ శాఖగా పేరు పెట్టుకున్న ప్రభుత్వం, ఈ ఇతర ఇష్యూస్‌ను సోషలిస్ట్‌గాని, దీన్ని దృష్టిలో పెట్టుకుని, మద్యానికి సంబంధించిన పాలసీని పెట్టుకుంటున్నారా? లేకపోతే కేవలం ప్రభుత్వం డబ్బు పెంచుకునే పాలసీ వైపు నుంచే ప్రయత్నం చేస్తున్నారా? ఇటువంటి సమావేశాలు జరిగినప్పుడల్లా, ఈ సంవత్సరానికి ఇంత డబ్బు అయింది. వచ్చే సంవత్సరానికి ప్రభుత్వానికి ఎంత ఆదాయం చేస్తారు. ఈ వేలం పాట ఇంత పాడింది. వచ్చే సంవత్సరం ఎంత వేలం పాట పాడిస్తారు అనే వైపు నుంచే ఈ శాఖ పనిచేస్తుంది తప్ప, సోషలిస్టులను పట్టించుకోలేకపోవడం వలన ఈ రోజు భారత దేశంలో అతి ఎక్కువ త్రాగుబోతులున్నటువంటి రాష్ట్రం క్రింద ఆంధ్రప్రదేశ్ తీర్చిదిద్దబడింది. ఆ లెక్కలు కూడా ప్రభుత్వం దృష్టికి వచ్చిందని అనుకుంటున్నాను. ప్రభుత్వ పాలసీ ఏమిటో వివరించవలసిందిగా నేను మీ ద్వారా గౌరవ మంత్రి గారిని అడుగుతున్నాను.

డా. కె. నాగేశ్వర్: అధ్యక్షా, నా పేరు ప్రశ్నలో లేదు కాని, జవాబులో చూడండి. నా పేరు వున్నది. కావాలంటే రికార్డు తెప్పించి పరిశీలించండి. మాట్లాడే అవకాశం లేకుంటే ఎట్లా. అది నా తప్పు కాదు కదా?

MR. CHAIRMAN: I am not allowing. Please take your seat. Don't argue with me. Now, the time is already 11.30 A.M. Hon'ble Minister has to answer. నేను చూశానండి. లిస్టులో మీ పేరు లేదు. దయచేసి కూర్చొండి.

(అంతరాయం)

శ్రీ కొణతాల రామకృష్ణ: అధ్యక్షా, చాలా సంతోషంగా వుంది. సభలో త్రాగని వాళ్లు ఎక్కువగా వున్నందుకు. (సభలో నవ్వులు) మన దగ్గర త్రాగని వాళ్లు ఎక్కువగా వున్నారని చెప్పడం కన్న, అసలు ఇక్కడ త్రాగని వాళ్లు ఎవరూ లేరని చెప్పడానికి ఇంకా సంతోషించాల్సిన సమయం గురించి మనం ముందుగా ఆలోచించాలి. అప్పుడే మనం సామాజిక న్యాయం చేయగల్గినవారమౌతాము. తప్పని సరిగా ఇది సామాజిక సమస్యే. ఇక రకంగా చెప్పాలంటే ఇది సామాజిక రుగ్మత. ఇప్పుడే పెద్దలు, శ్రీ దాచూరి రామి రెడ్డి గారు, శ్రీ విటపు బాలసుబ్రమణ్యం గారు వారి అభిప్రాయాలను, ఆవేదనను వెలిబుచ్చారు. వారు చెప్పినటువంటిది నూటికి నూరుపాళ్లు వాస్తవమే. ఎందుకంటే రాష్ట్రంలో చాలా కుటుంబాలు త్రాగుడు వ్యసనానికి లోనై, సామాజికంగా చాలా ఇబ్బందులు పడి, కొన్ని కుటుంబాలు రోడ్డున పడి, చాలా మంది చనిపోతున్న పరిస్థితులున్నాయి. ఇవన్నీ కూడా దృష్టిలో పెట్టుకుని, గత ప్రభుత్వ అనుభవాలను కూడా దృష్టిలో పెట్టుకుని, గత ప్రభుత్వం ఈ నిషేధాన్ని రాష్ట్రంలో పెట్టాలని నిర్ణయించి ఆనాడు, స్వర్గీయ యన్.టి. రామారావు గారు ముఖ్యమంత్రిగా పనిచేసిన రోజుల్లో పెట్టి, వారు పూర్తి స్థాయిలో నిషేధాన్ని తీసుకురావడం జరిగింది. దురదృష్టవశాత్తు, తరువాత వచ్చినటువంటి ప్రభుత్వం, ప్రభుత్వం అంటే ప్రభుత్వమైతే మారలేదు గాని, నాయకుడు మారారు. తరువాత వచ్చినటువంటి వారు ఇక్కడే కాదు, సంపూర్ణ మద్య నిషేదం రాష్ట్రంలోనే కాకుండా దేశవ్యాప్తంగా అమలు చేస్తామని చెప్పి, జాతి పిత మహాత్మాగాంధీ గారి మీద ప్రమాణం చేసి వారు ప్రమాణస్వీకారం చేసిన రోజునే ప్రకటించారు. దురదృష్టవశాత్తు, తరువాత ఆరు మాసాలకే సంపూర్ణ మద్య నిషేదం మాట ఎట్లా వున్నా, దేశ వ్యాప్తంగా అమలు చేస్తామనేమాట ఎట్లా వున్నా ఈ రాష్ట్రంలో పూర్తి స్థాయిలో మద్యాన్ని విచ్చలవిడిగా పోలీస్ స్టేషన్లలో కూడా అమ్మించే పరిస్థితి ఏర్పడింది. దాని వల్ల సరైనటువంటి సమయంలో,

సరైనటువంటి నిర్ణయం తీసుకున్నారని చెప్పి అప్పుడు పొగిడినటువంటి మేధావులు కూడా వున్నారు. కానీ, ఈరోజున మేము వాటిని దృష్టిలో పెట్టుకుని, ఒకేసారి నిషేధించడమనేది చట్టాల ద్వారా సాధ్యపడే విషయం కాదు. ఇది రుగ్మత కాబట్టి దీన్ని సామాజికంగా, వ్యక్తిగతంగా మార్పు తీసుకురావల్సినటువంటి అవసరముందని గమనించే ప్రాక్టికంగా, దశల వారిగా మద్య నిషేధాన్ని తగ్గించేటటువంటి కార్యక్రమాల్ని ప్రభుత్వం, కాంగ్రేసు పార్టీ ఎన్నికల మానిఫెస్టోలో కూడా పెట్టుకోవడం వాస్తవమని సభ దృష్టికి మీ ద్వారా తీసుకువస్తున్నాను. అమలు విషయానికొస్తే, గత 2003-04సంవత్సరంలో చూస్తే, 7118 దుకాణాలుంటే వాటిని 6590 దుకాణాలకు తగ్గించడం జరిగింది. అదే విధంగా బార్ల సంఖ్య రాష్ట్రంలో 1418 వుంటే, వాటిని 1335 దుకాణాలకు తగ్గించడమైనది. ఆదాయం పెరగడం విషయంలో కూడా, కేవలం త్రాగడాన్ని ప్రోత్సహించడమేనే విధంగానే టార్గెట్స్ పెట్టాలనే ఆలోచన కాదు. ఈ అప్‌సెట్ ప్రైస్ కూడా మేము 50% కంటే ఎక్కువ చేయడానికి కారణం, ఒక విధంగా, రేటు పెంచినట్లైతే త్రాగడం తగ్గుతుందనే ఆలోచనతో దీన్ని డిస్‌క్రైజ్ చేయాలనే ఉద్దేశంతో, మీరు కూడా చూస్తుంటారు, ఏమిటంటే, ప్రతి సంవత్సరం సిగరేట్స్ విషయంలో 'consumption of cigarette is injurious to health' అని పెడతారు. అట్లాగే ప్రతి యేడాది సిగరేట్స్‌పై ట్యాక్స్‌లు కూడా విపరీతంగా పెంచి, వాటిపై చర్య తీసుకుంటుంటారు. అదే విధంగా ఈ విధంగానైనా ధరలు పెంచడం ద్వారా నైనా సరే, ప్రజలు త్రాగుడు వ్యసనం నుండి ఉపశమనం పొందుతారన్న ఆలోచనతో అటువంటి చర్యలు తీసుకుంటున్నాం కానీ, ఇది ప్రపోర్షనేట్‌గా చూస్తే, వాల్యుమ్స్ ఎంత పెరిగాయో, ఆ రకంగా మన ఆబ్కారి రెవిన్యూ లేదు. వాల్యుమ్స్ అయితే 70% ఈ మధ్య కాలంలో పెరగడం జరిగింది. కానీ, రెవిన్యూ అంతకంటే ఎక్కువ శాతం పెరిగిందని సభ్యులు అన్నది కూడా వాస్తవమే. ఎందుకంటే దీనిలో అప్‌సెట్ ప్రైస్, లీజ్, రెంటల్స్ ఇవన్నీ కూడా పెంచడం వల్ల ఇటువంటి కార్యక్రమం జరిగింది. ఇదే కాకుండా ప్రభుత్వం దీనిపై అదనంగా ఒక శాతం ఆరోగ్య సెస్‌ను కూడా విధించి, దీనిపై సుమారు రూ. 40.00 నుండి రూ. 50.00 కోట్లు చిన్న పిల్లల హార్ట్ ఆపరేషన్లకు అవసరమయ్యే విధంగా ట్రస్టుకు ఇచ్చేటటువంటి కార్యక్రమం కూడా జరిపిస్తున్నాం. అన్ని రకాలుగా కూడా, డిస్‌కరైజ్ చేయాలనే ఆలోచనతో, రాష్ట్ర వ్యాప్తంగా ఒక కమిటిని కూడా ఏర్పాటు చేసుకుని ప్రచారం చేయించడానికి బడ్జెట్‌లో పది కోట్ల రూపాయలను కేటాయించడం జరిగింది. మన మందరం కూడా పార్టీలకతీతంగా కలిసి, ఇటువంటి కార్యక్రమాన్ని, సామాజికంగా మార్పు తీసుకురావలెననే విధంగా ప్రయత్నం చేయాల్సి వుంటుంది.పెద్దలు, శ్రీ విటపు బాలసుబ్రమణ్యం గారు చెబుతూ, నిషేధంపై తాను వ్రాసిన పుస్తకాన్ని నిషేధించినారని చెప్పారు. దురదృష్టమేమిటంటే, అటువంటి పుస్తకాలు వ్రాసినటువంటివారిని ఎంకరేజ్ చేయాల్సి వుంటుంది. ఎక్కడ వీలైతే అక్కడ, ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా గాని, ప్రింట్ మీడియా గాని, నిషేధం గురించి ప్రజాప్రతినిదులు గాని, త్రాగుడు వ్యసనాన్ని అరికట్టడానికి కావల్సినటువంటి విధంగా అందరు సహకరించాలని మీ ద్వారా సభకు తెలియజేస్తున్నాను. ముఖ్యంగా ప్రజాప్రతినిధులపై ఇంకా బాధ్యత ఎక్కువగా వుంటుంది. ఇప్పుడే మన గౌరవ సభ్యులు, డా. కె. నాగేశ్వర్ గారు మాట్లాడుతూ, నేను వ్యసనం లేనటువంటి వ్యక్తిని, నాకు మాట్లాడడానికి అవకాశం ఇవ్వాలని, ఈ రోజు కూడా వారికవకాశం ఇవ్వకపోయినా, వ్యసనం లేనటువంటి వ్యక్తే సమాధానం చెబుతున్నాడు కాబట్టి ఏ ఇబ్బంది లేకుండా మేమందరం కూడా ఒకే క్యాటగిరికి చెందినటువంటి వ్యక్తులం. అదే విధంగా అందరం కూడా అదే ఆలోచనతో ఆ అకేషన్‌కు రైజ్ అయ్యే కార్యక్రమం జరిగితే, ప్రజాప్రతినిధులు సమాజంలో ఒక రోల్ మాడల్స్‌లో వున్నప్పుడు, మనం, సమాజంలో వున్నటువంటి ఇతర వ్యక్తులు కూడా ఒక రకంగా ఆ త్రాగుడు వ్యసనాన్ని మార్పించేటటువంటి అవకాశం చేయగల్గుతాం కాబట్టి ఇటువంటి చర్యలు ఈ ప్రభుత్వం చే పడుతుందని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

ఉ. 11.30

శ్రీ దాచూరి రామి రెడ్డి : మనమందరం ప్రమాణం చేద్దాం.

శ్రీ ఎమ్.వి.ఎస్. శర్మ : మా సప్లిమెంటరీ ఒకటి. ప్రభుత్వం మద్యపాన నిషేధం పట్ల ఆచరణలో చూపించడానికి వీలుగా వారి నాయకత్వంలో బెల్టు షాపులకు వ్యతిరేకంగా గ్రామాలలో శాసన మండలి సభ్యులతో ఒక 15 రోజులు గాని, నెల గాని ప్రచారోద్యమం తీసుకుంటారా?

డా. కె. నాగేశ్వర్ : అధ్యక్షా. రిప్లైలో నా పేరుంది అధ్యక్షా.

MR. CHAIRMAN : No mike for Mr. Nageswar. You are obstructing the proceedings. Kindly resume your seat.

( డా కె. నాగేశ్వర్ నుంచి అంతరాయం )

I told you to resume your seat. Your name is not there. Minister garu, you kindly give your answer.

శ్రీ కొణతాల రామకృష్ణ : అధ్యక్షా, ఎక్కడైతే అనధికారికంగా మద్యం అమ్మకాలు జరుగుతున్నాయో అవి ప్రభుత్వం నోటీసుకు వచ్చిన వెంటనే కఠినమైన చర్యలు తీసుకోవడమే కాకుండా, సుమారు ఇప్పటి వరకు 3,500 క్రిమినల్ కేసులు పెట్టడం, 3,590 మందిని అరెస్టు చేయడం జరిగింది. ఎన్‌ఫోర్స్‌మెంట్ విషయంలో కఠినంగా అన్ని విధాలుగా ఒక ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీని పెట్టుకుని, ఇలిసిట్ లిక్కర్ గాని, అనాథరైస్డ్ సేల్ ఎక్కడైతే జరుగుతోందో వాటి మీద చర్య తీసుకోవడం జరుగుతోంది. సభ్యులకు ఎక్కడైనా ఇటువంటి ఇన్ఫర్మేషన్ వుంటే తెలియజేస్తే తప్పనిసరిగా వారి మీద చర్యలు తీసుకుంటాము. వారి మీద కేసులు పెట్టి , అటువంటి షాపులను రద్దు చేసే ప్రయత్నం చేస్తాము.

డా కె. నాగేశ్వర్ : అధ్యక్షా, మద్యాన్ని నిరుత్సాహ పరుస్తామని ప్రభుత్వం చెబుతోంది కనుక వారంలో రెండు లేక మూడు రోజులు డ్రై డేస్ గా ప్రకటిస్తారా? ఆ రెండు రోజులూ రాష్ట్రంలో ఎక్కడా మందుల షాపులు ఓపెన్ కావు. రెండవది, ఆసుపత్రులకు, ఆరాధనా స్థలాలకు, నివాస కాలనీలకు దగ్గరలో మద్యం షాపులు ఉండకూడదు. ఇది నిబంధనలు చెబుతున్నాయి. కిలోమీటరు దూరంలో బడి వుంటేనే పిల్లలు ఎక్కువ మంది చేరుతారు. కిలోమీటరు దూరంలో మద్యం షాపు వుంటే ఎక్కువ మంది తాగుతారు. అందువల్ల, స్కూల్సు, ఆరాధనాస్థలాలు, పిల్లల పార్కులకు, నివాస స్థలాలకు దూరంగా మద్యపానం దుకాణాలు పెడతారా?

శ్రీ కొణతాల రామకృష్ణ : అధ్యక్షా, గౌరవ సభ్యులు నాగేశ్వర్ గారు ఏదైతే సూచించారో దానిని తప్పనిసరిగా పరిశీలిస్తాము. డ్రై డే నిబంధనలు మన వద్ద ఇంకా లేవు. తప్పనిసరిగా సీరియస్‌గా పరిశీలిస్తాము. దీని సాధ్యాసాధ్యాలు కూడా పరిశీలించాల్సిన అవసరం వుంది. ఏదో మనం డ్రై డే పెట్టుకుని పక్క రాష్ట్ర సరిహద్దుల నుంచి లక్షలాది బాటిల్సు వచ్చే పరిస్థితి – ఇవన్నీ గతంలో ప్రొహిబిషన్ వున్నప్పుడు చూశాము. దీని వల్ల ప్రభుత్వం గాని, ప్రజలు గాని ఎవరూ లాభపడలేదు. కొందరికి దీనివల్ల అన్‌డ్యూ ఎన్‌రిచ్‌మెంట్ కలిగింది. వాళ్లు కోటీశ్వరులయ్యారు తప్పితే, ప్రజలు, ప్రభుత్వం నాశనం అయిపోయారు. వారు చేసింది మంచి సూచన. సాధ్యాసాధ్యాలు పరిశీలించి తగు చర్యలు తీసుకుంటాము. స్కూల్సు, దేవాలయాలు, నివాస ప్రాంతాల వద్ద పెట్ట కూడదన్నారు, ఇప్పటికే ఆ నిబంధన వుంది. వాటిని వయోలెట్ చేసే పరిస్థితి ఎక్కడ వున్నా తగు చర్యలు తప్పనిసరిగా తీసుకుంటాము.

## ఆయుర్వేద, హోమియోపతి, యునాని వైద్య కళాశాలల స్థాపన

ప్రశ్న నెం. 78 (1469)

శ్రీ కె.ఆర్. అమోస్ :

గౌరవనీయులైన వైద్యవిధాన పరిషత్, ఆసుపత్రి సర్వీసుల శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ. రాష్ట్రంలో కావలసినన్ని ఆయుర్వేద, హోమియోపతి, యునాని వైద్య కళాశాలలు లేని విషయం వాస్తవమేనా;

ఆ. రాష్ట్రంలో పైన తెలిపిన కళాశాలల కొరత కారణంగా వైద్య విద్యను అభ్యసించేందుకు సుమారు 3,500 మంది విద్యార్థులు మన రాష్ట్రం నుండి పొరుగు రాష్ట్రాలకు వెడుతున్న విషయం కూడా వాస్తవమేనా;

ఇ. అయినట్లయితే, పెరుగుతున్న డిమాండును దృష్టిలో ఉంచుకుని క్రొత్త వైద్య కళాశాలలను ఏర్పాటు చేసే ఏదేని ప్రతిపాదన వుందా?

ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి (శ్రీ వనమా వెంకటేశ్వర రావు) :

అ. అవునండీ.

ఆ. అవునండీ. వైద్య విద్య నభ్యసించడానికి కొందరు విద్యార్థులు పొరుగు రాష్ట్రాలకు వెడుతున్నట్లున్నారు.

ఇ. అవునండీ. 19 క్రొత్త కళాశాలలను ప్రారంభించే ప్రతిపాదన ప్రభుత్వ పరిశీలనలో వుంది.

శ్రీ కె.ఆర్. అమోస్: అధ్యక్షా, మీ ద్వారా మంత్రి గారిని కోరేది, 19 కాలేజీలు ఓపెన్ చేయడానికి కన్సిడరేషన్‌లో వుందని అన్నారు. ఎప్పటిలోగా వాటిని ఓపెన్ చేస్తారు? వీటిలో పోస్టు గ్రాడ్యుయేషను కూడా ఇంట్రడ్యూస్ చేసి ఆయుర్వేదాన్ని, యునానీని, హోమియోపతిని ఇంకా ఎంకరేజ్ చేయడానికి చర్యలు తీసుకుంటారా?

శ్రీ వనమా వెంకటేశ్వర రావు : అధ్యక్షా, వాస్తవానికి గతంలో ఈ ఆయుష్‌ను సరిగ్గా పట్టించుకోలేదు. ఈ ప్రభుత్వం వచ్చాక గౌ. ముఖ్యమంత్రి గారు ప్రత్యేకంగా వైద్య రంగంలో అలోపతితోబాటు ఆయుర్వేదం, యునాని, హోమియోపతికి ప్రాధాన్యతనిచ్చి యోగ వైద్య విధాన పరిషత్తు, ఈ ఆసుపత్రులతోబాటు, కళాశాలలు కూడా నెలకొల్పాలనే ఉద్దేశ్యంతో ఈ ప్రభుత్వం ముందుకు వచ్చింది. దానిలో భాగంగానే 19 కళాశాలలను ఏర్పాటు చేసే ప్రయత్నం చేస్తున్నాం . దానిలో ఆయుర్వేద కళాశాలలు 11, హోమియో కళాశాలలు 6, యునాని 2, మొత్తం 19 కళాశాలలు. ఇప్పటికే 3 కళాశాలలకు అనుమతిని ఇవ్వడం జరిగింది. వాగేశ్వరీ ఆయుర్వేదిక్ కళాశాల, కరీంనగర్‌కు 50 సీట్లు; మహారాజ హోమియో కళాశాల, విజయనగరానికి 50 సీట్లు; నారాయణ నేచురోపతి కళాశాల,

నెల్లూరుకు 50 సీట్లు; ఈ మూడింటికీ అనుమతివ్వడం జరిగింది. మిగతా 16 కళాశాలలకూ ఎన్ఓసీలు ఇవ్వడం జరిగింది. త్వరలోనే ఢిల్లీ నుంచి అనుమతి వచ్చాక సీట్ల సంఖ్య పెంచి అనుమతివ్వడం జరుగుతుంది.

**ఉర్దూ మాధ్యమం పాఠశాలలలో ఖాళీ పోస్టులు**

ప్రశ్న నెం . 79 (1831)

శ్రీ పోచిం రెడ్డి సుబ్బా రెడ్డి :

గౌరవనీయులైన పాఠశాల విద్యాశాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ. లోగడ డి.ఎస్.సి.లో ఉర్దూ మీడియం పాఠశాలల్లో భర్తీ చేసిన ఉపాధ్యాయ పోస్టుల కేటగిరీ వారీ వివరాలేమిటి;

ఆ. ఖాళీ పోస్టులన్నింటినీ ప్రకటించి, భర్తీ చేయడమైందా;

ఇ. ఈ తేదీ నాటికి ఖాళీగా వున్న ఉపాధ్యాయ పోస్టుల కేటగిరీ వారీ, మీడియం వారీ వివరాలేమిటి;

ఈ. ఆ ఖాళీ పోస్టులను డి.ఎస్.సి.ని నిర్వహించడం ద్వారా భర్తీ చేయాలన్న ప్రతిపాదన ఏదైనా వున్నదా?

పాఠశాల విద్యాశాఖ మంత్రి (శ్రీ సి. దామోదర రాజనరసింహ) :

అ. స్కూలు అసిస్టెంట్లు – 40
ఎస్.జి.టి.లు – 234
లాంగ్వేజి పండిట్లు (ఉర్దూ) - 8
పి.ఇ.టి. (ఉర్దూ) – 0

ఆ. ఖాళీ పోస్టులన్నింటినీ ప్రకటించడ మయింది. అయితే, ఆయా కేటగిరీలలో అర్హులైన అభ్యర్థులు లభ్యంగా లేనందువల్ల వాటిని భర్తీ చేయలేదు.

ఇ. స్కూలు అసిస్టెంట్లు – 59
ఎస్.జి.టి.లు - 435
లాంగ్వేజి పండిట్లు - 34
పి.ఇ.టి. – 9

ఈ. అవునండీ.

ఉ. 11.40

శ్రీ పోచిరెడ్డి సుబ్బారెడ్డి : అధ్యక్షా, కడప జిల్లా నుండి ప్రత్యేకంగా ఉర్దూ అప్‌గ్రేడైన స్కూల్ గురించి చెప్పడం జరిగింది. అప్‌గ్రేడైన స్కూల్ పోస్టులు మంజూరు చేసే అవకాశం ఉందా? సర్వశిక్షా అభయాన్ ద్వారా 40 వేల పోస్టులు వచ్చాయి 25శాతం దానికి డబ్బు కేటాయించకపోవడం వల్ల పోస్టులు ఫిలప్ కాలేదని తెలిసింది. అందులో ఉర్దూ పోస్టులెన్ని? డి.ఎస్.సి 2008ని ప్రకటిస్తామని అన్నారు. అందులో ఉర్దూ పోస్టులు ఎన్ని అలాట్ అయ్యాయి. పి.ఇ.టి.లకు సంబంధించి, ఒక రిప్రజంటేషన్ విద్యా మంత్రి గార్కి, ముఖ్యమంత్రి గార్కి ఇవ్వడం జరిగింది. ముస్లీం మహిళలు పి.ఇ.టి. పోస్టుల్లో ఉండరు. కాబట్టి, ఆ పోస్టులను పురుషులు (జనరల్) ద్వారా భర్తీ చేసే ఆలోచన ఉందా?

శ్రీ సి. దామోదర్ రాజనర్సింహ : అధ్యక్షా, గౌరవ సభ్యులు ఈ డి.ఎస్.సి.లో మైనారిటీలకు ప్రత్యేకంగా ఉర్దూ ల్యాంగ్వేజ్‌కి సంబంధించి డీ రిజర్వ్ ప్రక్రియ ద్వారా ఈపోస్టులు ఫిలప్ చేయాలనే ప్రశ్నకు సమాధానం ఇవ్వడం జరిగింది. ఇంకా కొన్ని పోస్టులను ఎస్.జీ.టి. ద్వారా ఫిలప్ చేయాలి. ఆ విషయం ట్రి బ్యునల్ ఆర్డరు వెకేట్ అయిన తర్వాత నిర్ణయం తీసుకొంటాము. సర్వ శిక్షా అభయాన్ ద్వారా భర్తీ చేయాల్సిన 39వేల పైచిలుకు పోస్టులన్నది, వచ్చే డి.ఎస్.సి.లో ఉర్దూ టీచెర్ల పోస్టుల సంఖ్య ఎంత ఉంటుందన్న సమాచారం నా దగ్గర లేదు. తరువాత గౌరవ సభ్యునికి తెలియజేస్తాను. త్వరలో 2008 డి.ఎస్.సి.ని పిలవబోతున్నాము. సుబ్బారెడ్డి గారు పి.ఇ.టి. నా, ఫిజికల్ డైరెక్టరా అన్న అంశం ఉంది. ముస్లీం మహిళలు పి.ఇ.టి. పోస్టుల్లో ఉండరు. కాబట్టి, జనరల్ క్యాటగిరిగా చేయాలని వారు సూచించారు. ఈ సమాచారాన్ని కూడా సభ్యునికి తెలియజేస్తాను. సర్వశిక్షా అభయాన్ ద్వారా డి.ఎస్.సి.సి. కి సంబంధించి స్కూల్ అసిస్టెంట్స్, ఎస్.జి.టి., ల్యాంగ్ వేజ్ పండిట్స్, పి.ఇ.టి., ఫిజికల్ డైరెక్టర్ ప్రభుత్వ పరిశీలనలో ఉంది. త్వరలోనే డి.ఎస్.సి.సి. ప్రకటించబోతున్నామని తెలియజేస్తున్నాను.

MR. CHAIRMAN : **Next Question No. 80 (1908) :** Mr. M. Manikya Rao is not there. It is deemed to have been answered.

Q. No. 80 (1908) Sri Mulkud Manik Rao

**VACANT POSTS OF DOCTORS IN CIVIL HOSPITAL, TANDUR**

Will the Minister for Vaidya Vidhana Parishad and Hospital Services be pleased to state:

a) Whether it is a fact that a District Civil Hospital is functioning at Tandur in Ranga Reddy District;

b) The number of Assistant Civil Surgeon Posts sanctioned and filled up therein; and

c) The proposal to be taken to fill up the vacant posts which are vacant for the past few years?

MINISTER FOR VAIDYA VIDHANA PARISHAD AND HOSPITAL SERVICES (SRI VANAMA VENKATESHWARA RAO)

a) Yes Sir.

b) Sanctioned - 15, filled -9, Vacant - 6.

c) All possible efforts will be made to fill up the remaining posts of Civil Assistant Surgeon at District Hospital, Tandur, R.R. District in the ensuring Civil Assistant Surgeon Specialists Recruitment.

## స్వల్ప వ్యవధి ప్రశ్నలు

స్వల్ప వ్యవధి ప్రశ్న నెం. 80-ఏ.
శ్రీ వాసిరెడ్డి వరద రామారావు

గౌరవనీయులైన భారీ, మధ్యతరహా సాగునీటి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియ జేస్తారా :

అ) పినాపంకి, రాజేరు, నందగం, రమణ అగ్రహారం, తెర్లం మీదుగ తోటపల్లి రిజర్వాయరు నుండి లావేరు వరకు క్రొత్త కాలువను నిర్మిస్తున్న విషయం వాస్తవమేనా :

ఆ) అయితే, ఎప్పటిలోగా దీనిని పూర్తి చేయడమౌతుంది.

ఇ) పినకంపి, రాజేరు ప్రాంతాలకు త్రాగు, సాగునీటిని అందిస్తున్న పరాడి ఆయకట్టు పథకం క్రింద పాల్‌దేర్ కాలువను మూసివేసిన విషయం వాస్తవమేనా :

ఈ) తోటపల్లి క్రొత్త కాలువ క్రింద పై ఆయకట్టు ప్రాంతంను చేర్చే ప్రతిపాదన ఏదైనా వుందా?

**భారీ, మధ్యతరహా సాగునీటి శాఖ మంత్రి (శ్రీ పొన్నాల లక్ష్మయ్య )**

అ) అవునండి.
ఆ) 2009, మే నాటికి పూర్తి చేయడమవుతుంది.
ఇ) లేదండి.
ఈ) లేదండి.

★★★

శ్రీ వాసిరెడ్డి వరద రామారావు: అధ్యక్షా, పాల్‌దేరు ఛానల్ అబాన్‌డెంట్ కాలేదని మంత్రి గారు అన్నారు. దిగువతోటపల్లి ఛానల్ వస్తుంది. పాల్దేర్ ఛానల్ క్రింద ఉన్న ఆయకట్టుని, తోటపల్లి ఆయకట్టు క్రింద కలపమని కోరుతున్నాము. మీరు స్ట్రక్చర్స్ కడతామని అంటున్నారు. వీటి వల్ల ఫలితాలు ఉండదు. మళ్లీ ఈ భూములు ఎండిపోతాయి. కాబట్టి, పాల్దేర్ ఛానల్ క్రింద ఉన్న ఆయకట్టుని తోటపల్లి ఆయకట్టు క్రింద కలపమని కోరుతున్నాము.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : అధ్యక్షా, పాల్‌దేరు ఛానల్ క్రింద వెట్ ఏరియాకి అస్యూర్డ్ వాటర్ ఉంది. తోటపల్లి ఇరిగేటెడ్ డ్రై క్రాప్ క్రింద ఉంది. ఒకవేళ అభ్యంతరం లేకపోతే, ఈ స్ట్రక్చర్స్ నిర్మాణంతో కాకుండా తోటపల్లి ప్రధాన

కాలువ ద్వారా వారు అడుగుతున్నట్లు ఈ 1100 ఎకరాలకు నీరు ఇవ్వడానికి పూర్తి స్థాయిలో సర్వే చేయించి తీసు కొనే విధంగా చర్యలు తీసుకొంటాము.

శ్రీ వాసిరెడ్డి వరద రామారావు: ఎంత ఆయకట్టు ఉందో అంత ఆయకట్టుని దీంట్లో చేర్చాలని కోరుతున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : ఉన్నది మాత్రమే కాకుండా, ఇంకా అదనపు ఏరియాని కూడా మీరు చేర్చాలని అంటున్నారు. ఈ అదనపు ఎరియాని కూడా మేము సర్వే ద్వారా పరిశీలించిన తరువాత చెవుతాము.

**311వ నియమం క్రింద సభ దృష్టికి తేబడిన అంశములు**

**1. గ్రంథాలయాల ఆధునికీకరణ గురించి (అనుబంధం)**

MR. CHAIRMAN : Matters under Rule 311.

శ్రీ బి. కమలాకరరావు : అధ్యక్షా, అన్ని ఆలయాలకంటే గ్రందాలయాలే శ్రేష్ఠమైనని సర్వేపల్లి రాధాకృష్ణన్ గారు అన్నారు. నేడు ఆయన జన్మ దినం. నేడు ఆయనని జ్ఞాపకం చేసుకొంటూ, గ్రంథాలయాల ఆవశ్యకత, వాటి ఆధునికీకత గురించి చెప్పదలచుకొన్నాను. సర్వేపల్లి రాధాకృష్ణన్ గారు భారత దేశం నుండి రష్యాకి రాయబారిగా ఉన్నారు. ఆయన మాంసం తినరు. మద్యపానం చేయరు. రష్యాకి అధ్యక్షులుగా స్టాలిన్ ఉన్నారు. రష్యా చలి ప్రదేశం. రాధాకృష్ణన్ గారు మద్యం సేవించక, మాంశాహారాలు తినక చలిని ఎలా భరిస్తున్నారని తెలుసుకోడానికి స్టాలిన్ గారు ఆయన దగ్గరకు వెళ్లారు. అప్పుడు రాధాకృష్ణన్ గారు పుస్తక పఠనం చేస్తున్నారు. స్టాలిన్ గారు దాన్ని చూసి ఓహో ఇదా మీ సీక్రెట్ అన్నారు. అది పుస్తకాల ప్రాశస్థ్యం.

మిస్టర్ ఛైర్మన్ : మోడ్రనైజేషన్ ఆఫ్ లైబ్రరీల గురించి చెప్పండి. Time is most important. You should try to elicit information from the Minister concerned.

MR. B. KAMALAKER RAO: Today is the birth-day of Dr. Sarvepally Radhakrishna. అధ్యక్షా, రాధాకృష్ణగారు ఏమి చెప్పారంటే , It is not only keeping me warm physically, it is keeping me cool mentally. That is what I wanted to tell to this august House and through you to the Government as well and to the public at large. The books not only keep you warm and but also they they keep you mentally cool. That is what we need today in the society. That is why; there is a need for the development of libraries in our state.

MR.CHAIRMAN: I cannot give more than a couple of minutes of time because other Members also have to speak on the subject.

SRI B. KAMALAKER RAO: If you don't allow me to speak for some more time, it will be doing injustice to library, but not to me. I have a lot of things to place before this House regarding libraries and their further development. Therefore, I will speak only for about five minutes. Just I am trying to quote the gist of the Knowledge Commission report, which has recommended important factors related to the development of the libraries.

MR.CHAIRMAN: You are going on giving speeches, which the Government is not prepared to listen. You have got abundant knowledge about the libraries I know it very well, but the time is very limited and moreover we are discussing the issue under Rule 311.

Otherwise, the Minister will give statement and after that if you want, you can seek any clarifications from him.

SRI B. KAMALAKER RAO: Because today is the birthday of Dr. Sarvepally Radhakrishna otherwise I would not have mentioned all these things here. Further, I am only trying to quote the gist of the report of Knowledge Commission, which has recommended certain measures for the development of libraries. Coming to the subject, the said Commission has recommended to the Government to include the libraries in the Concurrent List of the Constitution of India, to create the National Library Fund of Rs. 1,000 crores to upgrade all the existing libraries, to constitute a Permanent National Commission on Libraries, to conduct national level survey to assess the requirements and the reading habits, to allocate specified percentage of budget for libraries. Further, the Government should issue Library Charter to all the libraries to take appropriate steps to ensure that the libraries need objectives. These are all the important factors. A National Committee for the identification, documentation, preservation of private collection of available material in the country. Every state should establish a Registry and Archives of knowledge based digital resources. This is modernisation.

(Bell)

MR.CHAIRMAN: Next.

SRI B. KAMALAKER RAO: Sir, I am concluding. The Commission further recommended for development of open source of software and development of digitalisation of libraries both in English and Indian Languages. Further, the libraries should be kept open on all days except on National Holidays. These are the recommendations given by the Knowledge Commission to the Government of India. These recommendations might have also come to the State also in a way. I would only appeal to the Government through you to react on these issues to get prepared to develop and modernise the libraries based on the recommendations of the Knowledge Commission constituted by the Government of India. I thank the Hon'ble Chairman for giving me this opportunity to share my feelings with the House.

ఉ.11.50

**2. గ్రంథాలయాలు, డిజిటల్ మొబైల్, అనుబంధ అంసాల అభివృద్ధి గురించి.**

శ్రీ హనుమంతరావు (రాజీవ్ విద్యామిషన్, వయోజన విద్య, పౌర గ్రంథాలయాల శాఖ మంత్రి) : అధ్యక్షా, ఈ రోజు గురుపూజ ఉత్సవం చాలా సంతోషం . డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ గారు మన అందరికీ స్ఫూర్తి దాత. అయితే, గ్రంథాలయాల ఆధునికీకరణ అనే 311 అంశం మీద లైబ్రెరీలన్నీ డిజిటలైజేషన్ చేయడం , మరియు వాటి యొక్క అభివృద్ధి ఏ విధంగా జరుగుతుంది, వాటి యొక్క పరిస్థితులను అభివృద్ధి చేయడం గురించి ఈ 311 ఇవ్వడం జరిగింది.

అయితే, ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత లైబ్రెరీల నిర్వహణలో ప్రత్యేకమైన చర్యలు తీసుకుంది. అయితే, ముఖ్యమంత్రి రాజశేఖర రెడ్డి గారు గ్రంథాలయాలన్నింటినీ అభివృద్ధిపరచి వాటికి మౌలిక సదుపాయాలు కల్పించాలని , అందరికీ వాటిని అందుబాటులోకి తేవాలన్న కృత నిశ్చయంతో ఆయన కొన్ని కార్యక్రమాలు తీసుకోవడం జరిగింది. అందులో బడ్జెట్ ప్రధానమైంది కాబట్టి, ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత, గత ప్రభుత్వంలో రూ. 15 కోట్లు రమారమిగా సంవత్సరానికి బడ్జెటు ఇచ్చి వుండే వారు. ఆ విధంగా అప్పుడు వుండేది. ఈ

ప్రభుత్వం వచ్చిన నాటి నుంచి రూ. 37 కోట్ల నుంచి 47 కోట్ల వరకూ బడ్జెట్ ప్రతి సంవత్సరం కేటాయించడం జరిగింది.

అలాగే, గ్రంథాలయాలలో ఖాళీగా వున్న పోస్టులను దశల వారీగా 1148 పోస్టులు ఖాళీగా వుంటే , 462 పోస్టులు ఫిలప్ చేయడానికి చర్యలు తీసుకోవడం జరిగింది.

గ్రంథాలయాలలో ఇంటర్నెట్ సదుపాయాలను సమకూర్చడం జరిగింది. అందులో 8 జిల్లా కేంద్ర గ్రంథాలయాలు అంటే, రంగారెడ్డి, కరీంనగర్, ప్రకాశం, కర్నూలు, కృష్ణా, కడప, వరంగల్ , విశాఖపట్నాలలోని గ్రంథాలయాలకు నాలుగు ప్రభుత్వ గ్రంథాలయాలు అంటే హైదరాబాదులోని రాష్ట్ర కేంద్ర గ్రంథాలయం , రాజమండ్రిలోని గౌతమీ రీజనల్ గ్రంథాలయానికి మొదటి దశలో ఇంటర్నెట్ సదుపాయాన్ని సమకూర్చడమయింది. మిగిలిన జిల్లా కేంద్ర గ్రంథాలయాలలకు , ప్రభుత్వ గ్రంథాలయాలకు 2008-09 ఆర్థిక సంవత్సరంలో ఇంటర్నేట్ సదుపాయాన్ని సమకూర్చడమవుతుంది. జిల్లా కేంద్ర గ్రంథాలయాలలలో ప్రజలకు ఇంటర్నెట్ సదుపాయాన్ని కల్పించడానికి రూ. 228.00 లక్షల మొత్తాన్ని ఖర్చు చేయడానికి ప్రభుత్వ గ్రంథాలయాలకు రూ. 26.00 లక్షల మొత్తాన్ని బడ్జెట్‌లో ఖర్చు చేయడానికి శాఖకు అనుమతిని ఇవ్వడమయింది.
Hyderabad Central Library, Hyderabad, Warangal Regional Library, Warangal
హైదరాబాద్‌లోని రాష్ట్ర కేంద్ర గ్రంథాలయం, హైదరాబాద్ నగర గ్రంథాలయ సంస్థ కింద గల నగర కేంద్ర గ్రంథాలయానికి NIC పైలట్ ప్రాతిపదికన సాఫ్ట్‌వేర్‌ను సమకూర్చడం జరిగింది. డేటా ఎంట్రీ వర్క్ ప్రాసెస్‌లో వుంది. దీని కోసం ఈ సంవత్సరానికి బడ్జెటులో రూ. 128.92 లక్షల మొత్తాన్ని ఉద్దేశించడమయింది. 19 జిల్లా కేంద్ర గ్రంథాలయాలు, ప్రభుత్వ ప్రాంతీయ గ్రంథాలయాల రీడింగ్ హాస్టళ్లకు ఎసి సదుపాయాన్ని సమకూర్చడమయింది. ఈ సంవత్సరంలో మిగిలిన 11 జిల్లా, ప్రాంత య గ్రంథాలయాలకు ఈ సదుపాయాన్ని సమకూర్చేందుకు బడ్జెటులో రూ. 50.00 లక్షల మొత్తానిన కేటాయించడమయింది.

బుక్ డిపాజిట్ కేంద్రాల మంజూరు.

1451 బుక్ డిపాజిట్ కేంద్రాలకు అదనంగా , ప్రతి జిల్లాకు 50 బిడిసిలను, మునిసిపలు కార్పొరేషన్లు వున్న చోట ప్రతి జిల్లాకు 100 బడిసిలను ఏర్పాటు చేయడం అయింది. బిడిసిల జ1ఛార్జీలకు పారితోషికాన్ని రూ. 350 రూపాయల నుండి రూపాయలు వేయి వరకూ , పత్రికలను సరఫరా చేయడం కోసం రూ. 150 ల నుండి రూ. 500 లకు పెంచాలని నిర్ణయించడమయింది.

పుస్తకాల డిజిటలైజేషన్ :

గత బడ్జెట్ సమావేశంలో, 50,142 పాత, అరుదైన పుస్తకాలను డిజిటలైజేషన్‌ను చేయడమయిందని సమర్పించడం జరిగింది. ఈ రోజు వరకూ అదనంగా 6858 పుస్తకాలను డిజిటలైజేషను చేయడమయింది. యూనివర్సల్ డిజిటల్ లైబ్రరీ ప్రాజెక్టు కింద హైదరాబాదులోని రాష్ట్ర, కేంద్ర గ్రంథాలయంలోను, హైదరాబాదులోని నగర కేంద్ర గ్రంథాలయంలోను మొత్తం 57,000 పుస్తకాలను డిజిటలైజేషన్‌ను చేయడమయింది. ఈ పుస్తకాలను వెబ్ అడ్రస్ : హెచ్ టి టి పి : //డిఎల్ఐ.ఐఐఐటిఎసిఇన్ కింద వెబ్‌లో వుంచడమయింది.

స్వీపర్లు, బిడిసి ఇన్‌ఛార్జీల పారితోషికాన్ని పెంచడం .

గ్రంథాలయం కేటగిరీ ఆధారంగా స్వీపర్ల పారితోషికాన్ని రూ. 350 నుండి రూ. రూ. 1000 లకు పెంచడమయింది. అన్ని గ్రంథాలయాలలో త్రాగునీటి సదుపాయాలను సమకూర్చ వలసింది గాను, మరుగుదొడ్లను నిర్వహించవలసింది గాను అన్ని జిల్లా గ్రంథాలయ సంస్థలకు ఆదేశాలను జారీ చేయడమయింది. నిర్వహణ వ్యయాన్ని కూడా మంజూరు చేయడవయింది.

భవనాల నిర్మాణం :

ఈ సంవత్సరంలో గ్రంథాలయాల భవనాల నిర్మాణం కోసం రూ. 908.00 లక్షల మొత్తాన్ని సమకూర్చడమయింది.

పోటీ పరీక్ష, రిఫరెన్స్ యూనిట్లు.

పోటీ పరీక్షలకు హాజరయ్యే రీడర్ల ప్రయోజనం కోసం, పోటీ ప్రవేశ పరీక్ష, రిఫరెన్స్ పుస్తకాలను సమకూరుస్తూ, పోటీ పరీక్ష, రిఫరెన్స్ యూనిట్లను ఏర్పాటు చేయడమయింది. ఈ సంవత్సరంలో ఈ పథకం నిమిత్తం రూ. 100.00 లక్షల మొత్తాన్ని కేటాయించడమయింది.

రీడర్లకు డిమాండు – పుస్తకాలను సరఫరా చేయడం .

రాష్ట్రంలోని ఈఅన్ని గ్రంథాలయాలలో పక్షం లోపల డిమాండు పై రీడర్లు అభ్యర్థించిన విధంగా పుస్తకాలను (ఆన్ డిమాండు పుస్తకాలు) సరఫరా చేయాలని నిర్ణయించడమయింది. సంవత్సరంలో రీడర్ల ఆన్ డిమాండు పుస్తకాలను కొనుగోలు చేయడం కోసం ప్రతి జిల్లాలోని జిల్లా గ్రంథాలయ సంస్థలు, ప్రభుత్వ గ్రంథాలయాల కార్యదర్శులకు రూ. 1.00 లక్ష మొత్తాన్ని అనుమతించడమయింది.

లైబ్రరీ సెస్

2007–08 నాటికి మునిసిపలు పరిపాలన శాఖ నుండి రూ. 42.12 కోట్ల మొత్తం సెస్ అందవలసి వుంది. ఆ మొత్తంలో మొదటి వాయిదాగా రూ. 10.00 కోట్లను విడుదల చేయడానికి మునిసిపలు పరిపాలన శాఖ అంగీకరించింది.

ఔట్ సోర్సింగ్ ద్వారా ఖాళీలను భర్తీ చేయడం

పౌర గ్రంథాలయాలలో ఔట్ సోర్సింగ్ ద్వారా 254 లైబ్రేరియన్ల పదవులు, 62 రికార్డు అసెస్టెంట్ల పదవులు, 176 లైబ్రెరీ హెల్పర్ల పదవులను భర్తీ చేయడానికి ప్రభుత్వం అనుమతించింది.

శ్రీ రుద్రరాజు పద్మరాజు: అధ్యక్షా, గ్రంథాలయాలు అభివృద్ధికి చిహ్నాలు. మానసిక వికాసానికి ప్రతిబింబాలు. ఒక్కసారి మనం వెనక్కు వెళ్లినట్లైతే దీని కోసం ఉద్యమాలు జరిగాయి. మన రాష్ట్రానికి సంబంధించిన నారాయణ రావు గారిలాంటి స్వాతంత్ర్య సముపార్జనకోసం పాటుపడిన మహోన్నత వ్యక్తులు ఈ ఉద్యమంలో భాగస్వాములయ్యారు. తదుపరి వచ్చినటువంటి పరిణామాలలో ఈ గ్రంథాలయాల యొక్క ఆధునికీకరణ ఏ విధంగా చేయాలని ఆలోచన వచ్చినప్పుడు, ఇంతకు ముందే మంత్రి వర్యులు తెలియజేశారు. జిల్లా స్థాయిలో ఇంటర్నెట్ ఫెసిలిటీ కొన్ని జిల్లాలకు ఇచ్చాం మరి కొన్నిటికి ఇవ్వడానికి ప్రయత్నం చేస్తామని చెప్పారు. మంచి పరిణామం . కాని నేను చెప్పేది, గ్రామీణ స్థాయిలోని ప్రతి మండలానికీ కూడా, మండల కేంద్రంలో వున్నటువంటి ఆ గ్రంథాలయానికి ఇంటర్నెట్ ఫెసిలిటీ ఇవ్వాలన్న సూచన ఒకటి చేస్తున్నాను. అదే విధంగా ఆ గ్రంథాలయానికి చుట్టూ వున్నటువంటి ప్రహరీ గోడతో సహా, మరి లోపల కూర్చుంటున్నటువంటి చదువరులకు కూడా ఆహ్లాదకర వాతావరణాన్ని కల్పించవలసిన అవసరం ఎంతైనా వుంది. మీకు తెలుసు అధ్యక్షా, గ్రామీణ ప్రాంతాలలో విద్యుత్ కొరత ఎక్కువగా వుంటుంది. దానిని తీర్చడానికి వీలుగా అక్కడ, బ్యాటరీతో గాని, లేక జనరేటర్‌తో గానీ సౌకర్యం కల్పించవలసిన అవసరం వుంది.

ముఖ్యంగా ఆ గ్రంథాలయానికి సంబంధించిన డబ్బు ఎక్కడి నుంచి వస్తుందో మీకు తెలియంది కాదు. ఆ డబ్బు లైబ్రరీ సెస్సు అన్నది సుమారుగా రూ. 42 కోట్ల రూపాయలు ఈ రోజు మునిసిపల్ ఎడ్మినిస్ట్రేషన్ బాకీ వుంది. వారు రూ. 10 కోట్లు ఇస్తామని చెప్పారని ఇందులో పొందుపరచారు. మీరు వారి మీద ఈ విషయమై తీవ్రమైన ఒత్తిడి తీసుకు రావాలి. తద్వారా మీకు రావలసిన సొమ్మును తీసుకు రావడం ద్వారా, వాటినన్నింటినీ గ్రామ స్థాయి నుంచి మండల స్థాయి వరకూ కూడా కావలసిన వసరులు కల్పించవలసిన బాధ్యత మీకు వుందని మనవి చేస్తున్నాను.

రెండవ విషయం ముఖ్యంగా పోటీ పరీక్షలకు విద్యార్థులకు అవసరమైన రెఫెరెన్సు బుక్స్ ఎంతో అవసరం అధ్యక్షా. దానికి కావలసినటువంటి బుక్స్ అన్నింటినీ కూడా ఒక కమిటీ ద్వారా అవసరమైనటువంటి బుక్స్‌ను మాత్రమే కొనాలి . మండల స్థాయిలో గాని, జిల్లా స్థాయిలో గాని కొనే బుక్స్ సాధారణంగా అవసరం లేనటువంటి బుక్స్ ఎక్కువగా వుంటాయి. విచక్షణా రహితంగా ఈ విధంగా బుక్స్ కొనడం ద్వారా విద్యార్థులు పోటీ పరీక్షలకు తట్టుకునేందుకు అవసరమైన బుక్స్ లభించడం లేదు. కాబట్టి పోటీ పరీక్షలకు తట్టుకునే విధంగా అవసరమైన బుక్స్ లైబ్రరీలలో తెప్పించడం ద్వారా విద్యార్థులకు ఉపాధి కల్పనకు బాగా తోడ్పడుతుందని, కాబట్టి అలాంటి ప్రయత్నాలు చేయాలని తమ ద్వారా మనవి చేస్తున్నాను.

మ. 12.00

అదేవిధంగా, గ్రంథాలయాలలో పనిచేస్తున్న స్వీపర్స్‌కి, బిడీసీస్‌కి రూ.350 నుండి రూ.1000/- పెంచడం ఎంతైనా అభినందనీయం, హర్షనీయమని ఈ సందర్భంగా అభినందిస్తున్నాను. మరి, రాబోయే రోజుల్లో పురాతనమైన ఇతిహాసాలన్నింటినీ కూడా డిజిటలైజ్ చేయడం ద్వారా, అందరికీ అందుబాటులో ఉండేవిధంగా, రాబోయే తరాలకు ఆదర్శవంతగా ఉండడానికి, గ్రంథాలయాలు ఎంతైనా ఉపయోగపడతాయని, దీని మీద తగు శ్రద్ధ తీసుకోవాలని చెప్పి, తమరి ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

మిస్టర్ ఛైర్మన్: పద్మరాజు గారు, మీ ఉపన్యాసంలో చాలా సూచనలు బాగున్నాయి. ఆ గంభీరమైన ఉపన్యాసంలో సూచనలు వెనక్కి వెళ్లిపోయాయి.

శ్రీ గిడుగు రుద్ర రాజు: అధ్యక్షా, పెద్దలు చెప్పిన విధంగా, ఈ రాష్ట్రంలో గ్రాంథాలయ ఉధ్యమం కోసం, ఎందరో హేమాహేమీలు ముఖ్యంగా, శ్రీ సురవరం ప్రతాప రెడ్డి గారు, శ్రీ గాడిచర్ల హరిసర్వోత్తమ రావుగారు, శ్రీ కందుకూరి వీరేశలింగం పంతులు గారు, ఇటువంటి హేమాహేమీలు ఎంతోమంది ఉధ్యమం చేసి, గ్రంథాలయల స్థాపన కోసం కృషి చేసిన విషయం వాస్తవం. అయితే, ఈ రోజు ఉన్న పరిస్థితులలో, గ్రంథాలయాలను మారుతున్న కాలానుగుణంగా, డిజిటలైజేషన్ చేయాలి. ఎందుకంటే, గ్లోబలైజేషన్, లిబరలైజేషన్ అనేది వచ్చిన తరువాత, గ్రామీణ ప్రాంతాలలో గాని, జిల్లా హెడ్ క్వార్టర్స్‌లో గాని, అన్నిచోట్ల ఇంటర్ నెట్ యాక్సెస్ ఎక్కువగా పెరిగింది. కాబట్టి, ఇప్పుడున్న పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని, మరింతగా ఇంటర్ నెట్ యాక్సెస్ సౌకర్యాలు కల్పించవలసిన అవసరం ఉంది.

అదేవిధంగా, నాకున్న అవగాహన మేరకు, ఈ ఇండియన్ కాపీరైట్ యాక్ట్ అనేది, Digitalization of Books కి ఒక పెద్ద అడ్డంకిగా ఉన్నదనే విషయం వాస్తవం. ఈ యొక్క యాక్ట్‌ను మార్చడానికి ప్రభుత్వం ఏదైనా చర్యలు తీసుకుంటుందా? ఎందుకంటే, మనం పుస్తకాలను డిజిటలైజ్ చేయలంటే, ఆ పుస్తకం యొక్క కాపీ రైట్స్ ఉన్న ఓనర్స్ యొక్క కన్‌సెంట్ అవసరం ఉంటుంది. కాబట్టి, ప్రభుత్వం చర్యలు తీసుకొని, ఆ కాపీ రైట్ యాక్ట్‌ను మార్చేటువంటి అవకాశం ఏదైనా పరిశీలిస్తుందా? అని తమరి ద్వారా అడుగుతున్నాను.

అదేవిధంగా, బుక్స్‌ని ఆన్-లైన్‌లో ఉంచినట్లయితే, మెడిసిన్, ఇంజనీరింగ్ వంటి కోర్సులు చదువుతున్న పేద విద్యార్థులకు చాలా సులభంగా ఉంటుంది. ఎందుకంటే, ఇప్పుడున్న పరిస్థితులలో, ఒక్కప్రక్క డొనేషన్స్ పెట్టి చదువుకోవాల్సిన పరిస్థితులు ఉన్నాయి. కాబట్టి, costly books ని వారు ఎఫర్డ్ చేయాలేని పరిస్థితి ఉన్నదని మనందరికీ తెలుసు. కాబట్టి, లేటెస్ట్‌గా ఉన్న మెడికల్, ఇంజనీరింగ్ వంటి ప్రొఫెషనల్ కోర్సులకు సబంధించిన బుక్స్‌ని వెంటనే డిజిటలైజేషన్ చేసి, ఆన్-లైన్‌లో ఉంచినట్లయితే, విద్యార్థులకు చాలా బాగుంటుందని ఒక సూచన.

అదేవిధంగా, గ్రంథాలయాలకి సంబంధించిన సెస్ దాదాపు రూ.42 కోట్ల వరకు పెండింగ్ ఉన్నదని మంత్రిగారు చెప్పడం జరిగింది. ఈ స్థానిక సంస్థల నుంచి వచ్చే సెస్‌ని, వాళ్లు వసూలు చేసిన వెంటనే, తిరిగి దానిని మళ్లీ ఇన్‌వెస్ట్ చేస్తే, బాగుంటుందని నా ఉద్దేశం. అదేవిధంగా, ఎనిమిది జిల్లా కేంద్రాల హెడ్ క్వార్టర్స్‌లో గ్రంథాలయాలకు ఇంటర్ నెట్ యాక్సెస్ ఉందని మంత్రిగారు చెప్పారు. దీనిని, వెంటనే అన్నీ జిల్లాలకు విస్తరింప జేయాల్సిందిగా తమరి ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

ముఖ్యంగా, దీంట్లో ఉన్న విషయం, ఈ గ్రంథాలయాలలో ఎవరైతే గతములో పనిచేసిన రిటైర్డ్ ఉద్యోగులు ఉన్నారో, వారికి ఏ జిల్లాలలో కూడా పెన్షన్స్ రావడం లేదు. మా జిల్లాలో ఇటీవల ఒక డెలిగేషన్ వచ్చి, నన్ను కలవడం జరిగింది. ఎందుకంటే, రిటైర్డ్ ఉద్యోగులైన వారు after working for 25 to 30 years ఈ గ్రంథాలయాలలో పనిచేసిన తరువాత, వాళ్ల పరిస్థితి చాలా దయనీయంగా ఉన్న మాట వాస్తవం. గౌరవ మంత్రిగారు దానిని దృష్టిలో ఉంచుకొని, వాళ్లందరికీ పెన్షన్స్ ఏర్పాటు చేసే కార్యక్రమం చేయవలసినదిగా తమరి ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ గాదె శ్రీనివాసులు నాయుడు: అధ్యక్షా, మన శాసన మండలిలో ఒక గ్రంథాలయం ఏర్పాటు చేయించండి.

MR.CHAIRMAN: Please take your seat.

శ్రీ వి.బాలసుబ్రమణ్యం: అధ్యక్షా, నేను లైబ్రరీ కమిటీలో మెంబర్‌గా ఉన్నాను. లెజిస్లేటివ్ లైబ్రరీ కమిటీ ఒక సారి కూడా సమావేశం కాలేదు.

MR.CHAIRMAN: I will pursue that.

శ్రీ యం.హనుమంత రావు: అధ్యక్షా, గౌరవ సభ్యులు ఆర్.పద్మరాజు గారు, సభ్యులు జి.రుద్రరాజు గారు గాని, కొన్ని సూచనలు చేయడం జరిగింది. గ్రంథాలయాల అభివృద్ధికి ప్రభుత్వం చేసే కార్యక్రమాలన్నింటి గురించి గౌరవ సభ్యులకు నేను స్టేట్‌మెంట్ రూపంలో తెలియజేయడం జరిగింది. చాలా అభివృద్ధి జరిగింది. గతంలో కన్నా చాలా అభివృద్ధి చేయడానికి కావలసిన చర్యలన్నీ తీసుకున్నాం. గ్రామీణ ప్రాంతాలలో భవన నిర్మాణాలు చేయడానికి దాదాపు రూ.9 కోట్లు, హైదరాబాద్‌లో భవనాల నిర్మాణాల కొరకు రూ.25 కోట్లు కేటాయించడం జరిగింది. అలానే ఇంటర్ నెట్ యాక్సెస్ గ్రామీణ ప్రాంతాలలో రావాలంటే, కొంత సమయం పడుతుంది. మండల స్థాయిలో కూడా ఇంటర్ నెట్ సౌకర్యాలు లేవు, వాటిని ఏర్పాటు చేయాలన్నా కొంత సమయం పడుతుంది. అయితే, చేయడానికి మాత్రం అవకాశాలు ఉన్నాయి.

ఎందుకంటే, ఆర్థికంగా సెస్ రూపేణా మనకు వచ్చే మొత్తాన్ని ఖర్చుపెట్టుకునే అవకాశం ఉంది. గతంలోనైతే, సెస్‌ని జీతాలకు వాడుకునేవాళ్లం. ఈనాడు జీతబత్యాలను, పెన్షన్లు మొదలగునవన్నీ కూడా ప్రభుత్వమే భరిస్తుంది, దానికి ఏవిధమైన ఇబ్బంది లేదు. సెస్ కలెక్షన్స్ అంటారా, అది వీలైనంతవరకూ ప్రభుత్వానికి సబంధించి రూ.42 కోట్లు మునిసిపాలిటీలో ఉంటే, దానిని తొందరలో కలెక్షన్ చేయడానికి, గౌరవ ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకు వెళ్లాము, వారు వెంటనే ఒక రూ.10 కోట్లను రిలీజ్ చేయమని చెప్పడం జరిగింది, మిగతావి కూడా వీలైనంత తొందరలో రిలీజ్ చేస్తాము. ఇకనుంచి కూడా అన్నీ ప్రాంతాలలో, మునిసిపలిటీ లెవల్లో, కార్పొరేషన్ లెవల్లో సెస్ కలెక్షన్స్ లైబ్రరీ వాళ్లు చేసుకునే విధంగా నిర్ణయాలు తీసుకోవడం జరిగింది. దానికి మీ అందరి సహకారం కూడా అవసరం. అభివృద్ధి అనేది ప్రధానంగా కావాలి కాబట్టి, సెస్ కలెక్షన్స్‌లో మన పాత్ర కూడా ఉండాల్సిన అవసరం ఉందనే విషయాన్ని తమరి దృష్టికి తీసుకువస్తున్నాను.

అలాగే, కాపీ రైట్ యాక్ట్‌ను సవరించాలని గౌరవ సభ్యులు చెప్పారు. క్రొత్తగా కాపీ రైట్స్ కొన్ని పుస్తకాలకు మనం తీసుకున్నాం. మొత్తంగా మన వద్ద ఉన్న మరో అయిదు వేల పుస్తకాలకు కూడా కాపీ రైట్స్ తీసుకోవడం జరిగింది. వాటిని కూడా డిజిటలైజేషన్ చేయడం జరుగుతుంది. అలానే, మండల కేంద్రాలలో గాని, లైబ్రరీస్ యొక్క అభివృద్ధి, ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత చాలా అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. బడ్జెట్ కూడా ఈ నాలుగు సంవత్సరాలలో అదనంగా రూ.150 కోట్లు పెచ్చించడం జరిగిందని, తప్పనిసరిగా గ్రంథాలయాలకు ఒక ప్రత్యేకమైన గుర్తింపుని ఈ ప్రభుత్వం తీసుకువస్తుందనే విషయాన్ని తమరి దృష్టికి తీసుకువస్తున్నాను.

2. టి.వి. ఛానెల్సులో వచ్చే క్రైమ్ స్టోరీస్‌పై నిషేధాల గురించి (అనుబంధం)

శ్రీ దాడి వీరభద్ర రావు: అధ్యక్షా, ఒక ప్రధానమైన అంశాన్ని చర్చకు అనుమతించినందుకు తమరికి మా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. రాష్ట్రంలో ఉన్న పెద్దల దగ్గర నుంచి చిన్న పిల్లల వరకు కూడా, వారు పనిచేసే సమయం కంటే, టి.వి చూసే సమయం ఎక్కువ అయిపోతుంది. విద్యార్థులు కూడా చదువుకునే దాని కంటే, టి.వి చూసేదానికి ఎక్కువ సమయాన్ని వెచ్చిస్తున్నారు. అటువంటి పరిస్థితులలో, కొన్నాళ్ల క్రిందట చూసినట్లయితే, పిల్లలు ఏ ఛానల్ చూస్తున్నారో, అర్థం కాని పరిస్థితులలో, పేరెంట్స్ వాచ్‌చేసే పరిస్థితి ఉంది. ఈ మధ్య కాలంలో అది కొంత తగ్గింది. అశ్లీలమైన సీన్స్‌తో, పిక్చర్స్‌తో కొన్ని ఛానల్స్ రావడం అనేది చాలా ఎక్కువగా జరిగేది. మొత్తం మీద కొన్ని ఛానల్స్ వాళ్ల విచక్షణా జ్ఞానంతో వాటిని తగ్గించారు. ఇంకా చాలా చోట్ల అటువంటి సీన్స్ ఉన్న పిక్చర్స్ ఇంకా వస్తున్నాయి.

రెండవది, క్రైం స్టోరీస్. ప్రజలకు వినోదాన్ని పంచాల్సిన మరియు పిల్లలను ఎడ్యుకేట్ చేయాల్సినటువంటి, డిస్కవరీ వంటి జ్ఞానం కలిగించే, లేక సైన్స్ గురించి చెప్పేటువంటివి చాలా ఉన్నాయి. వాటన్నింటికీ ఇప్పుడు టి.వి ఛానల్స్ ప్రాధాన్యత ఇవ్వకుండా, గమ్మత్తుగా ఒక క్రొత్త వరవడిలోకి పోయి, క్రైం ఛానల్స్, క్రైం వాచ్, ఇంకొకటి.. ఇంకొకటి.. అంతా క్రైమే.

ఉ.12.10

ఎవరో ఒక టి.వి ఛానల్ వాళ్లు మొదట ప్రవేశపెడితే దానికి ఆదరణ ఉన్నదనుకున్నారో లేదో దానికి పోటీగా ప్రతి టి.వి ఛానల్ వాళ్లు కూడా ఆ యొక్క క్రైం వాచ్‌ను లేకపోతే క్రైం స్టోరీసును చూపించడానికి మొదలుపెట్టారు . వారు చూపించే క్రైం స్టోరీసు ఇది యదార్థం కాదు అని చెబుతుంటారు . కాని ఎక్కడో పేపర్లో వచ్చిన యదార్థ గాథలనే వాళ్లు తీస్తున్నారు . పోలీసు స్టేషన్సు దగ్గర పిక్చరైజ్ చేస్తున్నారు. మన పోలీసు స్టేషన్సునే వారు డైరెక్టుగా ఉపయోగించుకుంటున్నారు . కొంత మంది పోలీసులను కూడా ఆర్టిస్టులుగా ఉపయోగించుకుంటున్నారు . అందువల్ల ఇది ఒక మ్యానియా అయిపోయింది . ఈ మధ్య చూస్తున్న కొన్ని కేసులలో యాక్చువల్‌గా బాధితుల తాలూకు కుటుంటానికి సంబంధించిన యదార్థ గాథలో ఉన్నటువంటి క్యారెక్టర్సుతో ఇంటర్వ్యూ చేస్తున్నారు, వాళ్ల తాలూకు సీన్సు డైరెక్టుగా వేస్తున్నారు . అంటే ఈ యదార్థ గాథ డైరెక్టుగా చేస్తున్నట్లా లేదంటే కల్పిత కథలా? ఈ రెండూ మిక్సు చేసి మొత్తం మీద యదార్థ గాథలు చేస్తున్నారు, యాక్చువల్‌గా వాళ్లకేంటి దాన్ని కల్పిస్తున్నారు, కల్పించి దాన్ని వాళ్లు స్వంతంగా ఇన్‌వెస్టిగేషన్ చేస్తున్నట్లుగా పోలీసు వాళ్లను కూడా డీవియేట్ చేస్తున్నట్లుగా చేసి వీళ్లు స్వంతంగా కథనాలను యాడ్ చేసి ఎగ్జాజరేట్ చేస్తున్న పరిస్థితి వచ్చింది . గతంలో చలన చిత్ర పరిశ్రమ ఉండేటప్పుడు ఒక సెన్సార్ బోర్డు ఉంది . ఆ యొక్క సెన్సార్ బోర్డులో ఇటువంటి అశ్లీల దృశ్యాలు కాని భయంకరమైన దృశ్యాలను చూపించకూడదు అనే నిబంధనలు ఉన్నాయి . ప్రజలను భయపెట్టే సీన్లు కాని మహిళలను భయపెట్టే సీన్లు కాని మహిళల గౌరవానికి ఇబ్బంది కలిగించే సీన్లు కాని పిల్లలను తప్పుడు తోవ పట్టించే సీన్లు కాని ఉండటానికి వీలు లేదు అనే నిబంధనలు ఈవేళ కూడా సెన్సార్ బోర్డులో ఉన్నాయి . కాని టి.వి ఛానల్స్‌కు ఏ సెన్సార్ బోర్డు రూల్స్ అప్లై కావడం లేదు . వాళ్లకు సెన్సారింగే లేదు . ఈ విధంగా లేకపోవడం వల్ల వాళ్ల తాలూకు పరిధుల్లో వాళ్లు ఉండటం లేదు, పరిధులను దాటిపోయి మేమే రాజులము, రారాజులము, మమ్మల్ని క్వశ్చన్ చేసేవాడు ఎవరు అన్నట్లుగా వాళ్లు పిక్చరైజ్ చేస్తున్నారు . క్రైం స్టోరీసు తాలూకు స్టోరీసును పిల్లలు చూస్తున్నారు , వాటి తాలూకు ప్రభావం ఆపిల్లల మీద పడుతోంది .

గతంలో శివ అనే ఒక సినిమా వస్తే అది చూసి చైన్స్‌తో కొట్టుకోవడం మొదలైంది . ఆ విధంగా అన్ని హాస్టల్స్‌లోనూ, కాలేజెస్‌లోనూ చైన్సుతో కొట్టుకోవడం మొదలు పెట్టారు . అప్పుడు కూడా ప్రభుత్వం వీటి గురించి స్టేట్‌మెంటు ఇవ్వడం జరిగింది . శివ సినిమా ప్రభావం వల్లనే పిల్లలందరూ హాస్టల్స్‌లోనూ మరియు కాలేజెస్‌లోనూ ఈ విధంగా కొట్టుకుంటున్నారన్నారు . అందువల్ల ఆయేశా హత్య కేసులో ఒక ముద్దాయి అయినటువంటి సత్తిబాబు ఒక స్టేట్‌మెంటు ఇచ్చాడు నేను చాలా మర్డర్స్ చేశాను, చాలా రేప్‌లు చేశాను వాటిని నేను చేసిన తర్వాత మర్నాడు పేపర్లో చూసుకుంటున్నాను . నేను చేసిన ఇన్‌సిడెంట్ ఏ విధంగా రిపోర్టు అయింది, ఏ విధంగా టి.వి.లో వస్తుందో నేను చూసుకుంటున్నాను, చూసి నేను ఎంజాయ్ చేస్తున్నాను, వీళ్లు పడే బాధలన్ని కూడా నేను గమనిస్తున్నాను అని చెప్పడం జరిగింది. అంతే కాకుండా ఈ యొక్క సీన్సు అన్ని కూడా టి.విలలో వచ్చే క్రైం స్టోరీసును నేను రెగ్యులర్‌గా చూస్తుంటాను . వాటిలో ఇన్‌స్పైర్ అయి ఇలా చేస్తే బాగుంటుందనే భావానికి వచ్చి ఆ భావంతో నేను చేస్తున్నాను అని పోలీసుల ముందే వాంగ్మూలం కూడా ఇచ్చినటువంటి పరిస్థితులు వచ్చాయి . ఇప్పటి వరకు కౌన్సిల్‌లో మూడు పర్యాయాలు ఈ యొక్క క్రైం స్టోరీసు గురించి చర్చించాము . అయితే ఎక్కువ సమయం కాదు కాబట్టి స్పెషల్ మెన్షన్‌లో వాటిల్లో చేయడం వల్ల ప్రభుత్వం సరైన సమాధానంతో రాలేకపోయారు . ఇన్ఫర్‌మేషన్ మినిస్టర్ గారు , హోం మినిస్టర్ గారు కూడా ఒకరోజు మేము వారి పేషీలో కూర్చున్నాం , వారు కూడా ఆందోళన వెలిబుచ్చారు . వీటికేదైనా ఒక మార్గం వెతకాలి, వీటిని సెన్సార్ చేసే ఒక విధానమైనా చేయాలి లేదా వీటిని బ్యాన్ చేసే విధానమైనా మనం చేయకపోతే ఈ సమాజం దెబ్బ తింటుందని వాళ్లు కూడా ఆందోళన వెలిబుచ్చారు . దీనికి ఒక షేప్ రావల్సిన అవసరం ఎంతైనా ఉంది .

ఎందుచేతనంటే క్రైం అండ్ పనిష్‌మెంటు అనేటటువంటి ఒక ఫేమస్ నావెల్ ఉంది . క్రైం అండ్ పనిష్‌మెంటు నావెల్‌లో హీరో మరియు విలన్ కూడా వాడే . వాడు ఒక క్రైం చేస్తాడు, ఆ క్రైం చేసిన తర్వాత ఈ క్రైం తాలూకు స్టోరీ ఏ రకంగా వస్తుంది, ఏ రకంగా పేపరు వాళ్లు చూస్తున్నారు, ఏ రకంగా పోలీసు వాళ్లు డిటెక్టివ్‌లో ఎగ్జామిన్ చేస్తున్నారు అనేది చూసి పోలీసులు, డిటెక్టివ్‌లు అందరూ ఫెయిల్ అయిపోతారు . అప్పుడు నేనే తెలివైన వాడిలా ఉన్నాను, వీళ్లెవరూ నన్ను పట్టుకోలేకపోతున్నారు అని, చివరికి ఆ యొక్క టెన్షన్ భరించలేక వాడే **he reveals himself** నేనే ఈ క్రైం చేశానయ్యా, మీరెవ్వరూ నన్ను పట్టుకోలేకపోతున్నారు, నేను ఈ రకంగా చేశాను అని చెబుతాడు . ఈ విధంగా ముద్దాయిని తయారు చేసేటటువంటి స్టోరీసు క్రింద టి.వి.ఛానల్స్ తాలూకు యజమానులు ప్రవర్తించడం చాలా దురదృష్టకరమైన విషయం . రెండు మూడు సార్లు తమరి పర్మీషన్‌తో ఇక్కడ ప్రస్తావించాను అధ్యక్షా . ప్రస్తావించినప్పుడు మిగిలినటువంటి సబ్జెక్ట్సు మీద మాకు ఎప్పుడూ స్పందన రాలేదు , కాని ఎవరెవరో నాకు తెలియని వాళ్లు ఫోన్లు చేసి చాలా మంచి సబ్జెక్టు అడిగారండీ దీని మీద కొంచెం గవర్నమెంటు నుంచి సరైన చర్య వచ్చేలా చేస్తే బాగుంటుందని వారు మాకు చెప్పడం జరిగింది . ముఖ్యంగా మహిళలు ఎక్కువ మంది దీనికి ఆదరణ చూపించి దీని మీద టేకప్ చేయమని చెబితే తమరికి కూడా నేను చెప్పాను, మహిళలందరు కూడా చాలా ఆత్రుతగా ఉన్నారు, వారు ఈ సబ్జెక్టు గురించి పరిష్కార మార్గం కోరుకుంటున్నారు, వీటిని అరకట్టాల్సిన అవసరం ఉంది . కాబట్టి వీటిని చూడాల్సిన అవసరం ఉంది .

టి.వి చానల్స్ కూడా చిన్న పిల్లల తాలూకు అయితే మనం రికార్డింగు డాన్సులను బ్యాన్ చేశాము . బయట రికార్డింగు డాన్సులు చేస్తే పోలీసులు పట్టుకుంటున్నారు, కేసులు పెడుతున్నారు, జైల్లో వేస్తున్నారు, పెనాల్టీలు వేస్తున్నారు . కాని చిన్న పిల్లలను చాలా అబ్సీనిటీ ఉన్న సాంగ్సుతో చిన్న పిల్లలను పెట్టి భార్యా భర్తల క్రింద యాక్ట్ చేయించి అయిదు ఆరు సంవత్సరాల పిల్లల చేత కూడా ఈ విధంగా చేయించడం వల్ల వాళ్లు చాలా చౌకగా తయారవుతున్నారు . ఒక స్టోరీ తయారు చేయాలంటే ప్రొడక్షన్ కాస్టు అవుతుంది. ఇది కాస్టు లేదు, ఆర్టిస్టులు ఫ్రీ.

రికార్డింగు అవసరం లేదు, ఒక సాంగ్ రెడీగా వుంది. కాబట్టి ఇటువంటి వాటికి కూడా చిన్న పిల్లలను ఉపయోగించుకొని సమాయాన్ని ఏదో ఒక రకంగా కాలక్షేపం చేసే ఉద్దేశ్యంతో ఉన్నారు . దయచేసి క్రైం స్టోరీసును అరికట్టడానికి టోటల్‌గా వాళ్లంతట వాళ్లు ముందుకు వస్తే చాలా సంతోషం . suo-moto గా వాళ్లంతట వాళ్లు ముందుకు వచ్చి ఆందోళన వెలిబుచ్చుతున్నారు కాబట్టి మేమందరం కూడా ఇలాంటి అశ్లీల దృశ్యాలు మరియు క్రైం స్టోరీసును ఆపుతున్నాం అని ముందుకు వస్తే చాలా సంతోషం, వారికి స్వాగతం చెబుతాం . అలా కాని పక్షంలో ప్రభుత్వం కూడా దీని మీద చర్యలు తీసుకొని అటువంటి వారి మీద క్రిమినల్ కేసులు పెట్టి యాక్షన్ తీసుకోవడానికి Cr.P.C ఉంది ఇంకా ఎన్నో చట్టాలు ఉన్నాయి, మనకు చట్టాలు లేకపోలేదు . ఆ చట్టాల ప్రకారంగా ప్రొవోక్ చేసి వీళ్లు కూడా అబెటార్స్, ఇవ్వాళ క్రైంను ప్రోత్సహించిన వాడు కూడా అబెటార్స్ మొదటి ముద్దాయి క్రింద ఉంటాడు . మరి నిజంగా ఆయేషా కేసు చూసినట్లైతే వాడు ఏ టి.వి చూశాడు? ఏ టి.వి చూసి ఈ రకంగా చేశాడో ఆ యొక్క టి.వి యజమానిని కూడా మొదటి ముద్దాయి క్రింద మీరు పెట్టవచ్చు, చట్టాలు ఉన్నాయి కాని మీరు వాటిని ఉపయోగించడం లేదు . అవసరమైనట్లైతే ఇన్ఫర్మేషన్ క్రింద, హోం క్రింద కంబైన్డ్‌గా తయారు చేసి వాళ్లను పిలిపించి మాట్లాడి వాళ్లకు వార్నింగ్ ఇచ్చి, వాళ్లంతట వాళ్లు విత్‌డ్రా అయ్యారా సరే సరి లేనట్లైతే అవసరమనుకుంటే వాళ్లకు చట్టాలను తయారు చేసైనా సరే వాళ్లను కంట్రోల్ చేసే విధానానికి మరియు ఆ రకమైన స్టోరీసును బ్యాన్ చేసేటటువంటి విధానానికి ప్రభుత్వం ముందుకు రావల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను .

శ్రీ బి.కమలాకర్‌రావు: అధ్యక్షా, నేరాలు, ఘోరాల గురించి సొసైటీలో ఒక అవగాహన తీసుకురావలసిన ఆవశ్యకత ఉన్నది . ప్రత్యేకించి టి.విలలో వచ్చే ప్రచార మాధ్యమాల ద్వారా యువకులు కొంత చెడు మార్గంలో వెలుతున్నది మనందరం గ్రహిస్తున్నదే . టి.విలలో వచ్చే ప్రసార మాధ్యమాలను నియంత్రించడానికి గవర్నమెంటు సరైన చర్యలు తీసుకోవాలని విన్నపం . అదే విధంగా చిన్న చిన్న సంఘటనలు కూడా కొన్ని పత్రికలు అతి పెద్దవిగా చేసి వాటిని హీరోయిక్‌గా పబ్లిసిటీ చేయడం ద్వారా యువకులు ప్రత్యేకించి చెడు మార్గంలో వెలుతున్నారు అధ్యక్షా . తేది 3.1.2008 నాడు ఒకటే సంఘటనను నాలుగు పేపర్లలో ఒకటి ఫ్రంట్ పేజీలో వచ్చింది, ఒకటి రెండు లైన్సులలోనే వచ్చింది, ఒకటి మూడు లైన్సులలోనే వచ్చింది అధ్యక్షా . చిన్న సంఘటనను ఒక పెద్ద పేపరు చాలా పెద్దగా చేసింది . గవర్నమెంటును అపవాదం చేయడానికి ఒక పెద్ద సంఘటన క్రింద పత్రికలు ప్రచురించడమనేది మర్యాదనా, న్యాయమా? దీనికి సొసైటీ ద్వారా మనం ఏం చేస్తున్నాం, గవర్నమెంటు ద్వారా మనం ఏం చేస్తున్నాం, వీటన్నింటికి అవేర్‌నెస్ ప్రోగ్రాం ఒకటి తీసుకురావలసిన అవసరం ఉంది . మనం చట్టపరంగానే కాకుండా వివిధ మాధ్యమాల ద్వారా ఈ ప్రక్రియల ద్వారా సంఘంలో చెడు ఏ విధంగా ప్రభావితం అవుతోంది అని తెలుపడానికి మనమంతా కలిసి పార్టీలకు అతీతంగా పని చేయాల్సిన ఆవశ్యకత ఉందని మీ ద్వారా విజ్ఞప్తి చేస్తూ దీనికి సంబంధించి రేపు మేము ఉస్మానియా యూనివర్శిటీలో ఒక సెమినార్‌ను ఆర్గనైజ్ చేస్తున్నాం అధ్యక్షా . దీనికి వంద మంది ఇంటలెక్చువల్స్‌ను పిలుస్తున్నాం. దీనికి మీరు కూడా వస్తే చాలా సంతోషం . అదే విధంగా లంచ్ కూడా ఏర్పాటు చేశాం . ఎవరైనా ఈయొక్క హౌజ్ నుంచి వస్తే మేం స్వాగతిస్తాం . దీన్ని సరిగ్గా ఉపయోగించుకొని గవర్నమెంటు కూడా స్పందించి ముందుకు రావల్సిందిగా ప్రార్థిస్తున్నాను .

శ్రీ చేరుపల్లి సీతారాములు: అధ్యక్షా, ఈ క్రైం స్టోరీలకు సంబంధించి గతంలో కూడా మన సభలో చర్చ జరిగింది, ఆ సందర్భంలో చర్యలు తీసుకుంటాం అని కూడా చెప్పారు కాని దురదృష్టం ఏమంటే ఈ యొక్క క్రైం స్టోరీసు ఇంకా పెరిగిపోతున్నాయి. ఈ యొక్క టి.వి ఛానల్స్ పోటీ పడి యాక్టివిటీని పెంచుతున్నారు . పెద్దలు వీరభద్రరావు గారు చెప్పినట్లుగా అనేక కథనాలు ఉన్నాయి . ఎప్పుడైనా ఒకసారి టి.వి దగ్గర కూర్చుంటే ఆ క్రైం స్టోరీలు వచ్చినప్పుడు మనల్ని గగుర్పొడిచే విధంగా సంఘటనలు ఉంటున్నాయి అధ్యక్షా.

మ. 12.20

చిన్న పిల్లలు మరీ భయంకరంగా భయపడిపోతున్న పరిస్థితి కూడా వున్నది. ఈ విషయంలో ఇప్పుడు మాకు ఇచ్చినటువంటి సమాధానంలో క్రైం స్టోరీలు ప్రసారమవుతున్న విషయం వాస్తవమేనని ప్రభుత్వం కూడా అంగీకరించింది. అదే సందర్భంలో ఇంకొక విషయం ఏం చెబుతున్నారంటే, 1995 టెలివిజన్ నెట్‌వర్క్ చట్టానికి లోబడి వ్యవహరించవలసి వున్నది. దానికి లోబడి చర్యలు తీసుకునేటువంటి అధికారం కూడా పోలీస్ కమీషనర్‌కు, జిల్లా కలెక్టర్‌కు బాధ్యతలు అప్పగించామని ఈ నోట్‌లో తెలియజేసారు. మేము అడుగుతున్నాము, మరి కమీషనర్ మరియు కలెక్టర్ గారిని బాధ్యులుగా నిర్ణయించిన తరువాత కూడా ఎందుకు ఈ క్రైం స్టోరీలు మొదలైన వాటి మీద చర్యలు తీసుకోవడం లేదు, కారణమేంటి? ఏ ఒక్క కేసు పెట్టలేదు, ఏవిధమైనటువంటి చర్యలు తీసుకోలేదనే విషయంలో కూడా సమాధానమే లేదు. నేను ఒక్క విషయం తమరి ద్వారా మంత్రి గారిని అడగదలుచుకున్నాను. అసలు నియమనిబంధనలకు లోబడే ఈ ఛానెల్స్ ప్రసారం చేస్తుంటే, మన నియమ నిబంధనలలో లోపాలున్నాయేమో, ఆ నియమ నిబంధనలను మార్చాల్సిన పరిస్థితి వస్తుంది. మరి ఇప్పటిదాకా ఒక్క చర్యా తీసుకోలేదంటే, నియమనిబంధనలకు అనుగుణంగానే జరుగుతున్నాయని వారు ఆర్గ్యుమెంట్ చేయవచ్చు. నా పాయింట్ ఏమంటే, అసలు అట్లాంటి పరిస్థితి వస్తే, నియమ నిబంధనల్లో కొన్ని చట్టపరమైన సవరణలు చేయవలసిన అవసరం వుంది. అట్లాంటి సవరణల ద్వారా ఇట్లాంటి చట్ట విరుద్ధమైన చర్యలను కఠినంగా అణచివేయడానికి చర్యలు తీసుకోవాల్సిందిగా తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ దాచూరి రామిరెడ్డి : అధ్యక్షా, దాడి వీరభద్రరావు గారు, చేరుపల్లి సీతారాములు గారు చెప్పినటువంటి విషయాలతో ఏకీభవిస్తూ, మీరు ఇచ్చినటువంటి రిప్లైలో ఎక్కడా కూడా కేబుల్ ఆపరేటర్ల మీద చర్యలు తీసుకోవడానికి పోలీసులకు అధికారాలిచ్చినటువంటి విషయాన్ని ప్రస్తావించారే తప్ప, ఫలానా టీవీ ఛానెల్ ఈ క్రైం స్టోరీని ప్రసారం చేసినందుకు, ఫలానా సెక్షన్ క్రింద వాళ్ల మీద కేసు పెట్టామనే ఒక్క వాక్యం ఎక్కడా కూడా ఇందులో లేదు. బహిరంగంగా, జరుగుతున్న కార్యక్రమాల మీద ఇంతవరకు నిర్దిష్టమైన చర్యలు తీసుకోలేదు కాబట్టి, ఇప్పుడైనా ప్రభుత్వం వెంటనే ఒక ఆర్డినెన్స్ తీసుకువచ్చి, ఈ క్రైం స్టోరీలు ప్రసారం చేయకుండా బ్యాన్ చేయాలని నేను డిమాండ్ చేస్తున్నాను.

శ్రీ కె. జానారెడ్డి : అధ్యక్షా, వివిధ టెలివిజన్ ఛానెల్స్‌లో, క్రమం తప్పకుండా, నేరాలు, ఘోరాలు, క్రైం వాచ్, ఫింగర్ ప్రింట్స్, క్రైం ఫైల్ పేరిట తెలుగులోనే కాకుండా, ఇతర భాషల్లో కూడా నేరాల కథలు ప్రసారమవుతున్న విషయం వాస్తవం. ఈ విషయంలో ఇప్పటికే 1995 టెలివిజన్ నెట్‌వర్క్ చట్టం నియమావళి అమలులో వుంది. 1995 కేబుల్ టెలివిజన్ నెట్‌వర్క్ చట్టం, దాని క్రింద చేసిన నియమావళి ప్రకారం బ్రాడ్‌కాస్టర్లందరూ ఆ కార్యక్రమానికి దాని క్రింద నిర్ణయించిన ప్రోగ్రాం అడ్వర్టయిజింగ్ కోడ్‌కు కట్టుబడి వుండాల్సిన అవసరముంది. 1995 కేబుల్ టెలివిజన్ నెట్‌వర్క్ చట్టం, మూడవ భాగంలోని నిబంధనలకు విరుద్ధంగా కేబుల్ నెట్‌వర్క్ నిర్వహిస్తున్న కేబుల్ ఆపరేటర్లపై చర్యలు తీసుకోవడానికి ప్రభుత్వం పోలీస్ కమీషనర్లను, జిల్లా కలెక్టర్లను ఆథరైజ్డ్ అధికారులుగా నామినేట్ చేసాము. శాటిలైట్ చానళ్ల బ్రాడ్‌కాస్టర్లపై చర్యను, నిర్దిష్టపరిచిన అధికారులు మాత్రమే తీసుకోగలుగుతారని పేర్కొనవచ్చు. ఇప్పటివరకు కేబుల్ టెలివిజన్ నెట్‌వర్క్ చట్టంలోని నియమ నిబంధనల ఉల్లంఘనకు గాను, నగర పోలీస్ కమీషనర్లు, జిల్లా కలెక్టర్లకు అశ్లీల కార్యక్రమాలు, నేరాల కథలపై కేసులు రిజిస్టర్ చేయలేదు. కోడ్‌ను ఉల్లంఘిస్తున్న ఏవేని కార్యక్రమాలను స్థానిక స్థాయిలో అధీకృత అధికారులు నిషేధించవచ్చును.

ప్రజా ప్రయోజనాలకు విరుద్ధంగా వున్న ఏదేని అశ్లీల కార్యక్రమాలను నియంత్రించేందుకు చట్టం నియమావళిలోని నిబంధనలను అమలుపరచడానికి ప్రభుత్వం అవసరమైన అదేశాలు జారీ చేసింది. అశ్లీల కార్యక్రమాల విషయంలో ఫిర్యాదులు దాఖలు చేయడానికి ప్రజలకు అవసరమైన అవగాహనా కార్యక్రమాలను చేపట్టవలసిన అవసరమున్నదని ప్రభుత్వం భావించి, వెంటనే అవగాహనా చర్యలు కూడా చేపట్టడానికి నేను ఆదేశాలు ఇచ్చాను. అట్టి ఫిర్యాదులను జిల్లా స్థాయి కమిటీకి దాఖలు చేయవచ్చును. కమిటీ నిర్ణయించినట్లైతే, అట్టి కార్యకలాపాలను అధీకృత అధికారులు నిషేధించవచ్చును. ఈ అశ్లీల కార్యక్రమాలను నిషేధించవలసినట్లైతే, రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయంలో రాష్ట్ర స్థాయి కమిటీ ద్వారా, కేంద్ర ప్రభుత్వానికి అవసరమైన ప్రతిపాదనలు సమర్పిస్తుందని కూడా తెలియజేయడమైనది.

అధ్యక్షా, ప్రధానంగా ఈ అశ్లీల కార్యక్రమాలు లేదా దీనిపైన కొంతమందికి నేర ప్రవృత్తి అలవాటుపడటం, లేక దోషులుగా తయారవడం, లేదా సంఘంలో ఆందోళనకరమైన పరిస్థితులు పిల్లల నుండి పెద్దల దాకా వచ్చేటువంటి అవకాశం వున్నటువంటి ఈ కార్యక్రమాలపైన లేక అటువంటి ప్రదర్శనలపైన యాక్షన్ తీసుకుని, సరిచేయవలసినటువంటి అవసరమున్నదని దీని సారాంశంగా నేను గమనించాను. దీనికి ఇప్పటికే నిబంధనలు, చట్టము ఉన్నటువంటి విషయాన్ని కూడా నేను నా స్టేట్‌మెంట్‌లో పొందుపరిచాను. దానిపైన ఇప్పటివరకు చర్యలు తీసుకోని విషయం వాస్తవం అని కూడా తెలియపర్చాను. అందుకని, సభ్యులు ఒకవేళ చట్టం వుండి వుంటే చర్యలు ఎందుకు తీసుకోలేదని, లేక నిబంధనలు ఆ విధంగా వున్నా వాటిని అరికట్టేవిధంగా వున్నాయా, లేవా అనే అనుమానాన్ని వ్యక్తం చేసారు. ఈ రెండు విషయాలపైన ఇప్పుడున్నటువంటి నియమ నిబంధనలు మీకూ, సభకు తెలియజేయడంతోబాటు, నిబంధనలు ప్రతి యూనిట్ ఆఫీసర్ వద్ద వున్నాయి, కానీ మేము సమీక్ష చేసి, అంటే దీని అర్థం ఒకవేళ ఇటువంటి అశ్లీలత వుందనే విషయం మిగతా ఆఫీసర్లు ఒకవేళ గమనించలేదా, లేదా కనిపెట్టలేదా, లేదా ఎవరూ కంప్లైంట్ కూడా ఇవ్వలేదా, ఈ రెండింటి యొక్క భావం వుంది. ఏదేమైనప్పటికీ, నేను ఇప్పుడే ఈ ప్రశ్న వచ్చిన తరువాత మా సెక్రటరీ గారికి తెలియజేసాను, విస్తృతంగా ప్రజల నుంచి కంప్లైంట్‌లు వచ్చి ప్రజా వ్యతిరేకంగా వున్నటువంటి, మీ భావాలకు వ్యతిరేకంగా వున్నటువంటి పరిస్థితిని వెంటనే కలెక్టర్లకు,కమీషనర్లకు కంప్లైంట్ రూపంలో కూడా తెలియపరచమని లేదా కలెక్టర్లు యూనిట్ ఆఫీసర్లు మీరు గమనించడం కూడా ఒకవేళ పనిభారం మూలంగా టీవీ ముందే కూర్చుని అవి చేయలేకపోయినా, కంప్లైంట్ వచ్చిన వెంటనే దీన్ని పరిశీలన జరిపి యాక్షన్ తీసుకోవాలని నేను ఇప్పుడే ఒక గంట క్రితమే ఆదేశాలు జారీ చేయడానికి అవసరమైన చర్యలు తీసుకున్నాను.

దీనితోబాటు, కొన్ని నిబంధనల క్రింద ప్రూవ్ చేస్తామా, లేదా అనేటువంటి అంశాన్ని కూడా చర్చించాము. అయితే, దానిపైన వెంటనే ఒకటి, రెండు కేసుల విషయంలో చర్య తీసుకోవడానికి పూనుకుని, కోర్టుకు పోయిన తరువాత, అది ఎంత వరకు వుంటుంది, అందులో మార్పులు, చేర్పులు ఏ విధంగా చేసుకోవాలనే అంశాన్ని కూడా ఇప్పుడే చర్చించడం జరిగింది. అందుకు అవసరమైన విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుదనే విషయాన్ని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. అయితే, ఇప్పుడే గౌరవ సభ్యులు తెలియజేసినట్లుగా ఒక సెమినార్ కూడా ఏర్పాటుచేయబోతున్నాం. ఆ సెమినార్‌లో ఈ విషయాలన్నీ కూడా చర్చించాలి. చాలా సంతోషం. ఆ సెమినార్‌కు మీరు, మాకు ఆహ్వానం పంపించినందుకు డిపార్టుమెంట్‌కు, ఎక్స్‌పర్ట్స్‌ని, ఆఫీసర్లను కూడా సెమినార్‌కు పంపి, మీ చర్చల్లో పాల్గొనడంతోబాటు.....

(' సార్, ఎమ్మెల్సీలను కూడా ఆహ్వానించాలి' అని గౌరవ సభ్యులు శ్రీ బి.వి.మోహన్ రెడ్డి గారు అన్నారు )

మేము సెమినార్ చేస్తే, మిమ్మల్ని తప్పకుండా ఆహ్వానిస్తాం. ఇక్కడ వచ్చినటువంటి.... మోహన్ రెడ్డి గారు వినలేదు, వచ్చినటువంటి చర్చలో యూనివర్సిటీ తరపున ఏదో సెమినార్ జరగబోతున్నదని నాకు చెప్పినారు.

అందుచేత ఆ సెమినార్ విషయాన్ని ముందుగా మా డిపార్టుమెంట్‌కు తెలియపరిస్తే, నేను ఆదేశిస్తాను. ఆ సెమినార్‌లో వారు పాల్గొని, మీ చర్చలను, సూచనలను వాడుకుని, అవి తెలుసుకోవడంతోబాటు, చట్టంలో అవసరమైనటువంటి మార్పులను గాని, నిబంధనలు గాని, నియమావళిలో అవసరమైన మార్పులు గాని గుర్తించడానికి అవకాశం వుంటుంది. అవసరముంటే మేము కూడా ఒక సెమినార్ ఏర్పాటుచేసి, మిమ్మల్ని కూడా ఆహ్వానిస్తాం. ఇందులో రెండు విషయాలున్నాయి.

మ. 12.30

అక్కడ నడుపుతున్నారు అని అన్నారు కదా. అయితే ఇప్పుడు వున్నటువంటి ఈ చట్టం ప్రకారం మీరేదైనా బ్యాన్ చేస్తారా అని అడిగారు. బ్యాన్ చేసే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి లేదు. కాని ఏదైనా ఒక ఐటమ్ అశ్లీలంగా వుందని లేక వ్యతిరేకంగా వుందని భావించినప్పుడు ఆ ఐటమ్‌ను మాత్రం ప్రొహిబిట్ చేసే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి వుంది. ఛానల్ మొత్తాన్ని ప్రొహిబిట్ చేసే అధికారం లేదు. ఇప్పుడున్న చట్టం ప్రకారం ఛానల్ మొత్తాన్ని ప్రొహిబిట్ చేసే అవకాశం కేంద్ర ప్రభుత్వానికి వుంది. అందుకని, నేను ప్రొహిబిట్ చేయడానికి అవకాశం వుంటే వెంటనే చర్య తీసుకోవడానికి అందరి యూనిట్ ఆఫీసర్స్‌కు లెటర్ వ్రాస్తున్నాను. దానితో పాటు ఒక వేళ మొత్తం బ్యాన్ చేయవలసిన అవసరం వుందని భావిస్తూ వచ్చిన మొత్తం కంప్లయింట్స్‌ను తీసుకుని వాటిని పరిశీలించిన తరువాత కేంద్రప్రభుత్వానికి కూడా సిఫారసు చేయడానికి నిర్ణయించుకున్నాం. యాక్ట్‌లో వున్న ప్రకారం కూడా నిబంధనలకు వ్యతిరేకంగా వున్న దానిలో మొదటిసారి తప్పు చేస్తే రెండు సంవత్సరాల జైలు శిక్ష, వెయ్యి రూపాయల జరిమానా, మరల తప్పు చేస్తే ఐదు వేల రూపాయల జరిమానా, ఐదు సంవత్సరాల జైలు శిక్ష కూడా వున్నది. శిక్ష మాత్రం బాగానే వున్నది కాని నిబంధనలను బట్టి కేసు ప్రూవ్ చేసేటట్లు వుండాలి. అయినా ఇప్పటి వరకు చాలా సీరియస్‌గా ఏదో టీవీ చూడాలనే అభిలాషే చాలా మందికి వుంది. దీనిలో వున్నటువంటి అంశాలు సరైనవి కాదని అరికట్టాలనే తీవ్రత ఇంతవరకు రాలేదనే దానికి మనందరం యాక్సెప్ట్ చేయాలి. మనందరం ప్రజా శ్రేయస్సు దృష్ట్యా వీటంటిన్నింటిని సరి చేయాల్సిన అవసరం వుందని మీరు తెలియచేసినటువంటి విషయం మీద ఇప్పటివరకు వున్న నిబంధనలు పరిస్థితిని గమనించి వెంటనే తగు చర్య తీసుకోవాలని ప్రభుత్వం భావిస్తోంది. అందుకు తగిన చర్యలు తీసుకుంటాం. అడ్వర్‌టైజ్‌మెంట్ కోడ్ ఏమిటంటే కేబుల్ సర్వీస్ ఇంగ్లీష్‌లో వున్న దానిని తెలుగులో అనువదించి చెపుతున్నాను. " ఈ క్రింది విధంగా వుండే ప్రకటనలను అనుమతించరాదు. ఏదైనా జాతి,కులం, వర్గం అంటే (విన్న దానికి ఒక పదం ఒక సభ్యుడు అడిగినాడు. రెండవది మీరు చూచిన ఛానల్స్‌లో లీగల్ పండిట్స్ వుంటే ఇది ఈ కోడ్ క్రిందకు వస్తుందని చూడండని చెపితే నేను వెంటనే వెళ్లి దానికి ఆదేశాలు ఇద్దామని.)

శ్రీ దాడి వీరభద్రరావు: అది ప్రోగ్రాంకు, ప్రకటనలకు వర్తించదండి.

శ్రీ కె. జానారెడ్డి: ముందు ఇది వినండి. క్రైమ్ వాచ్ లో ఇది వున్నదా? లేదా? కేబుల్ ఛానల్స్‌కు మీరన్నట్లు 1995లో వున్న చట్ట ప్రకారం దానికి సంబంధించి కోడ్‌కు అనుగుణంగా ఏది వుండకూడదు, ఏ విధంగా వుండకూడదు, ఇటువంటిది ఏదైనా వుంటే చేయాలనే దానికి ఆ నియమావళి. "ఏదైతే జాతి, కులం, వర్గం, మతం పరిహసించే విధంగా వున్నా, భారత రాజ్యాంగంలో వున్న నిబంధనలకు విరుద్దంగా వున్నా, నేరాలకు పాల్పడడానికి ప్రోత్సహించేది అశాంతి, లేక హింస లేదా శాసనాల ఉల్లంఘనకు కారణమయ్యేది ..

(మహిళా సభ్యులు మూడవ అంశం అని సమాధానం చెపుతూ అంతరాయం చేస్తుంటే ఇప్పుడే చెప్పవద్దు తరువాత చెప్పుదురు కాని అని మంత్రి గారు అనడం జరిగింది)

ఏ రూపంలోనైనా హింసను లేక అశ్లీలాన్ని ప్రశంసించే విధంగా వుండేది, నేర ప్రవృత్తి వాంఛనీయమైనదిగా ప్రదర్శించేది". ఇక్కడ వాంఛనీయమైనదిగా ప్రదర్శించడం లేదు కాని జరిగిన విషయాన్ని మాత్రం ప్రదర్శించడం జరిగిందని కేబుల్ అతను అంటే, ఏమి చేయాలని మేము ఇంతవరకు తర్జన భర్జన చేసినాను. మీకు ఇంకా ఏదైనా ఐడియా వస్తుందేమోనని చెపుతున్నాను. " జాతీయ చిహ్నాన్ని లేదా రాజ్యాంగం లేదా వ్యక్తి యొక్క ఏదో ఒక భాగాన్ని, లేదా జాతీయ నాయకుడు, లేదా రాష్ట్ర ఉన్నతాధికారి యొక్క వ్యక్తిత్వాన్ని దిగజార్చే విధంగా వుంటే" .

శ్రీ పోచం రెడ్డి సుబ్బారెడ్డి: సామాన్య ప్రజలకు వర్తించదా? ఉన్నతాధికారులకేనా ఈ చట్టం? మహిళల గురించి ఇంకా యాడ్ చేయవలసింది వుంటే యాడ్ చేస్తామన్నారు కదా?

శ్రీ కె. జానారెడ్డి: నేను చెప్పడం లేదు. మీరు అడిగినారు. చట్టంలో వున్న దానినే చెపుతున్నాను.

శ్రీ సి.హెచ్. సీతారాములు: చట్ట ప్రకారం చేస్తే కంట్రోల్ అయ్యేది కదా. చట్ట ప్రకారం చేయకపోవడం వల్ల ఈ సమస్యలు వస్తున్నాయి.

శ్రీ కె. జానారెడ్డి: గౌరవ సభ్యులకు, వాద ప్రతివాదాలకు సంబంధించిన అంశం కాదు. మీరు ఇపుడున్న నిబంధనలు, నియమావళి ఏమిటి అని అడిగారు. ఈ నియమావళిని మీకు వివరిస్తున్నాను. ఈ నియమావళిలో ఇంకా ఏమైనా అదనంగా చేర్చాలని మీరు రికమండ్ చేస్తే ఆ పాయింట్స్‌ను చేర్చమని కేంద్ర ప్రభుత్వానికి సిఫారస్ చేస్తాను. పూర్తిగా వినండి. దీని మీద వాదన చేస్తే ఇది ఏదో వెంటనే మీ మీద రుద్దుతున్నది కాదు కదా. "మహిళల గురించి తమ వర్ణనలతో పౌరులందరికి రాజ్యాంగపరమైన ఆవేదనను ఉల్లఘించి ప్రత్యేకించి మహిళల అప్రతిష్టాకర రూపాన్ని ప్రదర్శిస్తే " ఈ అంశాలన్నింటిని దృష్టిలో పెట్టుకుని తగినన్ని చర్యలు తీసుకోవడానికి ప్రభుత్వం కృషి చేస్తోంది. సభ్యులు ఇచ్చినటువంటి సూచనలను కూడా ప్రభుత్వం గౌరవిస్తుందని చెప్పుతున్నాను.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు: క్రైం వాచ్‌లో కేవలం హింసను చూపిస్తుంటే దాని వలన సొసైటీకి నష్టం జరుగుతోంది. దానిని అరికట్టడానికి కంట్రోల్ చేయడానికి మీ ఆఫీసర్స్‌తోను, ఎక్స్‌పర్ట్స్‌తో మీటింగ్ పెట్టి కంట్రోల్ చేయడానికి యాక్ట్ తీసుకువస్తే బాగుంటుంది.

శ్రీ దాడి వీరభద్రరావు: మంత్రి గారూ దీని మీద సెమినార్ పెట్టవలసిన అవసరం లేదు. చట్టాలున్నాయి.

శ్రీ కె. జానా రెడ్డి: మీరే సెమినార్ పెడుతున్నామన్నారు.

శ్రీ దాడి వీరభద్రరావు: మేము పెట్టలేదు సార్. ఏదో ఒక ఆర్గనైజేషన్ వాళ్ళు రేపు 10 గంటలకు సెమినార్ వుంది రమ్మనమని అంటే కౌన్సిల్ సమావేశం వుంది కాబట్టి రాలేమని చెప్పినాం. ప్రభుత్వం కూడా సెమినార్ పెట్టవలసిన అవసరం లేదు. చట్టాలున్నాయి. మీరు ఇన్‌ఫర్మేషన్ డిపార్ట్‌మెంట్ వారిని ప్రతిరోజు క్రైమ్ వాచ్‌లో వచ్చినటువంటి అంశాలను రికార్డు చేసి ఇవ్వమనండి. మీకు కూడా రికార్డుగా, ఆధారంగా వుంటుంది. ఇప్పుడున్న

చట్టాల ప్రకారం ప్రొహిబిట్ చేయడానికి అధికారం వుందని మంత్రి గారు చెప్పారు. క్రైమ్ వాచ్‌లో వచ్చే స్టోరీస్‌ను చట్టాన్ని ఉపయోగించి ప్రొహిబిట్ చేయండి. వెంటనే దాని మీద ఆర్డర్ వేస్తారా అని అడుగుతున్నాను.

డా. కె. నాగేశ్వర్‌రావు: అంబుడ్స్‌మన్ వ్యవస్థను ఏర్పాటు చేస్తే బాగుంటుంది.

శ్రీ దాడి వీరభద్రరావు: టీవి ఛానల్స్ వాళ్ళు సరిగా సహకరించడం లేదు ఇంత ఆందోళన చేస్తున్నా వారు ముందుకు రాలేదు కాబట్టి, మేము ప్రభుత్వాన్ని, ఇన్‌ఫర్మేషన్ డిపార్ట్‌మెంట్ వాళ్ళను రిక్వెస్ట్ చేసేది ఏమిటంటే సినిమాలకు సంబంధించి ఏ విధంగా సెన్సార్ బోర్డు వున్నదో అలాగే టీవీలో వస్తున్న ప్రోగ్రామ్స్‌కు సంబంధించి కూడా సెన్సార్ బోర్డు పెట్టండి. కచ్చితంగా వాళ్ళు ఏ ప్రోగ్రాం తయారుచేసినా ఆ ప్రోగ్రాం సెన్సార్ కావలసిందే. సెన్సార్ అయిన తరువాత మాత్రమే రిలే చేయాలి. ఆ విధంగా సెన్సార్ బోర్డ్ ఏర్పాటు చేయండి.

శ్రీ రుద్రరాజు పద్మరాజు: అధ్యక్షా, మనం రోజూ ఛానల్స్‌లో చూస్తున్నటువంటి ఈ 'నేరాలు-ఘోరాలు' అనే కార్యక్రమంలో వారు చూపిస్తున్న అశ్లీల దృశ్యాలు కాని, హింసా దృశ్యాలు కాని నిజంగా మహిళా లోకం తలదించుకునే విధంగా, సభ్య సమాజం తలదించుకునే రీతిలో వున్నాయి. వాటిని ఏ విధంగా నియంత్రించాలి? దీనికి కావలసిన నియంత్రణా చట్టం ఏమున్నది? సంబంధిత మంత్రి గారు చెప్పినట్లు 1995 లో చేసినటువంటి చట్టం గురించి మాకే తెలియదు. సామాన్య మానవునికి అర్థమయ్యే రీతిలో ఈ చట్టం ద్వారా ఈ 'నేరాలు-ఘోరాలు' ప్రసారం చేస్తున్నారో వారికి ఏ శిక్ష విధించవచ్చునో అనే దానికి కూడా అవగాహన కల్పించాల్సిన ఆవశ్యకత వున్నది. గౌరవ సభ్యులు దాడి వీరభద్రరావు గారు సెన్సార్ బోర్డ్ గురించి చాలా చక్కగా చెప్పారు. వారు చెప్పిన విషయాన్నే యాక్చువల్‌గా నేను కూడా చెపుదాం అనుకున్నాను. ఈనాడు సినిమాలకు సంబంధించి కేంద్ర ప్రభుత్వంలో ఇన్‌ఫర్మేషన్ అండ్ బ్రాడ్ కాస్టింగ్ మంత్రిత్వ శాఖ నియమించిన సెన్సార్ బోర్డ్ ఏ విధంగా వున్నదో అదే విధంగా రాష్ట్రాలకు కూడా ఒక విధమైన ప్రత్యేక ప్రతిపత్తి కలిగినటువంటి నియంత్రణా వ్యవస్థను ఏర్పాటు చేసినట్లయితే ఇటువంటి 'నేరాలు-ఘోరాలు' వంటి కార్యక్రమాలను నిషేధించడానికి అవకాశం వుంటుంది.

మ. 12.40

అదే విధంగా రాష్ట్రాలకు, టి.వి. ఛానల్స్‌లో ప్రదర్శింపబడుతున్నటువంటి కార్యక్రమాలైన నేరాలు-ఘోరాలు వంటి వాటిని పర్యవేక్షించడానికి, నియంత్రించడానికి ఒక విధమైన స్వతంత్ర ప్రతిపత్తి కల్గిన సెన్సార్ బోర్డును ఏర్పాటు చేసినట్లైతే కొంతవరకు నియంత్రించడానికి అవకాశం వుంది. నేను ఈ సందర్భంగా ఒకే ఒకటి సూటిగా మంత్రి గారిని అడగదలచాను. ఏమిటంటే, 1995వ సంవత్సరంలో దీనికి సంబంధించిన చట్టాన్ని ప్రవేశపెట్టడం జరిగింది. ఇంతకాలం నుండి ఆ చట్ట పరిధిలో ఎన్ని ఫిర్యాదులు ప్రభుత్వానికి అందుతున్నాయి? వచ్చిన వాటిలో ఎన్నింటిని నివృత్తి చేశారు? అనేటటువంటిది కూడా ప్రజల దృష్టికి రావలసి వుంది. రాబోయే రోజుల్లోనైనా ఈ నేర ప్రవృత్తిని తగ్గించడానికి, పిల్లలందరిని కూడా క్రమశిక్షణకు మారుపేరుగా తీర్చిదిద్దడానికి ఉపయోగపడే విధంగా చేయాలి. అదే విధంగా ఈనాడు చిన్న పిల్లలకు కూడా ఆ నేరాలు-ఘోరాలు అనే కార్యక్రమాన్ని చూసిన తరువాత అటువంటి ప్రవృత్తికి ఆకర్షితులై పిల్లలు తప్పిదాలు చేయడానికి కార్యక్రమాలు దోహదపడుతున్నాయి. ఇటువంటి కార్యక్రమాలన్ని ఏ చట్టం పరిధిలో ప్రదర్శించబడుతున్నాయో,ఎక్కడైనా తప్పు చేసినటువంటి ఛానల్స్‌ను నిషేధించడానికి కూడా వెనుకాడనటువంటి విధంగా చట్టాన్ని తీసుకురావల్సిన అవసరముంది. ఛానల్స్‌కు సంబంధించిన వారందరితో గౌరవ మంత్రి గారు ఒక సమావేశాన్ని ఏర్పాటుచేసినట్లైతే బాగుంటుదని, వారికి కూడా

జరిగేటటువంటి సమావేశం ఒక హెచ్చరికగా వుంటుందని మీ ద్వారా సభకు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ బి.మోహన్ రెడ్డి: అధ్యక్షా, మీడియ ప్రభావం ప్రజల్లో ఎంత పెరిగిపోతోందంటే, మంచి కంటే చెడు ఎక్కువ ప్రోత్సహించబడుతోంది. ఇప్పుడు ఎక్కడైనా మంచిగా కార్యక్రమం జరుగుతుంటే, మీడియా వాళ్లు ప్రవేశించగానే త్రోపులాట జరుగుతుంది, అది మొదటిది. ఇంక రెండవది ఏమిటంటే, రోజు రాత్రి పది గంటల తర్వాత టి.వి.ఛానల్స్‌ను తిలకించినట్లైతే, ఆడ,మగ తరతమ భేదం లేకుండా భయాందోళనకు గురిచేసేటటువంటి పరిస్థితి ప్రస్తుతం వున్నది. టి.వి.ల్లో ప్రదర్శింపబడుతున్న చిత్రాలు భయంకరంగా వుంటున్నాయి. తరువాత అటువంటి కార్యక్రమాలు చూడడం వల్ల యువతకు నేరాలు చేయవచ్చునేటటువంటి ఆలోచన, ఉద్దేశం కలుగుతుందేని మీ ద్వారా సభ దృష్టికి తీసుకువస్తున్నాను. గౌరవ హోం శాఖ మంత్రి గారు కేంద్ర ప్రభుత్వానికి వ్రాయవలిసి వుంటుందని చెప్పడం జరిగింది. నియంత్రించే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి కూడా వుండాలని నా అభిప్రాయం. చెడు జరిగితే నియంత్రించే అధికారం రాష్ట్రానికి వుండాలనేది నా భావన. గౌరవ హోం శాఖ మంత్రి గారు చెప్పిన విధంగా ఛానల్స్‌లో ప్రదర్శింపబడుతున్న కార్యక్రమాలపై ఛానల్స్ యాజమాన్యంతో, మీడియా వాళ్లతో ప్రభుత్వం ఒక సెమినార్ ఏర్పాటు చేసి, చెడు ప్రభావం చూపే కార్యక్రమాల నిలిపివేతకు చర్యలు తీసుకుంటే బాగుంటుదని మీ ద్వారా సభ దృష్టికి తీసుకువస్తున్నాను.

శ్రీ కె. జానా రెడ్డి: అధ్యక్షా, గౌరవ సభ్యులు కోరినట్లుగా, ఇప్పుడున్నటువంటి నియమ, నిబంధనలు ఇటు క్రిమినల్ చట్టంలో గాని, అటు కోర్టు చట్టంలో గాని వున్నటువంటి చట్టం పరిధిలో పోలీసులు ఏమి చేయగల్గితే దానికి పరిష్కారం దొరకుతుందనే ది నిష్ణాతులతో చర్చించి, దానిపై నిర్ణయం తీసుకుని, చర్యలు గైకొనడానికి ఏర్పాటు జరుగుతుంది. కానీ, గౌరవ సభ్యులు గమనించవల్సిందేమిటంటే, ఇటువంటి కొన్ని చట్టాలు కేంద్ర ప్రభుత్వ పరిధిలో వుంటాయి. ప్రస్తుతం చర్చించుకునేటటువంటి కేబుల్ టి.వి. చట్టం కేంద్ర ప్రభుత్వ చట్టంలోకి వస్తుంది. చట్టంలో వున్నటువంటి విషయాలకు అనుగుణంగానే రాష్ట్ర ప్రభుత్వాలు నడచుకునే విధంగా చట్టం వుంటుంది. ఆ చట్ట పరిధి దాటి నడచుకోవాలంటే, సిఫారస్ చేయాలనే అంశాన్ని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. దీనికి సమాచార శాఖ కార్యదర్శి ఆధ్వర్యంలో స్టేట్ లెవెల్ కమిటి ఒకటి వుంది. ఈ స్టేట్ లెవెల్ కమిటి వెంటనే సమావేశమై, చట్ట నిబంధనలకు అనుగుణంగా, టి.వి. కేబుల్ ఛానల్స్‌లో ప్రదర్శింపబడుతున్న కార్యక్రమాలను ఎటువంటి వాటిని అరికట్టవచ్చునో అనేటటువంటి నిష్ణాతులతో , పోలీసులతో కూర్చొని చర్చించి అందుకు నిబంధనలు అనుమతించే అన్ని అంశాలపైన వెంటనే చర్యలు తీసుకోవడానికి యూనిట్ ఆఫీసర్లకు ఆదేశాలివ్వడంతో పాటు, ప్రజలకు కూడా అవగాహన కల్పించి ప్రజలకు అభ్యంతరముంటే ఫిర్యాదులను కూడా స్వాగతిస్తామని సభకు తెలియజేస్తున్నాను. ఆ విధంగా ఇంకా అవసరమైన మార్పులు, చేర్పుల కొరకు మరొకసారి మీరందరూ స్టేట్ లెవెల్ కమిటికి అభ్యంతరాలుంటే తెలియజేయడమో, అవసరమైతే మిమ్ములను ఆహ్వానించి మీ అభ్యంతరాలను పరిగణనలోనికి తీసుకోవడం జరుగుతోంది.

శ్రీ దాడి వీరభద్రరావు: సార్, సమస్య ప్రక్క దోవ పడుతుంది. స్పష్టంగా కేబుల్ టి.వి.లో ప్రదర్శింపబడుతున్న కార్యక్రమాలైన క్రైం స్టోరీస్‌పై నిషేధం, నియంత్రణ వుంచుతామనేటటువంటి హామీని దయచేసి సభకు ఇవ్వవలసిందిగా మీ ద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ కె.జానా రెడ్డి: అధ్యక్షా, గౌరవ సభ్యులు గమనించాలి. ఇప్పుడు నేను చెప్పినటువంటి విషయాన్ని, నిబంధనలు, చట్టం వున్న దాంట్లో ఎక్స్‌పర్ట్స్‌తో చర్చించి, లీగల్‌గా క్షుణ్ణంగా చేసి, అందులో వున్న అంశాలు, వాటి క్రిందకు వస్తే వెంటనే చర్య తీసుకోవడం జరుగుతుందని సభకు ఇదివరకే తెలియజేయడం జరిగింది. ఒకవేళ పరిధిలోకి రాని అంశమైతే, ఏ విధంగా చేస్తే బాగుంటుందనే దానిపై ఆలోచించడానికి ప్రయత్నం చేయడంతో పాటు, సభ్యుల సలహాలను కూడా స్వీకరించడం జరుగుతుందని చెప్పడం జరిగింది. రెండవది, ఛానళ్లలో ప్రదర్శింపబడుతున్న కార్యక్రమాల్లో ఎక్కడన్నా అస్లీలత, అక్రమం వున్నట్లైతే, ఒకవేళ ప్రభుత్వాలు మరచిపోయినట్లైతే, కనువిప్పు కలిగించడం కొరకు ప్రజలు ఫిర్యాదులు ఎందుకు ఇవ్వకూడదనే దానిపై, ప్రజలకు చైతన్యం కల్గించే విషయంపై కూడా సభ్యులు అభిప్రాయాలు, సలహాలు తెలియజేయాల్సి వుంటుందని కోరడం జరిగింది. ప్రజల్లో కూడా చైతన్యం రావాలి. ఫిర్యాదులు ఇవ్వడానికి ప్రజలు ముందుకు రావల్సి వుంటుందని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

MR. CHAIRMAN: Now, tea-break for 10 minutes.

**(The House was adjourned at 12.48 pm for tea-break at 12.46 P.M. for 10 minutes).**

మ. 1.10

(After tea-break, the House re-assembled at 1.12 p.m. with the Hon'ble Chairman in the Chair)

ప్రకటనలు

**1. 4-09-2008 నాడు శాసన సభచే ఆమోదం పొందిన ప్రభుత్వ బిల్లుల గురించి.**

MR.CHAIRMAN: I have two announcements to make before this House.

1. I am to announce to the House that I have received a Message from the Hon'ble Speaker, Andhra Pradesh Legislative Assembly that in accordance with Rule 123 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, I transmit a copy in each of the following Bills as passed by the Legislative Assembly on 04th September, 2008 and signed be me:

1. The Andhra Pradesh Excise (Amendment) Bill, 2008 (L.A.Bill No.29 of 2008) (As passed by the Legislative Assembly).

2. The Andhra Pradesh Vaidya Vidhana Parishad (Amendment) Bill, 2008 (L.A.Bill No.31 of 2008) (As passed by the Legislative Assembly).

The above Bills will be taken up on 06th September, 2008 in the morning. Amendments to the above Bills will be received upto 4.30 p.m. today.

**2. శాసన పరిషత్తుచే మరియు శాసనసభచే ఆమోదించబడిన ప్రభుత్వ బిల్లుల గురించి.**

2. I am to announce to the House that I have received another Message from the Hon'ble Speaker, Andhra Pradesh Legislative Assembly that in accordance with Rule 142 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, I return herewith a copy in each of the following Bills as passed by the Legislative Council at its meeting held on 01st September, 2008 and passed by the Legislative Assembly on 04th September, 2008 without any recommendations and signed by me:

1. The Jawarlal Nehru Architecture and Find Arts University Bill, 2008 (L.C. Bill No. 4 of 2008)
2. The Jawaharlal Nehru Technological Universities Bill, 2008 (L.c. Bill No.5 of 2008).
3. The Andhra Pradesh Rural Electric Co-operative Societies (Temporary Provisions) (Amendment) Bill, 2008 (L.C. Bill No. 6 of 2008).

Now Petitions from the Hon'ble Members. Sri M.V.S. Sarma garu…

**అర్జీల సమర్పణ**

శ్రీ ఎం.వి.ఎస్. శర్మ : అధ్యక్షా, గిరిజన అభ్యర్థులు మైనింగ్‌లో శిక్షణ పొందిన తర్వాత ఉద్యోగాలు ఇస్తామని వారిని తీసుకువెళ్లారు. రెండేళ్లు శిక్షణ ఇచ్చి కూడా ఉద్యోగాలు ఇవ్వలేదు. వారు ట్రైనింగ్ సర్టిఫికెట్ ఇప్పించమని కోరుతున్నారు. పిటిషను పంపిస్తున్నాను.

(పిటిషన్ పంపించారు.)

శ్రీ వి. భూపాల్‌రెడ్డి : అధ్యక్షా, ఇస్నాపూర్‌లో పొల్యూషన్ వల్ల ఇబ్బంది పడుతున్నారు. ఈ పిటిషన్‌ను కమిటీకి రిఫర్ చేయాలని కోరుతున్నాను.

( పిటిషన్ పంపించారు.)

**70వ నియమం క్రింద సభ దృష్టికి తీసుకురాబడిన అంశములు**

**1. బోధనా ఆసుపత్రులలో ఎం.సి.ఏ. నిబంధనల ఉల్లంఘన గురించి.**

శ్రీమతి గల్లా అరుణ కుమారి (వైద్య విద్య, ఆరోగ్య బీమా శాఖ మంత్రి) : భారతీయ వైద్య మండలి మార్గదర్శక సూత్రాల ప్రకారం 2003-04 విద్యా సంవత్సరం నుండి రాష్ట్రంలోని అన్ని వైద్య కళాశాలల్లో డెర్మటాలజీ, వెనిరీయాలజీ, లెప్రసీ (డివిఎల్) లలో పిజి, డిగ్రీ, డిప్లొమొ కోర్సులను ప్రారంభించడానికి ప్రభుత్వం అనుమతి నిచ్చింది.

భారతీయ వైద్య మండలి 5-8-2005 తేది గల తన లేఖలో డాక్టరు ఎన్‌టిఆర్ హెల్త్ సైన్సెస్ విశ్వవిద్యాలయానికి ఈ క్రింది విధంగా తెలియజేసింది. ఒక స్పెషాలిటీలో పోస్టు గ్రాడ్యుయేట్‌ను కలిగి వుండటాన్ని కంబైన్డు స్పెషాలిటీ అంటే డెర్మటాలజీ, వెనిరీయాలజీ, లెప్రసీకు తత్సమానమయినదిగా పరిగణించాలనే అంశానికి సంబంధించి పోస్టు గ్రాడ్యుయేట్ మెడికల్ ఎడ్యుకేషన్ కమిటీ 26-3-2005 తేదీ గల తన సమావేశాలలో పరిశీలించడం జరిగింది. ఎండి (డెర్మటాలజీ) / ఎండి (వెనిరీయాలజీ) ఎండి (డెర్మటాలజీ అండ్ వెనిరియాలజీ) ని

కంబైన్డ్ స్పెషాలిటీ అంటే ఎండి డెర్మటాలజీ, వెనిరీయాలజీ, లెప్రసీ (డివిఎల్) కు సమానంగా పరిగణించేందుకు సిఫార్సు చేయాలని ఆ కమిటీ నిర్ణయించింది.

అన్ని ప్రభుత్వ వైద్య కళాశాలల డెర్మటాలజీ, వెనిరీయాలజీ డిపార్టుమెంట్ల ప్రొఫెసర్లతో తగు విధంగా సంప్రదింపులను జరిపిన తర్వాత, ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని వైద్య కళాశాలల్లోని డెర్మటాలజీ, వెనిరీయాలజీ డిపార్టుమెంట్లు రెండింటిని డెర్మటాలజీ, వెనిరీయాలజీ, లెప్రసీ (డివిఎల్) ఒకే డిపార్టుమెంటుగా విలీనం చేస్తూ 8-7-2008 తేదీ గల ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమ (ఇ2) శాఖ ఎంఎస్.నెం.243 జి.ఓ.లో ఈ క్రింది సూచనలతో ఉత్తరువులను జారీ చేయడమయింది.

1. అన్ని వైద్య కళాశాలలు ప్రస్తుతం వున్న డెర్మటాలజీ, వెనిరీయాలజీ యూనిట్లను కలిపివేస్తూ డిపార్టుమెంట్ ఆఫ్ డెర్మటాలజీ, వెనిరీయాలజీ లెప్రసీ (డివిఎల్) ను ప్రారంభించాలి. ఉస్మానియా వైద్య కళాశాలకు 4 డివిఎల్ యూనిట్లు, ఇతర వైద్య కళాశాలలకు 2 డివిఎల్ యూనిట్లు వుండాలి.

2. ప్రతి డివిఎల్ యూనిట్ భారతీయ వైద్య మండలి ప్రమాణాల ప్రకారం 30 పడకలను కలిగి వుండాలి. సూపరింటెండెంట్లను దానికి అనుగుణంగా ఆదేశించాలి.

3. అన్ని ఆసుపత్రులు ఫ్యాకల్టీ, రోగులు, బోధన కోసం అవసరమైన ఏర్పాట్లతో డెర్మటాలజీ, వెనిరీయాలజీ ఫ్యాకల్టీ కోసం డివిఎల్ డిపార్టుమెంటుకు కామన్ అవుట్ పేషెంట్ స్పేస్‌ను సమకూర్చాలి.

4. డెర్మటాలజీ డిగ్రీని భారతీయ వైద్య మండలి గుర్తించి, భారతీయ వైద్య మండలి తనిఖీ గడువు 2008 జులైలో వున్నందున, డివిఎల్ డిపార్టుమెంటు హెడ్‌గా ప్రతి సంవత్సరం రొటేషన్‌పై మొదటి సంవత్సరం డెర్మటాలజీ ప్రొఫెసర్ (ఉస్మానియా వైద్య కళాశాల డెర్మటాలజీలో సీనియరు మోస్టు ప్రొఫెసరు) హెచ్ఓడిగా వుండాలి.

5. భారతీయ వైద్య మండలి నిబంధనల ప్రకారం పోస్ట్ గ్రాడ్యుయేట్లను అన్ని యూనిట్లకు రొటేషను ద్వారా కేటాయించాలి. ఆ విధంగా, పోస్ట్ గ్రాడ్యుయేట్లు అందరూ, వారి 3 సంవత్సరాల కోర్సు కాలంలో అన్ని యూనిట్లకు రొటేషనులో కేటాయించబడతారు. ఏ సమయంలో కూడా పోస్ట్ గ్రాడ్యుయేట్ లేకుండా ఏ యూనిట్ వుండకూడదు.

6. ఇద్దరు ఇంటర్నల్ ఎగ్జామినర్లు వుండాలి. ఒకరు డెర్మటాలజీ ప్రొఫెసరు కాగా, ఒకరు వెనిరియాలజీ ప్రొఫెసరు. వీరిలో డివిఎల్ డిపార్టుమెంటు హెచ్ఓడి చేరి వుంటారు.

7. డిపార్టుమెంటు హెచ్ఓడి, ప్రొఫెసర్లందరికి గైడ్సుగా వ్యవహరించడానికి పోస్టు గ్రాడ్యుయేట్లను కేటాయించాలి.

8. డాక్టరు ఎన్.టి.ఆర్. హెల్త్ సైన్సెస్ విశ్వ విద్యాలయం / భారతీయ వైద్య మండలి ఇచ్చిన ఆదేశాలకు అనుగుణంగా బోధనా కార్యక్రమం, బోధన గంటలూ వుండాలి.

తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు మినహా, దేశంలోని అన్ని రాష్ట్రాలు ఎండి (డివిఎల్) కోర్సులు మాత్రమే కలిగి వున్నాయి. ఈ రెండు రాష్ట్రాలను 2003 నుండి ఎండి (డివిఎల్), డిడివిఎల్ కోర్సులను ప్రారంభించాలని ఎంసిఐ ఆదేశించింది.

2003 సంవత్సరం నుండి రాష్ట్రంలోని అన్ని వైద్య కళాశాలల్లో ఎండి (డివిఎల్), డిడివిఎల్ కోర్సులను ప్రారంభించి, అప్పటి నుండి డెర్మటాలజీలో ఎండి, డిప్లొమో, వెనిరీయాలజీలో ఎండి, డిప్లొమోల కోర్సులకు విడిగా అడ్మిషన్లను నిలిపివేయడమయింది. 2006 నుండి ఈ రోజు వరకు రాష్ట్రంలోని అన్ని వైద్య కళాశాలల్లో ఎండి డెర్మటాలజీలో విద్యార్థులు ఎవరూ లేరు. అందువల్ల రూపొందించిన నిబంధనలు డెర్మటాలజీ విద్యార్థుల ప్రయోజనాలకు విరుద్ధంగా లేవు.

8-7-2008 తేది గల ఎంఎస్.నెం. 243 జి.ఓ. ప్రకారం డెర్మటాలజీ, వెనిరీయాలజీ డిపార్టుమెంటుల విద్యా విషయక విలీనంగా వుంది. డెర్మటాలజీ సిబ్బంది ప్రయోజాలకు ఎటువంటి ప్రభావాన్ని చూపదు. డెర్మటాలజీ రోగులకు ఎటువంటి హానిని చేయలేదు.

ఎంసిఐ నిబంధనలను నెరవేర్చడానికి మాత్రమే ఎండి (డివిఎల్) డిడివిఎల్ కోర్సులను ప్రారంభించినందున, ఎంసిఐ నిబంధనలను ఉల్లంఘించలేదు.

మ.1.20

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, ఎమ్.సి.ఐ. రూల్స్ ప్రకారం డెర్మటాలజీ, వెనిరియాలజీ, లెప్రసీ ఈ మూడింటిని మెర్జ్ చేశారు. తమిళనాడులో ఏవిధంగా అనుసరించారో దానిని ఒక పర్యాయం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎగ్జామిన్ చేస్తే బాగుంటుంది. ఇక్కడ 25.6.2008న డైరెక్టర్ మెడికల్ ఎడ్యుకేషన్ వారు ప్రొఫెసర్స్‌తో మిటింగ్ కండక్ట్ చేయడం జరిగింది.30.04.08న లెటర్ వ్రాయడం జరిగింది. వారు వ్రాసిన రికమండేషన్స్‌కి విరుద్ధంగా ఒక జీ.ఓ. విడుదల చేశారు. దానిని మరో మారు ఎగ్జామిన్ చేయాలి. ఆల్‌రెడీ కొత్త కంబెన్డ్ కోర్సు ప్రారంభమైనందున కొత్త విద్యార్థులకు ఇబ్బంది లేదు. కానీ ఎగ్జిస్టింగ్‌గా ఉన్న వారు, రిటైర్ అయ్యే వారికి కొన్ని సమస్యలు ఉంటాయి. పి.జి. విద్యార్థులకు కొంత ఇబ్బంది ఉంటుంది. పేషంట్స్‌కి ఇబ్బంది కలిగే పరిస్థితి ఉంటుంది. వారికి వీరికి ఈక్వల్ చేసే పరి స్థితి ఉంది. ఎమ్.సి.ఐ. రూల్స్ ప్రకారం ఎమ్.డి., డివిఎల్ కోర్సుల్లో డెర్మటాలజీ ఓబిడి, 24 నెలల ట్రెయినింగ్ తీసు కొంటుంది. ఇన్ పేషంట్స్ వాటికి వెనిరాలజీకి ఆరు నెలలు మాత్రమే ఉంటుంది.

డెర్మటలజీ, కాస్మటాలజీ లాంటి ఆకర్షణీయమైన స్కిన్ బ్యూటిఫికేషన్ వంటి వాటిని ఈ కోర్సులో పెట్టడం జరిగింది.అందుకని, ప్రజంట్ జనరేషన్ ఈ డెర్మటాలజీ కోర్సుపై ఆసక్తిని కనబరుస్తున్నది. కాబట్టి, విద్యార్థులు వారికి ఎక్కువ టైమ్ డెర్మటాలజీపై కేటాయించాలని, వెనిరియాలజీపై తక్కువ టైమ్ కేటాయించాలని కోరుతున్నారు. ఎమ్.సి.ఐ. రూల్స్‌లో కూడా అదే ఉంది. కానీ ఇప్పుడు ఈక్వల్ టైమ్ కేటాయిస్తున్నారు. ఈక్వల్ టైమ్ పెట్టడం వల్ల వారు నష్టపోతున్నట్లు చెప్పడం జరిగింది. డెర్మటాలజీని ఎమ్.సి.ఐ. రెకగ్నైజ్ చేసింది. వెనిరీయాలజీని రెకగ్నైజ్ చేయ లేదు. టోటల్ 74 సబ్జక్ట్స్ కోర్సు కంటెంట్ ఉంటే, ఐదు సబ్జక్ట్స్ మాత్రమే వెనిరియాలజీ డిపార్ట్‌మెంట్‌కి సంబంధించి, 69 సబ్జక్ట్ డెర్మటాలజీకి సంబంధించి, బూటిఫికేషన్‌కి సంబంధించినవి ఉన్నాయి. కానీ ఈ జి.ఓ. ఎలా ఇచ్చారో అర్థం కావడం లేదు. దీన్ని మరో మారు ఎగ్జామిన్ చేయాలని కోరుతున్నాను.

ఎగ్జామ్ పేపర్స్‌ని వ్యాల్యుయేట్ చేసినప్పుడు కూడా వెనిరియాలజీ ప్రొఫెసర్స్ వాల్యు చేస్తే బాగుంటుంది. డెర్మటాలజీ ప్రొఫెసర్స్ డెర్మటాలజీ పేపర్స్‌ని వాల్యూ చేస్తేనే బాగుంటుందని తెలియజేస్తున్నాను. అలా కాకుండా వారి పేపర్స్‌ని వీరు, వీరి పేపర్స్‌ని వారు వాల్యూ చేసే సిస్టమ్‌ని ప్రవేశపెట్టారు. ఇది విద్యార్థులకు అన్యాయం చేసే విధంగా ఉంటుంది. అలాగే రెండూ కలిపేయడం వల్ల ఓ.పి. కూడా ఈక్వల్ చేస్తున్నారు. వెనిరియాలజీకి వెళ్లే పేషంట్ వేరుగా ఉంటారు. బూటిఫికేషన్‌కి వెళ్లే పేషంట్ వేరేగా ఉంటారు. రెండూ కంబైన్డ్ ఉన్న పరిస్థితుల్లో అటువంటి డాక్టర్స్ వచ్చే వరకు సపరేట్ ఓ.పి. కండక్ట్ చేస్తే ప్రజలకు అనుకూలంగా ఉంటుంది. 90 శాతం డెర్మటాలజీ కేసుల వస్తే, కేవలం పది శాతం వెనరాలజీ కేసులు వస్తున్నాయి. వారిని సపరేట్‌గా ఉంచాలి. ఈ విషయల్లో కొంత కన్‌ఫ్యూజన్ క్రియేట్ అయింది. ఉన్న పేషంట్స్‌కి, ప్రొఫెసర్స్‌కి, విద్యార్థులకు కూడా ఇబ్బంది కరంగా ఉంది. తమిళనాడులో ఏవిధంగా అనుసరించారో దానిని ఒక పర్యాయం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎగ్జామిన్ చేస్తే బాగుంటుంది. సంబంధిత ప్రొఫెసర్స్‌ని పిలిపించి మీ ఛేంబర్‌లో మంత్రి గారి సమక్షంలో ఒక సమావేశాన్ని ఏర్పాటు చేసి సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నాను.

పి.జి. చదివే విద్యార్థులు రెండు సంవత్సరాలు చదవాల్సిన సబ్జక్ట్‌ని తగ్గించేస్తున్నారని, ఆరు మాసాలు చదవాల్సిన దాన్ని ఒకటిన్నర సంవత్సరం చదవాలంటున్నారని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అకడమిక్ రిపోర్టు శాశ్వతంగా ఉండాలి. కాబట్టి నేను మరో మారు రిక్వెస్ట్ చేస్తున్నదేమంటే, మీ ఛేంబర్‌లో మంత్రి గారితో ఒక సమావేశాన్ని ఏర్పాటు చేయాలని కోరుతున్నాను.

శ్రీమతి గల్లా అరుణకుమారి : అధ్యక్షా, 2003 సంవత్సరానికి ముందు ఎమ్.డి. డెర్మటాలజీ, ఎమ్.డి. వెనిరియాలజీ కోర్సులు ఉండేవి. రాష్ట్రంలోని 50 కాలేజీల్లో డెర్మటాలజీ కోర్సుకి ఎమ్.సి.ఐ. రికగ్నిషన్ ఉంది. వెనిరియాలజీ కోర్సులకు రికగ్నిషన్ లేదు. ప్రతి కాలేజీలో డెర్మటాలజీ ఒక యూనిట్, వెనిరియాలజీ ఒక యూనిట్‌గా ఉంటాయి. ఉస్మానియాలో మాత్రం రెండు యూనిట్స్ డెర్మటాలజీ, రెండు యూనిట్స్ వెనిరియాలజీ ఉన్నాయి. ఎమ్.సి.ఐ. రూల్స్ కోర్టు ఆర్డర్స్ ప్రకారం వెనిరియాలజీ ఫ్యాకల్టీ, పి.జి. టీచర్స్ ఎగ్జామినర్‌గా, పి.జి. గైడ్‌గా ఉండాలి. డెర్మటాలజీకి మాత్రమే రికగ్నిషన్ ఉన్నందువల్ల ఈ సంవత్సరం ఎమ్.సి.ఐ. మన కాలేజీల్లో ఆరు ఎమ్.డి. డి.వి.ఎల్. సీట్స్ పది డిప్లమా సీట్స్ తగ్గించింది. ఈ రెండు డిపార్ట్‌మెంట్స్‌ని కలిపి డి.వి.ఎల్. డిపార్ట్‌మెంట్‌ని ఏర్పాటు చేయడం జరిగింది. ప్రతి కాలేజీలొ కనీసం రెండు యూనిట్స్ ఉన్నందవల్ల తగ్గించిన సీట్లను పెంచమని ఎమ్.సి.ఐ.ని కేంద్ర ప్రభుత్వాన్ని కోరడం జరిగింది.

ఈ సంవత్సరం జూలై మాసంలో డి.వి.ఎల్. రికగ్నిషన్ నిమిత్తం ఎమ్.సి.ఐ. ఇన్స్‌పెక్షన్ జరిగింది. దీని గురించి డెర్మటాలజీ ప్రొఫెసర్స్‌ని డిపార్ట్‌మెంట్ హెడ్స్‌గా చూపించాము. చదువు చెప్పే విషయంలో ఎమ్.సి.ఐ. రూల్స్ డీవియేట్ కాలేదు. రూల్స్ ప్రకారమే చదువు చెపుతున్నాము. ఆరు నెలలు వెనిరీయాలజీ, సంవత్సరానికి రెండు నెలలు డెర్మటాలజీ , రెండున్నర సంవత్సరాలుగా చెపుతున్నారు. అదీ కాకుండా ఎవరి పేషంట్స్‌ని వారే చూస్తున్నారు. తమిళనాడు రాష్ట్రంలో అనుసరిస్తున్న విధానాలు తప్పకుండా పరిశీలిస్తాం. వారు చెప్పినట్లు తప్పకుండా ఈ సంఘాల వారిని పిలిపించి వారి బాధ ఏమిటో విచారించి, గౌరవ సభ్యులెవరికైనా ఇంట్రస్ట్ ఉంటే వారిని కూడా పిలిపించి ఒక సమావేశాన్ని తొందరలో పెట్టడం జరుగుతుంది.

శ్రీ దాడి వీరభద్రరావు : ఛైర్మన్ గారి ఛేంబర్‌లో పెడితే బాగుంటుంది.

మిస్టర్ ఛైర్మన్ : నా ఛేంబర్‌లో ఎందుకు అక్కర లేదు. మీ ఛేంబర్‌లోనే మీటింగ్ పెట్టుకోండి

**2. విద్యా వాలంటీర్లు, డి.ఎస్.సి. 1998 మరియు అప్రెంటీస్ ఉపాధ్యాయుల గురించి.**

శ్రీ సి. దామోదర్ రాజనర్సింహ (పాఠశాల విద్యా మంత్రి) : అధ్యక్షా, రాష్ట్రంలోని ఉన్నత పాఠశాలల్లో మంజూరై ఖాళీగా ఉన్న 8715 ఉపాధ్యాయ పోస్టుల్లో ఇదివరకే విద్యా వాలంటీర్లను నియమించడం జరిగింది. అయినప్పటికీ, ఉన్నత పాఠశాలల్లో ఎక్కడైతే సబ్జెక్టు వారీగా మంజూరైన పోస్టులు లేవో అక్కడ విద్యార్థుల సంఖ్య ఆధారంగా అవసరాన్ని బట్టి అదనపు విద్య వాలంటీర్లను నియమించే విషయం ప్రభుత్వ పరిశీలనలో ఉంది. ప్రతి గ్రామంలో సంబంధిత పాఠశాలలనిర్వహణా కమిటీలు విద్యావాలంటీర్లను ఎంపికచేస్తాయి. సర్వ శిక్షా అభియాన్ (రాజీవ్ విద్యామిషన్)లో బి.ఇ.డి. అర్హత కలిగిన గ్రాడ్యుయేట్లకు ప్రతి నెల హానరోరియం కింద మూడు వేల రూపాయలు చెల్లిస్తున్నారు. అదే విధంగా ఉన్నత పాఠశాలల్లోని విద్యావాలంటీర్లకు కూడా ప్రస్తుత హానరోరియాన్ని పెంచే ప్రతిపాదన ప్రభుత్వ పరిశీలనలో ఉంది. విద్యావాలంటీర్లకు ఈ రెమ్యునరేషన్‌ను సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు చెల్లిస్తారు.

<u>**డి.ఎస్.సి. – 1998 అభ్యర్థుల క్రమబద్ధీకరణ**</u>

ప్రభుత్వం చేపట్టే ఏ నియామక ప్రక్రియలోనైనా నియామకాలు జరిగిన వెంటనే మెరిట్‌లిస్టులనేవేవీ అమల్లో లేనట్లుగా భావించడం జరుగుతోంది. అలాగే ఏ నియామక ప్రక్రియలోనైనా ఏలాంటి వెయిటింగ్ లిస్టుల్ని నిర్వహించకూడదంటూ ప్రభుత్వం ఉత్తర్వులిచ్చింది. ఈ విధానాన్ని న్యాయస్థానం ఆమోదించింది. డి.ఎస్.సి1998 అభ్యర్థుల్ని క్రమబద్ధీకణ చేసే విషయంలో ఎదురయ్యే న్యాయపరమైన సమస్యలు గతంలో జరిగిన డి.ఎస్.సిలు మరియు రాబోయే డి.ఎస్.సి.ల అభ్యర్థులకు కూడా వర్తిస్తుండటం వల్ల ప్రభుత్వం ఈ విషయమై న్యాయశాఖను సంప్రదించిన అనంతరం నిర్ణయం తీసుకొంటుంది.

<u>**ఉపాధ్యాయుల అప్రెంటీస్‌షిప్**</u>

1994వ సంవత్సరం నుండి రెగ్యులర్ ఉపాధ్యాయులను రెండు సంవత్సరాల కాలానికి గాను అంపెంటీస్ షిప్ ప్రాతిపాదికన నియమించడం జరుగుతోంది. అలాగే రెండు సంవత్సరాల అప్రెంటీస్‌షిప్ పిరియడ్ అనంతరం ఉపాధ్యాయుల సర్వీసుల్ని క్రమబద్ధీకరణ చేయడం జరుగుతోంది. ప్రభుత్వం అప్రెంటీస్‌షిప్ ఉపాధ్యాయులకు చెల్లించే రెమ్యునరేషన్‌ను 90 నుండి 100 శాతానికి పెంచింది. అప్రెంటీస్‌షిప్ విషయమై ప్రభుత్వం ఇప్పటికే ఉపాధ్యాయ సంఘాలు మరియు ప్రజా ప్రతినిధులతో అనేక సమావేశాలు నిర్వహించింది. అప్రెంటీస్‌షిప్ కాలాన్ని పెన్షన్ సర్వీసుకు లెక్కించే విషయం ప్రభుత్వ పరిశీలనలో ఉంది.

మ. 1.30

శ్రీ దాచూరి రామి రెడ్డి : అధ్యక్షా, గతంలో విద్యా శాఖ నిర్వహణ తీరు తెన్నుల గురించి చర్చిండానికి మాత్రమే అవకాశం వుండేది. మొదటి సారిగా కొన్ని నిర్దిష్టమైన ఉపాధ్యాయులకు సంబంధించిన సమస్యలను గురించి చర్చించడానికి అవకాశం ఇచ్చినందుకు మీకు మా తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

ఇక్కడ కొన్ని విద్యా శాఖ వారు రీసర్చి చేసి, కొన్ని పదాలను సృష్టి చేసి ఉపాధ్యాయులకు చాలా అన్యాయం చేస్తున్నారనే విషయాన్ని మంత్రి గారు గమనించాలి. అప్రెంటిస్ ఉపాధ్యాయులనే మాట వాడారు. ఎఫ్ ఆర్ లో గాని , ఇంక ఎక్కడైనా గాని అప్రెంటిస్ అంటే రెగ్యులర్ టీచర్సుకు కావలసిన క్వాలిఫికేషన్ తక్కువగా వున్నప్పుడు వాళ్లు కొంత శిక్షణ పొంది , పూర్తి స్థాయి అర్హత సంపాదించిన తర్వాత వారిని ఉద్యోగంలో నియమించబడినట్లయితే , అలాంటి వారిని మాత్రమే అప్రెంటిస్ అంటారు. వాళ్లకు ఏ రోజు ఉద్యోగంలో చేరతారో అక్కడ నుంచే సర్వీసు లెక్కించబడుతుంది. కాని మన దగ్గర ఈ టీచర్సు అందరూ రిటైర్డ్ వెకెన్సీలలో కాంపిటీటివ్ ఎగ్జామినేషన్‌లో సెలక్టు కావడమే కాకుండా, అందరూ కూడా పూర్తి విద్యార్హతలు కలిగి వుండి , ప్రత్యేకంగా వారికి ఎటువంటి ట్రెయినింగుతో నిమిత్తం లేకుండా , విద్యా బోధన చేస్తున్నటువంటి వారికి, ఈ అప్రెంటిస్ అనేటువంటి తోక తగిలించడం వల్ల ఇప్పుడు చాలా అనర్థాలు వచ్చాయి.

ఇంకో విచిత్రమైన విషయం కూడా మంత్రి గారు గమనించాలి. ఇతర డిపార్ట్‌మెంట్స్‌లో వుండే అప్రెంటిస్ టీచర్సు సర్వీసు వాళ్ల అపాయింట్ అయిన తేదీ నుంచి తీసుకుంటారు తప్ప, అప్రెంటిస్ కాలానికి తీసుకోరు. కాని మన ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్‌లో అప్రెంటిస్ కాలాన్ని కూడా పరిగణించి , ఫ్రం డేట్ ఆఫ్ జాయినింగ్ నుంచి రెగ్యులరైజ్ చేస్తారు. ఒక రెగ్యులరైజ్ అయిన సర్వీసును ఆటోమేటిక్ అడ్వాన్స్‌మెంట్‌కు కలపమని అడిగినా, లేక పోతే పెన్షన్‌కు కలపమని అడిగినా రూల్స్ ఒప్పుకోవడం లేదు , ఫైనాన్సు ఒప్పుకోవడం లేదని వాదించడం అన్నది చాలా విచిత్రం గా వుంది. అందువల్ల ముందు ఈ అప్రెంటిస్ అనే పదాన్ని ముందు తొలగించి , వీళ్లను కావాలంటే టెంపొరరీ టీచర్సు అని పెట్టండి. లేకపోతే, ఈ ఒక్క సాకుతోనే వాళ్లకు పెద్ద అన్యాయం జరుగుతుంది. ఈ రోజు దాదాపు లక్ష మంది ఉపాధ్యాయులు 1994 నుంచి చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఆ అప్రెంటిస్ కాలాన్ని, మీ గవర్నమెంటు పొదుపు చేసుకోవడానికి ఆ కాలంలో ఎరియర్స్ ఇవ్వకపోయినా, 2 సంవత్సరాలు దాటిన తర్వాత నోషనల్ ఇంక్రిమెంట్ ఇవ్వడానికి , అప్రెంటిస్ అనే పదాన్ని తీసి వేయాలి.

ఒకటే పాయింట్ అండీ, రెగ్యులరైజ్ చేస్తే ఏ తేదీ నుంచి చేస్తున్నారు? రెగ్యులర్ అయిన ఎంప్లాయీకి ఇంక్రిమెంట్సు కట్ చేసే అధికారం మీకు వుందా? వీళ్లకు ఏదో డబ్బు ఖర్చు అవుతుంది అనుకుంటే, వీరందరూ రెగ్యులర్ పోస్టులలో అపాయింట్ అయిన వారే గానీ మరోటి కాదు. ఎన్.టి. రామారావు గారు అప్పుడు 20 వేల మంది పైన అపాయింట్ చేశారు. కాని వారు వారిని రెగ్యులర్ పోస్టులలో అపాయింట్ చేయలేదు. రూ. 394 చొప్పున సెపరేట్‌గా అపాయింట్ చేశారు. అందువల్ల వాళ్లను సమంగా అబ్జార్బ్ చేశారు. కాని ఇక్కడ వీళ్లు రిటైర్డ్ పోస్టులలో అపాయింట్ అయ్యారు కాబట్టి , వీళ్ల సర్వీసు పరిగణిస్తున్నారు కాబట్టి , వీళ్లకు మొత్తం నోషనల్ ఇంక్రిమెంట్, పెన్షన్ ఆటోమేటిక్‌గా రెగ్యులర్ టీచరుకు అర్హత వున్న ప్రతి దానినీ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద వుంది.

ఇంకొక విషయం అధ్యక్షా! కొఠారి కమిషన్ ఏం చెప్పింది? ఉపాధ్యాయుడు సక్రమంగా పాఠాలు చెప్పాలంటే, వారికి కావలసిన అర్హతలుండాలి, సోషల్ స్టేటుస్ వుండాలి. సంతృప్తిగా జీవితం వుంటేనే ఆ విధంగా చెప్పగలడు అన్నారు. మరి మీరు ఈ విధంగా ఉపాధ్యాయులకు అరకొర జీతాలు ఇచ్చి, వృత్తి భద్రత లేకుండా చేసి, వారు నాణ్యమైన చదువు చెప్పడం లేదు , గవర్నమెంటు పాఠశాలల్లో చదువు రావడం లేదు అంటే ఎలా వస్తుంది అధ్యక్షా?

ఇంకోటి విద్యా వాలంటీర్సు అన్నారు. ఆ పదమేదో నాకు అర్థం కాలేదు. మీరు ఎవరైనా డిక్షనరీ తెలిసినటువంటి వారు చెప్పండి. స్వచ్ఛంధంగా సేవచేసే వారిని వాలంటీర్స్ అంటారు. వాలంటీర్ ఆర్గనైజేషన్ అంటారు. వీళ్లు అలాకాదు. వీళ్లను ఖాళీలలో నియమించడానికి టెస్టులు పెట్టారు. టెస్టులు పెడితే అందులో పాస్ అయి, క్యూలో నిలబడి సెలక్టు అవుతున్న వారికి వాలంటీర్ అని పేరు ఎందుకు పెట్టారో నాకు తెలియడం లేదు. ఇది కావాలని చేస్తున్న దుర్మార్గం . కాబట్టి, విద్యా వాలంటీర్ అనే పేరు తీసి వేసి వీళ్లను కూడా టీచర్ అనండి. వాళ్లను కాంట్రాక్టు టీచర్ అంటారా? టెంపొరరీ అంటారా? ఇంకోటి అంటారో టీచరు అనండి. ఏదైనా గానీ టీచర్ అనండి. ఈ వాలంటీర్ అనేది చాలా అన్యాయం చేస్తుంది కాబట్టి, ఆ వాలంటీర్ అనే పదాన్ని తొలగించండి.

మీరు గమనించాల్సింది,మన రాష్ట్రంలో 70 వేల పాఠశాలలున్నాయి. వీటిలో గత సంవత్సరం రిక్రూట్‌మెంట్ జరగలేదు. గత సంవత్సరం వున్న విద్యా వాలంటీర్స్ సంఖ్యను ఈ సంవత్సరం నాల్గవ వంతుకు కుదించాల్సిన అవసరం ఏమి వచ్చింది? రెగ్యులర్ టీచర్సును నియమించిన తర్వాత , వాళ్లను తీసి వేయడం వేరే విషయం . వారు లేకుండా ఈ వున్న వారిని తీసి వేయడం మూలంగా ఖాళీలు ఉండిపోతాయి. దానితో విద్యార్థులకు బోధనలో ఇబ్బంది కలుగుతుంది. అదనంగా సక్సెసర్ అని ఇంగ్లీష్ మీడియం పెట్టి, రెగ్యులర్ టీచర్సు లేకపోవడం భావ్యం కాదు. లాస్ట్ ఇయర్ ఎంత మంది విద్యా వాలంటీర్సును అపాయింట్ చేశారో ఈ సారి కనీసం అంత మందిని కూడా అపాయింట్ చేయలేదు. జూన్ మాసంలో అపాయింట్ చేయవలసింది, ఇప్పుడు సెప్టెంబర్ మాసం వస్తున్నది. ఇప్పటికి కూడా ఇంకా అపాయింట్ చేయలేదు. ఇంకా మేం ఆలోచిస్తాం, మే పరిగణిస్తాం అనడం ఎంతవరకు సబబు?

సార్, మీరు జీతాల విషయంలో కూడా ఎలిమెంటరీ వారికి రూ. 3 వేలు అప్పుడే జీవో ఇచ్చారు. హైస్కూలు వారికి పరిశీలిస్తారట. ఈ రెండు శాఖలూ విద్యా వ్యవస్థలోనే వుంటే ఒకరికి పరిశీలన చేయడం ఏమిటి? ఒకరికి ఇవ్వడం ఏమిటి? ముందు మీరు ఈ పదాలను తీసివేయాలి. పేదలకు నాణ్యమైన విద్య అందాలి. ఈ విద్యా వాలంటీర్సుకు సంబంధించి వ్యవస్థ గురించి , దానిలో ఉన్న కష్ట సుఖాలను గురించి మా మిత్రులు చెబుతారు. మీరు ఈ రెండు పదాలను తొలగించి. కాంట్రాక్టు ఎంప్లాయీ అనిపెట్టండి. అప్రెంటిస్ అనే పదం తొలగించి, వారికి అన్ని రకాలైన వృతి పద్ధతులు కల్పించాలని కోరుతున్నాను.

శ్రీ విటపు బాల సుబ్రహ్మణ్యం : అధ్యక్షా, ఈ రోజు గురు పూజోత్సవం . ఈ విద్యా వాలంటీర్సు గురువులా కాదా? టీచర్ అనే పేరే లేనప్పుడు ఈ గురు పూజ ఉత్సవానికి వారు అనర్హులా? ఒక విషయాన్ని నేను ప్రస్తావించ దలచుకున్నాను. స్కూల్ ఎడ్యుకేషన్ డిపార్టుమెంట్‌లో వున్న ఒక ప్రధానమైన సమస్య ఏమిటంటే . స్కూల్సులో తగినంత మంది టీచర్సు లేకపోవడం . ఇదే మెయిన్ ప్రాబ్లెం . ఎంత సేపు చర్చించుకున్నా, కీలకమైన సమస్య ఏమంటే, స్కూల్సులో తగినంత మంది టీచర్సు లేకపోవడమే. 2 లక్షల 50 వేల మంది రెగ్యులర్ టీచర్సు వుంటే, 74 వేల మంది విద్యా వాలంటీర్సు వున్నారు. అంటే వన్ థర్డ్ విద్యా వాలంటీర్సుతోనే మన స్కూల్సు నడుస్తున్నాయి. అంటే విద్యా వాలంటీర్సు వ్యవస్థ అంత కీలకంగా మారింది.

ఈ విధంగా మారిన సందర్భంలో మనం వారికి సంబంధించి తీసుకునే నిర్ణయం మొత్తం విద్యా రంగం మీద ప్రభావితం అయ్యే పరిస్థితి వుంది. కాబట్టి మేం ఏం చెబుతున్నాం అంటే, ఇంటర్మీడియట్ బోర్డులో ,

హైయ్యర్ ఎడ్యుకేషన్‌లో కాంట్రాక్టు లెక్చరర్సుకు సంబంధించి వారు ఒక స్పష్టమైన విధానాన్ని ఏర్పరచుకున్నారు. వారు ఏర్పరచుకున్న పద్ధతిని స్కూల్ ఎడ్యుకేషన్ వారు కూడా పరిశీలించమని చెప్పి మేం అడుగుతున్నాం .

అందులో కూడా క్వాలిఫైడ్సును మాత్రమే విద్యా వాలంటీర్సుగా నియమించండి. విద్యా వాలంటీర్సు అనే పదం తీసి వేసి కాంట్రాక్టు అనే పదం పెట్టండి. స్కూల్సు తెరిచే నాటికి విద్యా వాలంటీర్సును నియమించండి. మొత్తం ఎన్ని పోస్టులు ఖాళీగా వున్నాయో వాటిలోనూ, ఇంకా ఎన్ని పోస్టులు అవసరమో వాటిలోనూ కూడా, ఇంటర్మీడియట్ బోర్డు వారు లెక్క వేసినట్లుగా , జూన్ రెండవ తేదీకి ఇంటర్మీడియట్‌లో కాంట్రాక్టు లెక్చరర్సును నియమిస్తున్నారు. మొత్తం ఎన్ని పోస్టులన్నాయో, వాటన్నింటిలో కాంట్రాక్టు లెక్చరర్సును నియమిస్తున్నారు. ఆ విధంగా మీరు విద్యా వాలంటీర్సును, కాంట్రాక్టు టీచర్సు పేరుతో నియమించినట్లైతే ఎడ్యుకేషన్ సిస్టమ్ మొత్తం రేషనలైజ్ అవుతుంది. మీరు ఏ పరిస్థితిలో ఏ విధంగా చేసినా కూడా ఏడాదికి 7 లేక 8 వేల పోస్టులు ఖాళీ అవుతున్నాయి. వాటిని లీగల్‌గా భర్తీ చేయడానికి మనకు 116 సమస్యలు ఎదురు అవుతున్నాయి.

అదే సందర్భంలో మన టీచర్సుకు ఎంత ఇబ్బంది కరంగా వుంది అంటే, ఈ స్కూల్సు తెరిచిన తర్వాత , ఇప్పటికి 60 వేల మంది రెగ్యులర్ టీచర్సు ఎలక్షన్ డ్యూటీ, అంటే ఎలక్షన్ కార్డులు రాసే పనిలో వున్నారు. మరి వాళ్లూ లేక, విద్యా వాలంటీర్సు లేక స్కూల్సు ఎలా నడుస్తాయి? కాబట్టి రకరకాల పనుల లోకి 11,050 మంది టీచర్సును మనం వయోజన విద్య కోసం కేటాయించాం . భారత దేశంలో ఇలా ఎవరూ చేయలేదు. రెగ్యులర్ టీచర్సును వయోజన విద్యకు పంపించిన పరిస్థితి మనకు వుంది. ఇంకా రకరకాల పనులకు వారిని నియమిస్తున్నాము.

రెగ్యులర్ టీచర్సును ఆ విధంగా నియమించడం మూలంగా స్కూల్సు దివాలా తీసే పరిస్థితి వస్తే , విద్యా వాలంటీర్సే అంతో ఇంతో విద్యా భిక్ష పెడుతున్నారు. అందువల్ల వారి జీతాన్ని కాంట్రాక్టు లెక్చరర్సుకు పెట్టినట్లుగానే ఒక రేషనల్ పద్ధతిలో, రెగ్యులర్ లెక్చరర్సుకు , కాంట్రాక్టు లెక్చరర్సుకు వారు ఏ దామాషాలో పెట్టారో, అలాగే మీరు కూడా ఒక రూ.5 వేల వంతున పెట్టండి. రెగ్యులర్‌గా వారిని అపాయింట్ చేయండి. ప్రతి పోస్టులో వాళ్లు వుండేట్లుగా, సిస్టమిటైజ్ చేయండి. మాకు ఒక భయం వుంది. రేపు మొత్తం వ్యవస్థ వీళ్లతోనే నడుస్తుందేమోనని, రెగ్యులర్ టీచర్సు పోతారేమోనని భయం కూడా వుంది. అయినప్పటికీ, వున్న వ్యవస్థను ఒక సిస్టమటైజ్ చేయవలసిందిగా కోరుతున్నాం . దాని ద్వారా విద్యా రంగం బాగుపడుతుంది. పిల్లలకు ఉపయోగపడుతుందని తెలియజేస్తున్నాను. ఆ రకమైన ప్రొసీజర్‌ను ప్రవేశ పెట్టవలసిందిగా తమ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ బి. మోహన్ రెడ్డి : అధ్యక్షా, రాష్ట్రంలో విద్యా వాలంటీర్సు, అప్రెంటిస్‌షిప్ టీచర్సు అనే విద్యా విధానం ఆంధ్ర ప్రదేశ్‌లోని విద్యా ప్రమాణాలను దెబ్బతీస్తున్నది. అయితే, ఈ డిపార్ట్‌మెంట్‌లో అప్రెంటిస్ విధానం లేదు. విద్యా శాఖలో మాత్రమే వుంది. మరి తక్కువ జీతం ఇస్తున్నప్పటికీ వారికి రెండు నోషనల్ ఇంక్రిమెంట్సు ఇవ్వవలసిందిగా ఉపాధ్యాయ సంఘాలు ప్రభుత్వం పై ఒత్తిడి తెస్తున్నాయి. వారు సర్వీసు చేస్తున్నారు. వారు ఫుల్లీ క్వాలిఫైడ్ టీచర్సు. ఏదో ప్రభుత్వం వద్ద డబ్బులు లేవు కాబట్టి, తక్కువ జీతం ఇస్తున్నారని మంత్రి గారికి మనవి చేస్తున్నాను. అంతమాత్రాన వారు చేసిన పనికి వారికి ఇంక్రిమెంట్సు లేవు అనడం చాలా బాధాకరమైన విషయం . 8, 16, 24 తేదీలలో ముఖ్యమంత్రి గారిని కలసి ఒత్తిడి తీసుకు వస్తే , విద్యా మంత్రి గారి సహాయ సహకారాలతో రూ. 32 కోట్లు నిధులు వారికి విడుదల చేయడం జరిగింది. రెండు నోషనల్ ఇంక్రిమెంట్సు వారి సర్వీసులో ఇచ్చినట్లైతే బాగుంటుంది. ఆ విధంగా ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం ముందుకు రావడం లేదు. ఇది చాలా

బాధాకరమైనన విషయం . ఖచ్చితంగా 1994 సంవత్సరం నుంచి వారు పని చేస్తున్న అప్రెంటిస్ టీచర్సుకు రెండు నోషనల్ ఇంక్రిమెంట్సు ఇప్పించాల్సిందిగా మీ ద్వారా విద్యా మంత్రి గారిని కోరుతున్నాను.

మ. 1.40

అసలు అప్రెంటీస్‌షిప్ విధానం ఎట్లా వచ్చిందంటే, 1994లో ముఖ్యమంత్రైన శ్రీ కోట్ల విజయభాస్కర్ రెడ్డి గారు, అప్పటి సెక్రటరీ డా.శ్రీధర్ శర్మ గారు మమ్ములను పిలిపించి, ఈ విధానాన్ని ఎండా కాలం వరకు తీసేస్తాం, జి.వో.నెం.225 ఇస్తున్నాము, దీని కొరకు పెద్ద ఉద్యమాలు చేయాల్సిన అవసరంలేదని, నచ్చచెప్పారు. కాని, 1994 పోయింది, 2008 వరకూ కొనసాగుతుంది. ఎన్ని ఉద్యమాలు చేసినప్పటికీ, ముఖ్యమంత్రులు మారినప్పటికీ, ఆ విధానం మాత్రం మారడం లేదు. కాబట్టి, రెండు నోషనల్ ఇంక్రిమెంట్లు కచ్చితంగా ఇవ్వాలని తమరి ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

రెండవది, ఈ అప్రెంటీస్‌షిప్ విధానం ద్వారా, కేవలం జీతం తక్కువ మాత్రమే కాకుండా, జిపిఎఫ్ సౌకర్యం కోల్పోతున్నారు. విద్యామంత్రిగారు చొరవ తీసుకొని జిపిఎఫ్ సౌకర్యం కల్పించాలి. జిపిఎఫ్ సౌకర్యంలేకపోవడం వల్ల, అటు ఇన్‌కం ట్యాక్స్ రాయితీ కోల్పోతున్నారు. ఇక్కడ ఒక సౌకర్యం లేకపోవడం వల్ల, మరో సౌకర్యం కోల్పోతున్నారు. అసలే జీతం తక్కువగా ఉంది, జిపిఎఫ్ విధానం కల్పించకపోవడం ఏమిటి? 01-09-2004 నుండి కంట్రిబ్యూటరీ పెన్షన్ అంటున్నారు, 01-09-2004 కంటే ముందు అపాయింట్ అయిన టీచర్లకైనా పాత పెన్షన్ ఇవ్వాలి. విద్యామంత్రిగారు ఇవ్వడానికి రెడీగా ఉండి, వారు కృషి చేస్తున్నారు, దానిని మెటీరియలైజ్ చేయవలసినదిగా నేను కోరుతున్నాను.

మరొక విషయం, విద్యా వాలెంటీర్ల విషయం మా మిత్రులు చెప్పారు. డిపార్ట్‌మెంట్‌లో విద్యా వాలెంటీర్లు, కాంట్రాక్ట్ టీచర్లు ఉంకూడదు, కాంట్రాక్ట్ టీచర్లేమిటి అధ్యక్షా ఇది. పని ఉన్నప్పుడు కాంట్రాక్ట్‌కి పెట్టుకోవడాని, తరువాత తీసివేయడానికి ఇదేమైన బిజినెస్సా, వ్యాపారమా? టీచరనే పదం పెట్టండి, కావాలంటే జివోలో జూన్‌లో పెట్టి, ఏప్రిల్‌లో తీసేస్తామనే పదం వాడండి. ఈ కాంట్రాక్ట్ టీచరు, విద్యావాలెంటీర్, స్పెషల్ విద్యావాలెంటీర్ అని ఎన్ని రకాల పేర్లు వాడుతున్నారు అధ్యక్షా. దీంట్లో, విద్యావాలెంటీర్‌కి ఒకే రకమైన జీతం ఉన్నదా? అంటే, ఒకళ్లకు రూ.1500/-, ఒకళ్లకు రూ.2000/- , రెండున్నరవేలు, మూడువేలు ఈవిధంగా రకరకాలుగా ఉన్నది కాబట్టి, పూర్తి అర్హతలు ఉన్న వారినే అపాయింట్ చేసినట్లయితే, తద్వారా విద్యా ప్రమాణాలు పెరగడానికి, అవకాశం ఉంటుందని చెప్పి, తమరి ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను. కనీసం అప్రెంటీస్‌షిప్ టీచర్లకైనా పాత పెన్షన్ విధానం వర్తించేయాలని డిమాండ్ చేస్తున్నాను.

శ్రీ ఎం.వి.యస్.శర్మ: అధ్యక్షా, మంత్రిగారు ఇచ్చిన సమాధానంలో డిఎస్సి-1998 వాళ్లకు సంబంధించి, వారిచ్చిన వివరణ చాలా నిరాశాజనకంగా ఉంది. ముఖ్యమంత్రి డా.వైఎస్.రాజశేఖర్ రెడ్డిగారు ఎన్నికల ముందు చాలా స్పష్టమైన హామీలిచ్చారు. 1998 క్వాలిఫైడ్ అభ్యర్థులందరికీ న్యాయం చేస్తామని, అది అమలు జరపడానికి కూడా ముఖ్యమంత్రిగారు ప్రయత్నం చేసారు. అది మధ్యలో ఆగిపోయింది, ఆ ప్రయత్నాన్ని కొనసాగించాలి. ప్రస్తుతం, 1998లో సెలెక్ట్ అయిన క్వాలిఫైడ్ అభ్యర్థుల వయస్సు 35 నుండి 40 సంవత్సరాలు ఉంటుంది, వారు నడి వయస్సులో ఉన్నారు. వాళ్లు రోడ్డు మీద పడే పరిస్థితిలో ఉన్నారు. వాళ్లను రూ.1500/-లతో పనిచేయమంటున్నారు, వాళ్లకు ఉద్యోగ భద్రత లేదు. ఇది మానవత్వం అనిపించుకోదు. వారిని ప్రత్యేక కేస్‌గా పరిగణించి ప్రభుత్వం వారికి ఉద్యోగ భద్రత కల్పించాలి, వారందరినీ వెంటనే పనులలో చేరమని ఆదేశాలు ఇవ్వాలి.

మొన్న మంత్రిగారు మాట్లాడినప్పుడు కూడా, పరిశీలించి, ముఖ్యమంత్రిగారితో మాట్లాడి న్యాయం చేస్తామన్నారు. మరి విద్యా సంవత్సరం మధ్యలోకి వచ్చేసింది. ఇప్పుడు గనుక తప్పిపోతే, ఇక వాళ్లు, వారి కుటుంబాలతోసహా రోడ్డు మీద పడాలి, చాలా అన్యాయమైన పరిస్థితిలో వారు ఉన్నారు. ప్రస్తుతం, నిరవధిక ఆమరణ నిరాహారణ దీక్షలో వారు కూర్చున్నారు. ఏలాగు మేము చచ్చిపోయేదే, అదేదో ఇక్కడే దీక్షలో కూర్చొని చచ్చిపోతామనే డెస్పరేట్ స్టేజ్‌లో వారున్నారు. ఇది ప్రభుత్వానికి మంచిది కాదు. దీని విషయంలో ప్రభుత్వానికి భిన్నాభిప్రాయం ఉంటే అది వేరు, ముఖ్యమంత్రి గారు, విద్యాశాఖ మంత్రిగారు అందరు కూడా గత కాలంలో వారికి అన్యాయం జరిగిందని చాలా స్పష్టంగా ఒప్పుకొని, న్యాయం చేస్తామని చెప్పినతరువాత, న్యాయపరమైన చిక్కులు ఇంకొకటి ఉంటే, వాటిని అధిగమించడానికి కొంచెం సమయం తీసుకున్నా, తాత్కాలికంగానైనా వారికి ఉపాధి గ్యారంటీ చేసి, వారిని ప్రత్యేకమైన ఉపాధ్యాయులుగా పరిగణించి, వెంటనే వాళ్లందరికీ అపాయింట్‌మెంట్ ఆర్డర్స్ ఇప్పించే విధంగా సర్క్యులర్ జివో జారీ చేయాలని తమరి ద్వారా విద్యామంత్రిగారిని విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ కె.జార్జి విక్టర్: అధ్యక్షా, అవకాశం ఇచ్చినందుకు తమరికి ధన్యవాదాలు. నేను ఎక్కువగా మాట్లాడను కాని, రెండు అంశాలు గౌరవ మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను. గత సంవత్సరంలో నియమించిన విద్యావలెంటీర్లకి, హైస్కూళ్లలో నియమించిన విద్యావాలంటీర్లకి, గత సంవత్సరం ఫిబ్రవరి, మార్చి, ఏప్రిల్ నెలల జీతాలను ఇప్పటివరకు ఇవ్వలేదు. వారిని నియమించారు, మూడు నెలలు పని చేసారు. కాని ఇప్పటివరకు జీతాలు చెల్లించలేదు. దాని పై వెంటనే మంత్రిగారు చర్యలు తీసుకోవాలి. రెండవ అంశం 1998 డిఎస్‌సి వాళ్లకి, అనేకసార్లు వాగ్దానం చేయడం జరిగింది. అట్లాగే వారికి రూ.5000/- జీతం ఇస్తామని ముఖ్యమంత్రిగారు హామీ ఇస్తే, వాళ్లు గంతులేసుకుంటూ బయటకు వచ్చిన సంగతి మనం టీ.విలలో చూసాం. రూ.5000/- కాదు, కనీసం విద్యావాలంటీర్లలో వారికి ప్రాధాన్యత స్థానం కల్పించిన పరిస్థితి కూడా ఎక్కడా కనిపించడం లేదు. కాబట్టి, 1998 డిఎస్‌సి వాళ్లను ఒక ప్రత్యేక దృష్టితో చూసి, వాళ్లకు అపాయింట్‌మెంట్ ఇవ్వాలి. ఇక విద్యావాలంటీర్ల విషయంలో కమ్యునల్ రోస్టర్ అని రోస్టర్ సిస్టం ఒకటి ప్రవేశపెట్టారు. అందులో విద్యావాలెంటీర్లలో కొంతమందికి, రూ.1500/-, కొంతమందికి రూ.2000/-, మరికొంతమందికి రూ.2500/-, క్వాలిఫైడ్ వాళ్లకు రూ.3000/- ఇస్తున్నారు. కమ్యునల్ రోస్టర్ ప్రవేశపెట్టడంతో ఈ కమ్యునల్ రోస్టర్ ప్రకారం, రూ.3000/- ఎవరికీ వచ్చే అవకాశం కనిపించడం లేదు. సెలక్ట్ అయ్యే వారిలో రూ.1500/- వాళ్లే ఎక్కువ మంది వచ్చే అవకాశం ఉంది. ఎందుకంటే పలానా స్కూల్, పలానా కమ్యునిటీకి మేము రిజర్వ్ చేసామని చెప్పడంతో, ఆ ఏరియాలో ఆ రిజర్వ్‌డ్ క్యాండిడేట్ దొరకకపోతే, ఆ పోస్ట్ ఖాళీగా ఉంటుంది. కాబట్టి కమ్యునల్ రోస్టర్ ప్రవేశపెట్టడం కూడా చాలా ఇబ్బందికరంగా ఉందని, దీని మీద గౌరవ మంత్రిగారు పునరాలోచన చేయాలని తమరిద్వారా కోరుతున్నాను.

శ్రీ గాదె శ్రీనివాసులు నాయుడు: అధ్యక్షా, విద్యావాలెంటీర్లుగా సుమారు 8,715 మందిని నియమించినట్లు చెప్పారు. అయితే, ఈ రోస్టర్ విధానం పెట్టడం వల్ల, ఆ గ్రామ కమిటీలు భర్తీ చేసుకోవడానికి సరైన అభ్యర్థులు అందుబాటులో లేని కారణంగా ఈ పర్పస్ సర్వ్ కావడం లేదు. గనుక గతంలో ఏ రకంగానైతే, విద్యావాలెంటీర్లను ఆయా పాఠశాలలకు అవసరమైన మేరకు గ్రామ కమిటీల సహకారంతో అప్లికేషన్స్ కాల్‌ఫర్ చేసి భర్తీ చేసుకునేవారో, అదే విధానాన్ని తిరిగి పునరుద్దరించి, అక్కడ విద్యాప్రమాణాలు మెరుగుపరచడానికి కృషిచేయాలని తమరి ద్వారా కోరుతున్నాను. అయితే, విద్యావాలెంటీర్ల విషయంలో అన్ని సబ్జెక్ట్‌లకు ఉన్నత పాఠశాలలో ఇస్తున్నారు గాని, వ్యాయామ ఉపాధ్యాయ విద్యావాలంటీర్స్ మాత్రం ఇవ్వడం లేదు. దయచేసి విద్యావాలంటీర్లను వ్యాయామ ఉపాధ్యాయుడిగా ఇవ్వడం వలన, పాఠశాలలలోని విద్యార్థులకు క్రమశిక్షణ నేర్పడానికి

అన్ని విధాల కీలకం కాబట్టి, వ్యాయామ ఉపాధ్యాయుడిని కూడా విద్యావాలంటీర్ల విధానంలో చేర్చాలని తమరి ద్వారా కోరుతున్నాను.

అయితే, గతంలో డిఎస్‌సి-1998 అభ్యర్థులకి విద్యావలెంటీర్లగా నియమించుకునే జివో ఒకటి ఇచ్చారు. దానిని తిరిగి డిఎస్‌సి-98 విద్యార్థులు చాలా ఆందోళన చేస్తూ, నిరాహార దీక్షకు కూర్చున్నారు, అది నాలుగవ రోజుకు చేరింది. కాబట్టి, గౌరవ ముఖ్యమంత్రిగారు ఇచ్చిన హామీని బేస్ చేసుకొని, వాళ్లు ఆశపెట్టుకొని ఉన్నారు. గతంలో మనం కూడా ప్రభుత్వం పరంగా సానుకూలంగా ఉన్నట్లు సంకేతాలు ఇచ్చాం. కాబట్టి, ఈ సమస్యకు ఏదోఒక సొల్యూషన్ ఇచ్చి, ముగింపు చేయవలసిన అవసరం కూడా మనపై ఉందని, తమరి ద్వారా గౌరవ మంత్రిగారి తెలియజేస్తూ, వాళ్లకు విద్యావాలంటీర్లగా అవకాశం కల్పించుటకు కృషి చేయవలసినదిగా కోరుతున్నాము.

అయితే, ఎలిమెంటరీ పాఠశాలలో పనిచేసే విద్యావాలెంటీర్లకు ఒకటవ తారీకుకే సర్వశిక్షా అభియాన్ నుండి రూ.3000/- వస్తున్నాయి. కాని ఉన్నత పాఠశాలలో పనిచేసే విద్యావాలంటీర్ల విషయంలో, ఫైనాన్స్‌లో పెండింగ్ ఉందని, ఇంకా జీతాలు రావడం లేదని చెపుతున్నారు. ఏదైనా సరే, విద్యావాలెంటీర్లకు జీతాలు అందవలసిన అవసరం ఉంది. గనుక ఆ రకమైన కార్యక్రమాలు చేయాలి. అప్రెంటీస్‌షిప్ విధానం అనేది చాలా దురదృష్టకరమైన సంఘటన, 1994 నుండి ఇప్పటివరకు భరించాం. దయచేసి ఇకనైనా దానికి స్వస్తి చెప్పి, ఆ అప్రెంటీస్‌షిప్ విధానంలో పనిచేస్తున్న వారికి రెండు నోషనల్ ఇంక్రిమెంట్లు ఇచ్చి, ఆదుకోవలసినదిగా, గతంలో ఉపాధ్యాయ సంఘాలతో చర్చలు జరిగినప్పుడు, ఎమ్మెల్సీలతో చర్చలు జరిగినప్పుడు, మంత్రిగారు మిగతా వారందరు కూడా సానుకూల స్పందన తెలియజేశారు. దయచేసి దానికి ఒక సొల్యూషన్ ఇవ్వవలసినదిగా తమరి ద్వారా కోరుకుంటూ, సెలవుతీసుకుంటున్నాను.

శ్రీ పి.సుబ్బారెడ్డి: అధ్యక్షా, ప్రత్యేకంమైన మూడు సమస్యల మీద చర్చకు అవకాశం కల్పించినందుకు మీకు ధన్యవాదాలు. 1998 డిఎస్‌సి అభ్యర్థులు ఆమరణ నిరాహార దీక్షకు పూనుకోవడం అనేదాని మీద, అసలు లీగల్ కాంప్లికేషన్స్ ఉన్నాయని ఇక్కడ ఒక మాట రాసారు. మాకు తెలియక అడుగుతాం సార్. 1998 డిఎస్‌సి నోటిఫికేషన్‌ను ఒకసారి వెరిఫైచేసుకోవలసినదిగా కోరుతున్నాను. అదేవిధంగా, నోటిఫికేషన్ తరువాత రిక్రూట్‌మెంట్ ప్రోసెస్ జరిగినప్పుడు, ఏ విధమైన నిబంధనలు పెట్టారో ఒక్కసారి దయచేసి మంత్రిగారు ఆలోచన చేయాల్సిందిగా కోరుతున్నాను. దీనిని అడ్డు పెట్టుకొని, 1994, 1996, 1998 వాళ్లు వస్తారని, 60 వేల మందికి మేము ఉద్యోగాలు కల్పించాల్సి వస్తుందని చెప్పడం సరైన విధానంకాదు. ఆరోజే వాళ్లు కోర్టుకు వెళ్లారు, కోర్టు వాళ్లకు అనుకూలంగా ఉత్తర్వులు జారీచేసింది. ఇప్పుడు సుప్రీం కోర్టులో ఉన్న యాక్ట్‌ను తీసుకువచ్చి, వాళ్లకు అవకాశం లేకుండా చేయడమనేది సరైనది కాదు. ఆ రోజు ప్రతిపక్ష నాయకుడిగా, డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డిగారు, ఆరోజున ఉన్న ముఖ్యమంత్రిగారికి ఒక లేఖ రాస్తూ, వీళ్లది న్యాయమైన డిమాండు, వీళ్లకు కచ్చితంగా రెగ్యులర్ పోస్ట్‌లు ఇవ్వాలని చెప్పి లేఖ రాసారు. వాళ్లు ఆ లేఖ పట్టుకొని, డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డిగారు ముఖ్యమంత్రి అయిన తరువాత, నాతో సహా ఆయన సొంత ఊరు పులివెందులలో, వారిని కలవడం జరిగింది. వీళ్లకు న్యాయం చేయాలనేది ఆయనకు మనస్సులో ఉన్నది గాని, మధ్యన జిఏడి వాళ్లు అట్లా అంటున్నారో, లీగల్ వాళ్లు అట్లా అంటున్నారో, ఎడ్యుకేషన్ వాళ్లు అట్లా అంటున్నారో, వీళ్లందరి అభిప్రాయాలు, ఫైల్ రాయడంలో తీసుకోవడం వలన చాలా ఇబ్బందులు ఎదురవుతున్నాయి. నాకైతే చాలా బాధగా ఉంది. కచ్చితంగా, వాళ్ల నోటిఫికేషన్‌కు, రిక్రూట్‌మెంట్ ప్రోసెస్‌కు

మధ్యన జరిగిన అన్యాయాన్ని, గమనించి కోర్టు వాళ్లకు అనుకూలంగా ఉత్తర్వులు ఇచ్చింది. దయచేసి దానిని పరిశీలించి వాళ్లను రెగ్యులర్ పోస్ట్‌లలో నియమించాలని నేను కోరుతున్నాను.

మ.1.50

సరే మొన్ననే ముఖ్యమంత్రి గారి దృష్టికి విద్యా మంత్రి మరియు మేం కూడా రిప్రజెంటేషన్‌తో వెళ్లి వారిని కలవడం జరిగింది . ఇప్పుడైతే స్పెషల్ విద్యా వాలంటీర్లుగా వాళ్లందరినీ ముందు ప్రయారిటీగా ఇచ్చి విద్యా వాలంటీర్లను రిక్రూట్ చేసే ముందు వీళ్లకు ప్రయారిటీ ఇచ్చి ముందు నియమిస్తామన్నారు . దానికి సంబంధించిన ఉత్తర్వులైనా వెంటనే ఇవ్వాల్సిన అవసరం ఉందని మీద్వారా నేను కోరుతున్నాను . విద్యా వాలంటీర్లు నిరాహార దీక్షలో కొనసాగుతున్నారు . కాబట్టి వారికి ప్రత్యేక గుర్తింపు ఉంది . 1998 DSC అని ఎందుకు గుర్తింపు వచ్చింది . ఈ మధ్యన ఫైల్‌లో 1994, 1996, 2000 అందరూ వస్తారని చెప్పి ఫైల్‌లో రాయడం అంటే అది ఒక విచిత్రమైన పరిస్థితిగా నేను ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను .

అప్రెంటిస్‌షిప్‌కు సంబంధించి ఆరోజు నేను ఉపాధ్యాయ సంఘ నాయకులుగా, బాధ్యులుగా నేను, మోహన్‌రెడ్డి గారు అందరం కలిసి ముఖ్యమంత్రి గారి దగ్గర చర్చ జరిగింది . ఎమ్మెల్సీ కాక ముందు చర్చలు జరిగాయి, ఎమ్మెల్సీ అయిన తర్వాత చర్చలు జరిగినప్పుడు క్లియర్‌గా ఆటోమేటిక్ అడ్వాన్స్‌మెంటు, పెన్షను అప్రెంటిస్ టీచర్లకు ఇస్తామని చెప్పి ముఖ్యమంత్రిగారి నోటి నుంచి వెలువడిన దాని మీద బిల్లు ఎలా వచ్చిందో చెప్పాల్సిన అవసరం ఉంది . ఆటోమేటిక్ అడ్వాన్స్‌మెంటు స్కీంకు మాత్రమే వర్తిస్తుంది బార్ పెట్టి పెంచమంటే పోయేది . మనము నియమించడానికి ఆలస్యం చేసుకొని 1.9.2004 తర్వాత అపాయింట్ అయ్యారు కాబట్టి 2002-2003కు సంబంధించిన అప్రెంటిస్ టీచర్లకు పెన్షన్ రాదనడం సరైంది కాదు, ఖచ్చితంగా మన నియామకంలో జరిగినటువంటి ఆలస్యం వలన 2002-2003 వాళ్లకు కూడా పాత పెన్షన్ విధానం వర్తించే పద్ధతిని ఆలోచన చేయాల్సిందిగా నేను ఈ సందర్భంగా కోరుతున్నాను . ఇక్కడ విద్యా శాఖకు ఇద్దరు మంత్రులు ఉన్నారు. మొన్ననే మనం అనుకున్నాం . గౌరవ పెద్దలు చుక్కా రామయ్య గారు మేము చర్చించినప్పుడు రెండు శాఖలుగా విడదీయాలని ప్రాథమిక విద్యను సర్వశిక్షా అభియాన్‌లోకి తీసుకువచ్చి దానికి ఒక డైరెక్టరేటు, దీనికి ఒక డైరెక్టరేటు ఏం పెడతారో ఏంటో తొందరగా చేయండి. ఆయొక్క కార్యక్రమం తీసుకునే నేపథ్యంలో జి.ఓ.నెం . 86 విద్యా శాఖకు ఎంత ఇబ్బందికరమైందంటే పోస్టులు ఫిలప్ చేయడం లేదు, రిక్రూట్‌మెంటు జరగడం లేదు, కాని విద్యా వాలంటీర్లను కూడా ఇవ్వలేని పరిస్థితి, మరి ఆ యొక్క స్కూల్స్ ఎలా నడుస్తాయి? గౌరవ సభ్యులు కొంత మంది చెప్పారు విద్యా వాలంటీర్లే తిక్కై పోయారు . టీచర్లు వాళ్ల వాళ్ల స్వంత పనులు చూసుకుంటారు అనే ఒక మాట ఇక్కడ మాట్లాడటం జరిగింది . నేను ఇక్కడ మనవి చేస్తున్నాను విద్యా వాలంటీర్లనే నియామకం చేయకుండా టీచర్లే లేనటువంటి పరిస్థితిలో వాళ్లు ఎక్కడికి పోయే పరిస్థితి నాకు అయితే అర్థం కావడం లేదు . కాబట్టి క్లియర్‌గా వేకెన్సీలలోనే నియమించే దాంట్లో ఆ యొక్క గ్రామంలో రోస్టర్ అవసరం లేనప్పుడు, ఈ అంశం మంత్రి గారి దృష్టికి తీసుకువెళ్లినప్పుడు మంత్రిగారు కూడా వెంటనే ఉత్తర్వులు ఇస్తామని కూడా ఒక సమావేశంలో చెప్పడం జరిగింది . హనుమంతరావు గారు ఇక్కడ ఉన్నారు కాబట్టి వారు ఆ ఉత్తర్వులు ఇచ్చారో లేదో అనే విషయాన్ని కూడా ఈ సందర్భంగా వారు చెప్పాల్సిందిగా మనవి చేస్తున్నాను .

డా.కె.నాగేశ్వర్ః అధ్యక్షా, అప్రెంటిస్ సర్వీసులో పెన్షన్‌ను గుర్తిస్తే ఈ రాష్ట్ర ప్రభుత్వానికి తక్షణం నష్టం ఏం లేదు . ఎందుకంటే వాళ్లు రిటైర్ అయ్యి పెన్షన్ తీసుకునే వరకు వీళ్లే ఉంటారు అధ్యక్షా . మరి ఎప్పుడో బెనిఫిట్స్ వచ్చేవి కూడా ఇవ్వాళ వీళ్లు ఇవ్వడానికి ఎందుకు వెనకాడుతున్నారో నాకు అర్థం కావడం లేదు . మేము రెండు

సంవత్సరాల నుంచి అడుగుతున్నాం . అందువల్ల ఇప్పటికైనా ప్రభుత్వం నిర్దుష్టంగా చెప్పండి ఒకటి అప్రెంటిస్ సర్వీసెస్‌ను రద్దు చేస్తారా? రెండు రద్దు చేయకపోతే పెన్షన్‌కైనా గుర్తిస్తారా? మూడవది నోషనల్ ఇంక్రిమెంట్సు అయినా ఇస్తారా? అలాగే సర్వశిక్షా అభియాన్ క్రింద ఎన్ని పోస్టులు మంజూరు అయ్యాయి? వాటిని నియమించకుండా విద్యా వాలంటీర్లను ఎందుకు నియమించారు? ఇవి కేంద్ర ప్రభుత్వ నియమ నిబంధనలు అనుమతిస్తాయా? కనీసం విద్యా వాలంటీర్లకు మీరు వేతన సవరణ చేసి పర్మెనెంటు టీచరు పనే చేస్తున్నారు కాబట్టి జీతమున్నా ఎక్కువ ఇస్తే వాళ్లు సంతోషంగా ఆ పని చేస్తారు .

(అంతరాయం)

శ్రీ సి. దామోదర రాజనరసింహః అధ్యక్షా, మూడు అంశాలు కూడా వాస్తవంగా చాలా కీలక అంశాలు ఈ శాఖకు సంబంధించినవి . ముఖ్యంగా విద్యా వాలంటీర్ల విషయం గురించి ఈ యొక్క అప్రెంటిస్ వ్యవస్థనే గాని దానికి తోడు 1998 కి సంబంధించిన DSC గురించి గాని నేను ఈ శాఖకు మంత్రిగా అయిన తర్వాతనే బాగా చదువుతున్నాను . ఈ శాఖకు సంబంధించిన అంశాలను నేను చదవకున్నా పెద్దలు అందరూ కలిసి నన్ను చదివిస్తున్నారు, అందువల్ల వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను .

మ. 02.00

ప్రతి ఒక్క కోర్టులో అన్ని శాఖల్లోకెల్లా ఎక్కువ కేసులు వున్నాయంటే, అవి ఈ విద్యా శాఖకు సంబంధించినవి. మొదట, ఈ శాఖకు సంబంధించి ఇన్ని కేసులు ఎందుకు వున్నాయనేది మనం ఒక్కసారి ఆలోచించాలి. ఏదోఒకచోట, ప్రభుత్వ యంత్రాంగంలో లోపాలో, ఒక ఆర్డర్‌లో లొసుగులు చూసి మనము కోర్టు నుంచి ఒక ఆర్డర్ తీసుకువస్తాము. ఆర్డర్ వచ్చిన తరువాత, ఆ ఆర్డర్‌ను ఇంప్లిమెంట్ చేయాలి. ఇంప్లిమెంట్ చేయకపోతే, మీరు కోర్టు ఆర్డరు ఇంప్లిమెంట్ చేయలేదు అని ఒకరకంగా వస్తుంది. ఇంప్లిమెంట్ చేస్తే ఒక బాధ, చేయకపోతే ఒక బాధ. ఇది వాస్తవమైన విషయమే.

మొట్టమొదటగా విద్యా వాలంటీర్ల విషయం చూద్దాం. విద్యావాలంటీర్ల విషయం వచ్చేటప్పటికీ, ఇది వాస్తవమైన విషయం అధ్యక్షా, let me accept the facts, we will not escape from the realities of this Department. మా దగ్గర సుమారు 60 వేల పోస్టులు ఖాళీగా వున్నాయనే విషయం వాస్తవం. దానికి సంబంధించి సర్వశిక్షా అభియాన్ వారు, సుమారు 34,069 పోస్టుల్లో విద్యా వాలంటీర్లను నియమించడం జరిగింది. స్కూల్ ఎడ్యుకేషన్ డిపార్టుమెంట్ వారు సుమారు 8 వేల పైచిలుకు పోస్టులను భర్తీ చేయడం జరిగింది. కానీ దీనికి కారణమేమంటే రెగ్యులర్‌గా టీచర్లను నియమించకపోవడం. I can assure the Hon'ble Chairman and the Members – రెగ్యులర్ టీచర్లను 2008 డీఎస్సీ ద్వారా చాలా పెద్ద ఎత్తున త్వరలోనే నియమించబోతున్నాము. ప్రధానంగా సుబ్రహ్మణ్యం గారు చెప్పారు. ఈ శాఖకు సంబంధించి టీచర్ల కొరత వున్నది, విద్యా ప్రమాణాలు కుంటుపడుతున్నాయి అనే మాటతో ఏకీభవిస్తున్నాను. ఇందుకు కావాల్సింది రెగ్యులర్ టీచర్లు. అతి త్వరలో పెద్ద ఎత్తున టీచర్ల నియామకం చేయబోతున్నాం.

ఇకపోతే, ఇంకెక్కడైనా టీచర్– పీపుల్ రేషియోలో విద్యావాలంటీర్ల అవసరమున్నా, ప్రభుత్వం వెనుకంజ వేయదు, ఖచ్చితంగా అక్కడ నియామకాలు జరుగుతాయి. దానికి సంబంధించి గతంలో కన్నా హానరోరియం పెంచామనే విషయం మీకందరికీ, గౌరవ సభ్యులకు తెలిసిన విషయమే. రామిరెడ్డి గారు చెప్పారు ... వాలంటీర్లు అనే పదాన్ని తొలగించి వేరే పదాన్ని వాడాలని మరొక సూచన ఇచ్చారు. విద్యా వాలంటీర్లు అనే పద్ధతి భారత ప్రభుత్వం వారి పారా టీచర్స్ అనే సిస్టం ద్వారా ఇక్కడ ప్రవేశపెట్టడం జరిగింది. For every habitation one

school అని ప్రవేశపెట్టడం జరిగింది. ప్రతి టీచరు ఒక పారా టీచరు వుండాలనే ఉద్దేశంతో కొన్ని నియమనిబంధనల ప్రకారం ఈ కార్యక్రమం చేపట్టాం.

ఇకపోతే విద్యా వాలంటీరు అనే పదాన్ని తొలగించాలా, వద్దా అన్న విషయాన్ని ప్రభుత్వం పరిశీలిస్తోంది. ప్రధానంగా, ఈ శాఖకు సంబంధించి అప్రెంటీస్ వ్యవస్థను తొలగించాలి, అపోజ్ చేయాలి, ఆ రెండు సంవత్సరాల సర్వీస్ పీరియడ్‌ను పెన్షన్‌కు వర్తింపచేయాలనే ఆందోళన1994 నుంచి 2008 వరకు సుమారు లక్షా ముప్పై ఎనిమిది వేల మంది టీచర్లకు సంబంధించిన అంశం మీద Government is very serious about it and is ready to consider this issue. అది ప్రభుత్వ పరిశీలనలో వున్నది. వారికెంత ఆవేదనగా వుందో, నాకూ అంతే ఆవేదన వున్నది. ఎందుకంటే, వారికి తెలుసు, మాకు తెలుసు. మన సంఘం మారాలన్నా, సామాజిక రుగ్మతలు పోవాలన్నా ఈ శాఖ బాగుపడాలి. గతంలో షార్టు డిస్కషన్‌లో చెప్పాను, there are only two kinds of people in the society. They are, haves and have nots. లేనివాళ్లు మన దగ్గరకు వస్తారు, ఉన్న వాళ్లు కార్పోరేట్ స్కూళ్లకు వెళతారు. మన స్కూళ్లను మనం పెంపొందించుకోవాలి, వాటిని పటిష్టపరుచుకునే బాధ్యత ప్రభుత్వం పై వుంటుంది.

అధ్యక్షా, డీఎస్సీ 1998 విషయం మాట్లాడదాము. Yes, I do agree with Subba Rao garu. వారు ఆవేదనా భరితంగా మాట్లాడారు, నా వెంటే ముఖ్యమంత్రి గారి దగ్గరకు వచ్చారు. నా కార్లో నేనే తీసుకువెళ్లాను. నా వెంబడే వచ్చారు. ఈ ప్రభుత్వంలో మంత్రిగా నాకు ఇంట్రస్ట్ లేకపోతే, నేనెందుకు తీసుకువెళతాను, పైగా నా కార్లోనే ఎందుకు తీసుకువెళతాను? నేనే తీసుకువెళ్లాను, నేనే సీఎం గారితో మాట్లాడాను, 1998 డీఎస్సీ విషయంలో మనం ఏం చెయ్యాలంటే, మనకు లీగల్ ఇంప్లికేషన్స్ రాకుండా... గతంలో సీఎం గారు ఒక సభకు వెళ్లారు, నేను ఆ సభలో వేదికపైన కూర్చున్నాను. ఆ సభలో సీఎం గారు అన్నారు... మీకు ఎలాంటి లీగల్ ఇంప్లికేషన్స్ రాకుండా మీకు న్యాయం చేసే ప్రయత్నం ఈ ప్రభుత్వం చేస్తుంది అని. స్పష్టంగా ఆనాడు ముఖ్యమంత్రి గారు తెలియజేసారు. ఈ మాట సీఎం గారు చెప్పినా కూడా ఈ రోజు ఆమరణ నిరాహారదీక్షకు కూర్చుంటున్నారంటే ఇది చాలా బాధాకరమైన విషయం అధ్యక్షా. విద్యా వాలంటీర్లుగా జాయిన్ కమ్మని చెప్పండి. let them join as Vidya Volunteers, without any legal implications, because I have already informed the people and also the Hon'ble Members that there are about six thousand cases pending in various Courts. This Government is not in a position to accept some more cases. Yes, it is fact that this Government is sympathetic to the cause of the 1998 DSC Candidates.

(INTERRUPTIONS FROM SRI PATURI SUDHAKAR REDDY)

మీరు మాట్లాడినంత సేపూ.. నేను ఒక్క మాట మాట్లాడలేదు... 1998 మాత్రమే కాదు, అప్పటి నుంచే కాదు, విద్యా వాలంటీర్లు మాత్రమే కాదు, ఈ విద్యా ప్రమాణాలు ఏవిధంగా పెంచాలి, టీచర్లను ఏ రకంగా నియమించాలి, ఆంగ్ల భాషోపాధ్యాయులను ఏ రకంగా చేయాలి ఇవన్నీ మనం మాట్లాడదాము, మీరు కూర్చోండి, ఇప్పటిదాకా మీరు మాట్లాడారు, మీ అభిప్రాయాలు తెలుసుకున్నాము. ఈ ప్రభుత్వం ఎక్కడా కూడా విద్యా వాలంటీర్లను గాని, విద్యా వ్యవస్థలో పనిచేస్తున్న వాలంటీర్లకు గాని, టీచర్లకు గాని ఎవ్వరికీ వ్యతిరేకం కాదు. ఇవాళ లక్షా ముప్పై వేల మంది టీచర్ల విషయమంటే, కరెక్టు ఫిగర్ కూడా మీకు చెబుతున్నాను, 1994 లో నియమించబడిన అప్రెంటిస్‌షిప్ వ్యవస్థలో వున్న టీచర్లు ఈ రోజు లక్షా ముప్పై వేల మంది.....

శ్రీ పోచిరెడ్డి సుబ్బారెడ్డి : నేను అడిగేది అది కాదు సార్, స్పష్టమైన ఆదేశాలు లేకపోవడం వల్ల 1998 డీఎస్సీ వాళ్లను ఏ జిల్లాలోనూ ఉపయోగించుకోవడం లేదు.

శ్రీ సి. దామోదర రాజనరసింహ : అధ్యక్షా, ఈ శాఖలో ప్రఖ్యాతి గాంచిన ఒక నాయకుడు, ఈ శాఖలో నా బాధ్యత ఏముంటుందంటే, నా పరంగా నిష్ణాతులైన ఉపాధ్యాయులను రక్షించుకునే బాధ్యత నాది. వారి సాధకబాధకాలను అర్థం చేసుకుని, ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి, ప్రభుత్వంతో చర్చలు జరిపి, న్యాయం చేసే విధంగా పనిచేసే బాధ్యత నాది. దానితోపాటు, నాకు ఒక నిబద్ధత వుండాలి, ఆలోచన వుండాలి. ఆలోచన ఏముండాలి? ఈ శాఖను నేను రక్షించుకుంటే ఈ శాఖ బాగుపడుతుంది. అధ్యక్షా, ఇంతకుముందే చెప్పాను, ఆరు వేల పైచిలుకు పోస్టులు ఇవాళ హైకోర్టు, ట్రిబ్యునల్, సుప్రీంకోర్టు ఈ విధంగా రకరకాల కోర్టుల్లో పెండింగులో వున్నాయి. ఎందుకిలా జరుగుతున్నది? అంటే, ఒక స్పష్టమైన ఆలోచన మనకు ఉన్నదా, లేదా? ఒకవేళ ఇది వీలుకాదు అని అధికారులు చెప్పినా, ఇంకొకరు చెప్పినా అని అంటే అధికారులు పనిచేయడం లేదు.. వాళ్లు కరప్షన్ చేస్తున్నారు, పనిచేయడం లేదు. అలాకాకుండా, గతంలో షార్టు డిస్కషన్‌లో నేను చెప్పాను. I am not following it, the system itself is following it. System must be strengthened. How to strengthen the system… అనే ఆలోచనతో, ఇవాళ సుబ్రహ్మణ్యం చాలా చక్కగా చెప్పారు. టీచర్లకు ఒక వృత్తి వుంది, we are accepting it, we are calling for a big DSC. Yes we gave permission for that. ఇంతకుముందే మేము చెప్పాము, కేంద్ర ప్రభుత్వం పారా టీచర్స్ సిస్టం క్రింద విద్యా వాలంటీర్లను నియమించడం జరిగింది. ఇంకెక్కడైనా టీచర్-పీపుల్ రేషియో క్రింద తక్కువైనా ఆ స్కూళ్లలో ఆ కమిటీ ద్వారా నియమిస్తాము.

1995 డీఎస్సీ విషయంలో అయితే, కేవలం ఈ ప్రభుత్వం, మా ముఖ్యమంత్రి గారు ఆనాడు మాటిచ్చారు. ప్రతి అంశంపైన, ఏ శాఖకైనా, ఎక్కడైనా, ఈ రాష్ట్రంలో ఎక్కడ మాటిచ్చినా మాట నిలబెట్టుకున్న సత్తా కేవలం మన రాష్ట్ర ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డిగారిది. అదే పద్ధతిలో 1998 విద్యావాలంటీర్ల విషయం అధ్యక్షా. వాళ్లు మా శ్రేయోభిలాషులు. వాళ్లు స్థిరపడితే మేము ఆనందిస్తాము, మేము సంతోషపడతాము. కానీ లీగల్ ఇంప్లికేషన్స్ లేకుండా ఈ సమస్యకు పరిష్కారం కావాలి. ఇందాక సుబ్బారెడ్డి గారు అన్నారు, మీరు ఒక్క డైరెక్షన్ ఇవ్వండి, జనాలందరికీ మంచిది అని. They are welcome. We allow everybody to join the duties as vidya volunateers. But it should be done without any legal hurdles or implications. We will take a decision. కాబట్టి, ఇంత స్పష్టంగా అప్పటి నుంచి వ్యవస్థ వున్నది. అప్రెంటిస్ వ్యవస్థ అనేది ఇతర ఏ శాఖలో లేదు, కేవలం విద్యాశాఖలోనే వున్నది అనేది కూడా నేను ఒప్పుకుంటున్నాను. కానీ దీనికి ఒక న్యాయపరంగా, అన్ని రకాలుగా ప్రభుత్వం, అన్ని కోణాల్లో ఆలోచన చేసి, ఈ లక్షా ముప్పై ఎనిమిది వేల మందికి, ఈ అప్రెంటిస్ వ్యవస్థలో రెండు సంవత్సరాల సర్వీసు ఏదైతే వుందో, దానికి పెన్షన్ వర్తించే విషయాన్ని ప్రభుత్వం తీవ్రంగా పరిశీలిస్తోందని మీ ద్వారా గౌరవ సభ్యులందరికీ తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎం.వి.ఎస్. శర్మ : అధ్యక్షా, ఒక్కటి క్లారిఫికేషన్ కావాలి. డీఎస్సీ 1998 వారిని విద్యా వాలంటీర్లుగా చేరమని వారికి చెప్పిన విషయాన్ని ఒక సర్క్యులర్ ద్వారా పంపించమని కోరుతున్నాను.

శ్రీ సి. దామోదర రాజనరసింహ : అధ్యక్షా, 1998 డీఎస్సీకి సంబంధించి ఎలాంటి లీగల్ కాంప్లికేషన్లు రాకుండా, లీగల్ డిపార్టుమెంట్ ఏ రకంగా సిఫార్సు చేస్తుందో, 1998 డీఎస్సీ వారిని విద్యా వాలంటీర్లుగా తీసుకోవడానికి ఎటువంటి ఇబ్బంది గాని, అభ్యంతరం గానీ లేదు. 1998 డీఎస్సీ వాళ్లకు సంబంధించి ఆ డైరెక్షన్‌ను ప్రభుత్వం అన్ని జిల్లాలకు ఆదేశాలు జారీ చేస్తుందని సభ ముఖంగా మీకు తె లియజేస్తున్నాను.

శ్రీ దాచూరి రామిరెడ్డి : అధ్యక్షా, మంత్రి గారికి తెలియజేసేదేమంటే, ఎస్ఎస్ఏపి డిపార్టుమెంట్, ఎడ్యుకేషన్ డిపార్టుమెంట్ వేరు, వేరు ఉత్తర్వులు ఇస్తున్నందువల్ల చాలా ఇబ్బందులు వస్తున్నాయి. ఎందుకంటే, ఎడ్యుకేషన్ డిపార్టుమెంటు వారి 103 జీఓ ప్రకారం, 40 మంది విద్యార్థులుంటే వాళ్లకి ఇద్దరు టీచర్లను ఇవ్వాలి, ఎస్ఎస్ఏపి వాళ్లు 40 మంది విద్యార్థులు వుంటే, ఒక్కరే టీచరు ఉండాలంటారు, అందువల్ల భవిష్యత్తులో ఇద్దరూ కూర్చుని ఒకే ఉత్తర్వు ఇవ్వండి గాని, చెరొక ఉత్తరువు ఇవ్వకండి.

మ. 2.10

శ్రీ సి. దామోదర రాజనరసింహ : అద్యక్షా, సెకండరీ ఎడ్యుకేషన్‌ను గతంలో జరిగిన లఘు చర్చలో పెద్దలు విద్యా రంగంలో కోవిదుడు శ్రీ చుక్కా రామయ్య గారు ప్రైమరీ ఎడ్యుకేషన్‌ను రెండు శాఖలుగా విభజించాలనే చక్కని సూచన చేశారు. దీనిని రెండు డైరెక్టరేట్లుగా విభజించాలనీ, ప్రైమరీ ఎడ్యుకేషన్‌ను strengthen చేయాలని అన్నారు. On the floor of the House government has accepted it. అదే విధంగా పెద్దలు రామిరెడ్డి గారు అన్నట్లు సర్వశిక్షా అభయాన్, రాజీవ్ విద్యా మిషన్ గురించి కాని, స్కూల్ ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్‌లో కాని ఎక్కడైనా అవగాహనా లోపం వుంటే సరిదిద్దుకుంటాం. చాలా వరకు అవగాహనా లోపం ఎక్కడా లేదు. ఈ విద్యా వలంటీర్లు వచ్చేవరకు ఎక్కడైనా పొరపచ్చాలుంటే సరిదిద్దుకుంటామని గౌరవ సభ్యులకు మీ ద్వారా తెలియచేస్తున్నాను.

**సభా సమక్షంలో ఉంచిన పత్రములు**

1) A copy of the Audit Report on the Accounts of Andhra Pradesh State Financial Corporation Limited for the year 2006-2007, in compliance with Section-619 (2) of the Companies Act.

2) A copy of the 26th annual Report of Andhra Pradesh Handicrafts Development Corporation Limited for the year 2007-2007, in compliance with Section 619-A (3) of the Companies act, 1956.

3) A copy in each of the 24th and 25th Annual Reports and Accounts of the Leather Industries Development Corporation of Andhra Pradesh Limited for the years 1996-1997 and 1997-1998, in compliance with Section 619- (2) of the Companies Act, 1956, along with the reasons for delay.

MR. CHAIRMAN : Now, the House is adjourned to meet again at 10-00 am tomorrow, i.e., 6-9-2008.

**(The House then adjourned at 2-14 PM to meet again at 10-00 AM on Saturday, the 6th of September, 2008)**

- - - - -